ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, సెప్టెంబరు 5, 2008

12 వ శా. స. XIV స. వాల్యూం -- VIII నంబరు -- 3

శక సంవత్సరము - 1930, భాద్రపదం - 14

**FRIDAY, THE 5th SEPTEMBER, 2008**

**12 L.A. XIV S. VOL-- VIII No. - 3**

**14 - Bhadra, 1930 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ కె. నగేష్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( పదునాల్గవ సమావేశము : తొమ్మిదవ రోజు)
శుక్ర వారము, సెప్టెంబరు **5, 2008**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానములను గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(అనుబంధము-1)

**3.** సభా కార్యక్రమము (ప్రశ్న నెం.71, రాష్ట్రంలో విద్యుత్ కొరత గురించి )

**4.** ప్రకటన

శాసనసభ కమిటీ హాలు నెం.1లో హెల్త్ ఇన్సూరెన్స్‌పై ఎవేర్‌నెస్ క్యాంపు ఏర్పాటు చేయుట గురించి

**5.** సభా కార్యక్రమము (ప్రశ్న నెం.71, రాష్ట్రంలో విద్యుత్ కొరత గురించి ) (కొనసాగింపు)

-------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానములను గురించి

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః  అందరికీ టీచర్స్‌డే శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.

I have received Adjournment Motions.

The first Adjournment Motion given notice of by Sri K.Kala Venkata Rao garu and others regarding the recognisation of Gramasevikas belonging to SC, ST and BC communities in the State as Fourth Class Government Employees and to pay salaries and allowances to them is disallowed.

The second Adjournment Motion given notice of by Sri E. Rajender garu and others regarding measures to be taken for the provision of basic amenities for the welfare of the Singareni Collieries workers and to establish Mining University in the area of Singareni Collieries is disallowed.

The third Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding the recognisation of Gram Sevakas belonging to SC, ST, BC and Minority communities in the State as Fourth Class Employees and to solve their legal problems is disallowed.

The fourth Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding the recognisation of 'Grama Sevakas' belonging to SC, ST and BC communities in the State as Fourth Class Government Employees and to solve their various demands including minimum salary of Rs. 3,600/- and TA and DA is disallowed.

The fifth Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding non-implementation of Government schemes and programmes meant for the SC, ST, SC,  Women Minorities in the State due to non-monitoring by the Government on Banks causing a lot of inconvenience to the common people is disallowed.

The sixth Adjournment Motion given notice of by Sri Komoreddy Ramulu garu regarding the delay in bringing of dead bodies of the workers belonging to Karimnagar and Nizamabad districts from Dubai due to the negligence of the Ambassador in Dubai and to pay an amount of Rupees ten lakhs as ex-gratia, a job and two acres of land to the each deceased family members is disallowed.

The seventh Adjournment Motion given notice of by Sri L. Raja Rao garu regarding failture of the Government in not taking action against the C.M.D., A.P. Transaco who criticised Dr. B.R. Ambedkar is disallowed.

The eight and last Adjournment Motion given notice of by Sri Gummadi Narasaiah garu regarding the need to provide financial assistance to 'Kothi Koyas' who came to Bhadrachalam area from haattisgadh for protection is disallowed.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు  – 'గ్రామసేవకులను ఆదుకోండి గ్రామాలను – పల్లె సీమలను కాపాడండి, '  ' గ్రామాలకు మౌలిక వసతులు పెంచండి, గ్రామసేవకులకు అలవెన్సులు ఇవ్వండి', గ్రామసేవకులను

ప్రభుత్వోద్యోగులుగా గుర్తించండి', ' `ఎస్‌సి, ఎస్‌టి, బిసి బడుగు వర్గాలకు న్యాయం చెయ్యండి' అని ప్లకార్డ్స్ ప్రదర్శించారు. )

(టిఆర్‌ఎస్ సభ్యులు 'సిరివెలుగుల సింగరేణి అడ్వాన్స్‌డ్ మైన్స్‌కు సమర్పయామి', 'సింగరేణికి చితిని పేర్చిన జిందాల్‌కు జిందాబాద్ ' 'Don't swallow Singareni' అంటూ ప్ల కార్డ్స్ ప్రదర్శించారు.)

(అనంతరం తెలుగుదేశం, టిఆర్‌ఎస్ సభ్యులు ఎస్‌సి, ఎస్‌టి, బడుగు వర్గాల సంక్షేమాలపై చర్చ జరిపించవలసిందిగా పట్టుబట్టి సభకు అంతరాయం కల్గించసాగారు. )

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : పేదవాళ్లకు సంబంధించి, బడుగు వర్గాలకు సంబంధించి చర్చ జరుగుతుంది. అయితే అది అడ్జర్నమెంట్ మోషన్ కాకుండా ఇంకొక ఫామ్‌లో రండి వాటిని అడ్మిట్ చేయడానికి చూస్తాము. మీరు క్వశ్చన్ అవర్‌కి సహకరించండి. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ విమెన్ అన్నిటికి సంబంధించి అన్నీ చదివాము, మీ బాధ అర్థం చేసుకున్నాము. ఈ విధంగా అడ్జర్నమెంట్ మోషన్‌ను చర్చకు పెట్టిన దాఖలాలు లేవు. మీరు అంత అవసరమనుకుంటే ఇంకొక ఫామ్‌లో రండి తప్పకుండా అంగీకరిస్తాము.

( ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

దయచేసి సహకరించండి, క్వశ్చన్ అవర్ ఉపయోగించుకోండి. జీరో అవర్‌లో మీరు అడగదల్చుకున్న పాయింట్స్ అడగండి. క్వశ్చన్స్ మెదలు పెడదాము. క్రమశిక్షణగా మెలగండి. మీకు కావాలంటే 344 సెక్షన్ కింద రండి నేను అడ్మిట్ చేసే అంశాన్ని పరిశీలిస్తాను. క్వశ్చన్ అవర్‌లో నేను ఒక్కళ్లు ఇద్దరూ కాదు, ఇందులో ఎన్ని పేర్లు ఉంటే అందరికీ అవకాశమిస్తాను, సహకరించండి. నోముల నర్సింహయ్యగారు మీరు కూడా ఇలా చేస్తే ఎలా? దయచేసి ఇంకొకఫామ్‌లో రండి. నా అభ్యర్థన మన్నించి కూర్చోండి.

ఉ.8.40

(అంతరాయం)

మీ వాయిదా తీర్మానం డిస్‌ఎలౌ అయిన తరువాత మళ్లీ ప్రశ్న ఎరైజ్ కాదు. అది మీరు జిరో అవర్లో అడగండి లేకపోతే కొశ్చన్ వేయండి సంపూర్ణమైన సమాచారం వస్తుంది.

(అంతరాయం)

మీ సమాచారం ప్రభుత్వం విన్నారు కదా? మీకు పూర్తి సమాచారం కావాలంటే మీరు ఇంకో ఫార్మ్‌లో రండి, ఏమి చేస్తారో వాళ్లు చేస్తారులేండి, అట్లా కాదులేండి, కూర్చొండి మీరు, గౌరవ సభ్యులు సీనియర్ సభ్యులుగా ఉన్న వాళ్లు సహకరించమని ముందుగానే నేను మీకు అపీలు చేశాను.

( శ్రీ కొమిరెడ్డి రాములు గారు పోడియం వద్దకు వెళ్లారు)

ఆ సమాచారం అయితే, ప్రభుత్వం విన్నారు కదా, అది డిస్‌ఎలౌ చేశాను, మీరు దాని మీద రిప్లయి చెప్పించాలంటే కుదరదు అండి రాములుగారు, మీరు మళ్లీ జిరో అవర్లో అడగండి, మీకు జిరో అవర్లో అవకాశం ఇస్తాను. లేదా రూలు 344లో రండి

అడ్జర్నమెంటు మోషన్సు అన్నీ డిస్ఎలౌ అయినవి, డిస్ఎలౌ అయిన దాని మీద మొండిపట్టు పట్టడం భావ్యం కాదు.

( టిఆర్ఎస్ శాసన సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

(అంతరాయం)

కాదండీ అది గవర్నమెంటు విన్నారు కదా? ఏమి చేయాలో గవర్నమెంటు చేస్తారు కదా? డిస్ఎలౌ అయిన దాని మీద మీరు సమాచారం తెప్పించాలని పట్టుపట్టడం భావ్యం కాదు.

రోశయ్యగారు, రోశయ్యగారు,

( శ్రీ కొమిరెడ్డి రాములు, టిఆర్ఎస్ శాసన సభ్యులు పోడియం వదలి వారి, వారి స్థానాలకు వెళ్లినారు)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, రాములుగారు నిన్న కూడా ప్రస్తవించారు, ప్రస్తావస్తే, ముఖ్యమంత్రిగారు ఇదివరలోనే 1,2 పర్యాయాలు డిల్లీలో ఉన్న వాళ్లతో మాట్లాడడం జరిగింది. ఇది ఒక రాష్ట్ర ప్రభుత్వం నేరుగా దుబాయిలో కాని మరొక దేశంతో కాని మనకు ఏరకమైన లావాదేవీలు వుండవు, through Government of India పోవాలి, ఇండియన్ అంబాసిడర్ వారితో చెప్పి ఈ డెడ్‌బాడీస్ త్వరగా పంపించే ప్రయత్నం చేయండి పదే పదే కోరుతున్నాము. మరొకసారి కూడా సభలో ప్రస్థావన వచ్చింది కాబట్టి నేను ముఖ్యమంత్రిగారికి చెప్పి మరొకసారి ఈ రోజు అవసరం అయితే టెలిఫోన్‌లో కూడా మాట్లాడించే ప్రయత్నం చేస్తాము. దయచేసి అర్థం చేసుకోండి, మరొక దేశంలో జరిగిన సంఘటన కేంద్ర ప్రభుత్వం ద్వారా చేయాలి తప్ప నేరుగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరప్రత్యుత్తరాలు కాని వాళ్లతో మాట్లాడడానికి కాని అవకాశం వుండదు. తమకు కూడా తెలుసు కనుక ఆ పద్ధతిలోనే ప్రొసీడ్ అవుతున్నాము.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: నిన్న కూడా స్పీకర్‌గారి దృష్టికి తీసుకొని వెళ్లారు, హోం మంత్రిగారికి డైరెక్షన్ ఇచ్చారు. , ఇప్పుడు కూడా రిప్లయి చెప్పారు కదండి, దాని మీద చర్య తీసుకుంటామని

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, మీ సబ్జెక్టే చెబుతున్నాను రాములుగారు, మొదటి రోజు నుంచి కంటిన్యూగా మాకు చెబుతున్నారు. హౌస్‌లోఅడుగుతున్నారు, దుబాయిలో డేరాలో 11మంది ఫైర్ యాక్సిడెంటులో చనిపోవడం జరిగింది. దాంట్లో 10 మంది ఇండియన్సు ఉన్నారు ఒక వ్యక్తి బంగ్లాదేశి, ఈ 10 మందిలో 9 మంది కరీంనగర్‌కు చెందిన వాళ్లు ఒక వ్యక్తి నిజామాబాదు జిల్లాకు చెందిన వాళ్లు . ఈ 10 మంది విషయం మనకు తెలియగానే ముఖ్యమంత్రిగారు ఎక్స్‌టర్నల్ ఎఫైర్స్ మినిస్టర్ ప్రణబ్‌ముఖర్జీ గారితో, ఎన్ఆర్ఐ ఎఫైర్సు మినిస్టర్ రవిగారితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మీకు కావలసిన అసిస్టెన్సు ఏమేమి కావాలనో మేము రెడిగా వున్నాము. వాళ్ల డెడ్‌బాడీస్ తీసుకొని వచ్చేటందుకు కావలసినటువంటి ఫ్లైటు టికెట్సు కాని డెడ్‌బాడీస్ తీసుకొచ్చేందుకు అదర్ ఎక్స్‌పెండించర్ ఉన్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా వుందని కూడా కేంద్ర ప్రభుత్వానికి రాయడం జరిగింది. అదే కాకుండా ఎన్ఆర్ఐ ఎఫైర్సు మినిస్టర్‌గా నేను కూడా అంబాసిడర్‌గారికి వ్రాసిన అన్ని లెటర్సు జవాబులు కూడా నేను గౌరవ సభ్యులకు ఇవ్వడం జరిగింది.

ఉ.8.50

అధ్యక్షా, మంత్రులు జీవన్ రెడ్డి గారు, రత్నాకర్ గారు, శాసన సభ్యులు రాములు గారు చెప్పినట్లు తాత్కాలికంగా ప్రభుత్వం నుండి వాళ్లకు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా, పెన్షన్స్, హౌజింగ్ ల్యాండ్ లేని వారికి ల్యాండ్ కూడా ఇవ్వడం జరిగింది. డెడ్ బాడీస్‌కు సబంధించి విదేశాల్లో వాళ్ల చట్టాలు వున్నాయి. వాళ్ల చట్ట ప్రకారంగా పోయిన వ్యక్తులకు కంపెనీ పరంగా వారికి ఎక్స్‌గ్రేషియా వుందా? ఇన్సూరెన్స్ వుందా? ఎలా కాలిపోయిందని ఇన్వెస్టిగేషన్ చేస్తారు. చాలా చోట మూడు, నాలుగు, అయిదు రోజులలో కూడా రాదు. చాలా సమయం పడుతుంది. అందుకని ఎక్కువ సమయం పడుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మేము ఒక లేఖ వ్రాసి ఎక్స్‌టర్నల్ ఎఫైర్ మినిస్టర్ ప్రణబ్‌ముఖర్జీ గారితో కూడా మాట్లాడడం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇప్పుడు ఒక సెల్ ఏర్పాటు చేసి, ప్రపంచంలో ఎక్కడైన ఇలాంటి డెడ్ బాడీస్‌ను తెచ్చేందుకు ఒక జాయింట్ సెక్రటరీని ప్రత్యేకంగా నియమించి, అతని ద్వారా కరెస్పాండెన్స్ చేయమని అన్నారు. ఈ రోజు 3.30 గంటలకు కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, జాయింట్ సెక్రటరీ ర్యాంక్ హోదా గల ఆఫీసర్ కూడా ఇక్కడ వున్నాడు. అతని ద్వారా కూడా మీటింగ్ జరిపించి, ఎంత తొందరగా అయితే అంత తొందరగా డెడ్ బాడీస్‌ను తీసుకొని వస్తాము. అక్కడ personalగా డబ్బు ఇండియన్ కమ్యూనిటీ అన్నా ఇవ్వాలి లేకుంటే వాళ్ల చుట్టాలు అన్నా ఇవ్వాలి. కాని, ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా మేము డబ్బులు చెల్లిస్తాం అని చెప్పడం జరిగింది. డెడ్ బాడీస్ తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, మేము వారికి కేంద్రప్రభుత్వం ద్వారా వ్రాయాలి. కేంద్రము నుంచి కూడా వారికి ఇన్‌టిమేషన్ వెళ్లింది. ఎంత తొందరగా అయితే అంత తొందరగా డెడ్ బాడీస్‌ను తీసుకొని వచ్చి, వాళ్ల గ్రామాలకు తీసుకొని వెళ్లి వాళ్ల తల్లిదండ్రులకు హ్యాండోవర్ చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాం.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః ఇంకా ఏమన్నా అడుగుతారా రాములు గారు.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)ః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు అక్కడకి దయతో లెటర్ వ్రాశాడు. ముఖ్యమంత్రి గారు లెటర్ వ్రాసిన తర్వాత, అంబాసిడర్‌గారు ఎంత బ్యాక్ వర్డ్‌గా లెటర్ వ్రాశారో, మీరు చూడండి – With the help of Indians, we are providing financial assistance to the deserving persons. ముఖ్యమంత్రి గారు, మేము ఫ్లయిట్ చార్జీలు ఇస్తాము. మేము డబ్బులు అంత ఇస్తామని లేటర్ వ్రాస్తే, ఇండియన్ అంబాసిడర్ వీరు ఏమి వ్రాశారంటే చందాలు వసూలు చేసి ఇస్తామని ఉత్తరం వ్రాస్తాడు. Since most of them are illegal immigrants, they will not get any compensation. లీగల్, ఇల్లీగల్ అని కాదు. అక్కడ పని చేసే మనిషి అక్కడ చచ్చిపోయాడు. దాని కోసం మళ్లీ చందాలు వసూలు చేస్తారా అమ్మా, దాని మీద వెంటనే స్పందించాలని నేను మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు మేము ట్రాన్స్‌పోర్టుకు పే చేస్తామని చెప్పితే, మేము చందాలు వసూలు చేస్తామని ఆయన వ్రాశారు. ఆ డెడ్ బాడీస్ తొందరగా పంపించేందుకు ఏర్పాటు చేయాలని చెప్పి, ఆయన వ్రాసిన దానిని వెంటనే ఖండించాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: అధ్యక్షా, విదేశాలలో కొన్ని ఒక రూల్స్, పద్ధతులు వుంటాయి. అక్కడెక్కడైన విదేశాలలో అమెరికా గాని, ప్రపంచములో ఇంకా ఏ దేశములో కూడా ఒక ఇండియన్ సిటిజన్

చనిపోతే, అక్కడ  కాన్సులేట్‌లో వున్న వారు డెఫినెట్‌గా ఇండియన్ కమ్యూనిటీ వాళ్ల హెల్ప్ అడుగుతారు. వారు ముందుకు వచ్చి డెడ్‌బాడీస్‌ని రెస్పెక్టివ్ విలేజ్‌లకు పంపించే ఏర్పాట్లు అక్కడే చేస్తారు. అక్కడ ఎవ్వరూ ముందుకు రాకుంటే అక్కడ ఎంబసీ వాళ్లు డబ్బులు ఇచ్చి, తరువాత ఇక్కడ ఉన్న వాళ్ల రిలేటివ్స్ నుంచి వసూలు చేస్తారు. ఇది రెగ్యులర్ ప్రాక్టీసు, కొత్తదేమి కాదు. కంపెనీతో వాళ్లకు nearly 10 లక్షలు కంపెన్సేషన్ వచ్చేది. మన ఎంబసీ వాళ్ల కంపెనీ మీద క్లెయిమ్ తీసుకొని ఇచ్చేవారు. వీళ్లు అక్కడ టూరిస్టు వీసా మీద వెళ్లి అక్కడనే వుండిపోయినారు కాబట్టి ఆ ప్రభుత్వం ఆ కంపెనీల నుంచి డబ్బులు ఇప్పించలేము ఇండియన్ కమ్యూనిటీస్ వస్తే బాగుంటుంది అన్నారు. కాని ఆ కమ్యూనిటీ గురించి , చందాల గురించి ఆలోచన చేయకుండా 1254 మందికి టికెట్ చెల్లించి తీసుకొని వచ్చిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి. భారత దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా మన ఇండియన్ కమ్యూనిటీ వారిని, బీద వాళ్లను దుబాయి నుంచి తీసుకొని వచ్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి డా. వై ఎస్. రాజ శేఖర రెడ్డి గారిది. ఈ విషయంలో కూడా మేము వ్రాశాం. మీరు ఏమి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మేము తొందరగా డెడ్‌బాడీస్‌ను తీసుకొని వచ్చి వాళ్ల వాళ్ల respecive districtకు పంపిస్తాం. అక్కడి వాళ్లతో టెలిఫోన్‌లో మాట్లాడాను. అంబాసిడర్‌తో, కౌన్సిల్ జనరల్‌తో, ఇండియన్ కమ్యూనిటీ వాలంటరీ ఆర్గనైజర్ శ్రీమతి ఉమ అనే వ్యక్తితో మాట్లాడాను. అందరితో టచ్‌లో ఉన్నాము.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## రాష్ట్రంలో విద్యుత్ కొరత

ప్రశ్న నెం. 71 (9663)

Sarvasri Akbaruddin Owaisi(Chandrayanagutta), Mumtaz Ahmed Khan, Md. Muqtada Khan(Karwan), Syed Ahmed Pasha Quadri(Munugod) , Mohd. Moazam Khan(Asifnagar), G. Kishan Reddy(Himayathnagar), Chada Venkat Reddy(Indurthi), G. Demudu(Chinthapalli), P. Venkat Reddy (Munugode), Shaik Nasar Vali(Vijayawada-west), R. Ravindra Kumar(Devarakonda), P. Venkates warlu and K. Dharmasri, Ms.LA.

will the Minister for Energy be pleased to state:

a) whether it is a fact that there is acute power shortage in the State of Andhra Pradesh;
b) whether it is also a fact that daily power cuts are imposed in the Twin Cities of Hyderabad and Secunderabad; and
c) if so, the details thereof?

**MINISTER FOR ENERGY (SRI MOHAMMED ALI SHABBIR):**

a) Yes Sir, for a short duration.
b) Yes Sir.
c) Due to power shortage, the power uts were imposed in the State including the Twin Cities of Hyderabad and Secunderabad details of which are as follows:

(i) From 21.06.2008 upto 16.07.2008 Load relief for 2 hours during day time and from 17.07.2008 Load relief for 3 hours and 20 minutes during day time were implemented but uninterrupted power supply was ensured during night time. However, power cuts have been lifted from 15.08.2008 due to increase in Power Generation.

(ii) However, emergency services such as Government hospitals, High Court, Railway Traction, Water supply system, Police Headquarters, Assembly, A.P. Secretariat, Raj Bhavan etc., were exempted from power cuts.

ఉ.9.00

డా.ఎన్. జనార్ధన రెడ్డి(నాగర్‌కర్నూల్)ః అధ్యక్షా, మంత్రిగారిని కొంచెం స్పందించమని చెప్పండి. కనీసం ఏదో ఒక సమాధానం చెప్పమనండి.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్)ః అధ్యక్షా, ఇది చాలా అన్యాయం.

(అంతరాయం)

డా.ఎన్.జనార్ధన రెడ్డి : గ్రామసేవకుల్లో 50 వేల మంది దళితులున్నారు. ఈ ప్రభుత్వానికి కదలిక లేదు. ఈ ప్రభుత్వం నిర్జీవం అయిపోయిందా?

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య : పేదలంటే పట్టని ప్రభుత్వం ఇది. పేదల బతుకులతో నాటకం ఆడుతున్నారా? మంత్రిగారిని ఒక్క మాట చెప్పమనండి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మీకు కావాలంటే, మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి.

(తెలుగుదేశం, సిపిఎం సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య : మంత్రిగారు ఇప్పుడే వచ్చారు. వారు రాకపోతే అడిగి ఉండే వాడిని కాదు. మంత్రిగారిని రెస్పాండ్ అవమనండి.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : మంత్రిగారిని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

(ఈ దశలో విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ సమాధానం చెపుతూ ఉన్నారు)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మినిస్టర్‌గారూ కూర్చోండి. రెవిన్యూ మినిస్టర్‌గారు ఏదో చెప్పబోతున్నారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : మేడమ్, అడ్జర్న్‌మెంట్ మోషన్ రూపంలో గ్రామ సేవకులకు సంబంధించిన ఇష్యూ వస్తే, మీరు డిస్‌అలౌ చేశారు. అయినప్పటికి కూడా దాని గురించి ప్రభుత్వం నుండి సమాధానం చెప్పమని అడుగుతున్నారు. ఇలాంటి సంప్రదాయం మంచిది కాదని నా అభిప్రాయం. ఏదైనా వారికి ఈ అంశం పట్ల చిత్తశుద్ధి ఉంటే, వేరే ఫార్మ్‌లో రమ్మనండి. మీరు అలౌ చేస్తే, దానిపై ప్రభుత్వం తప్పకుండా స్పందిస్తుంది. ఈ నాలుగు సంవత్సరాల్లో మూడుసార్లు జీతాలు పెంచిన ప్రభుత్వం ఇది. వారి పట్ల మీకు ప్రేమ ఉన్నట్లా మాకు ఉన్నట్లా? తొమ్మిది సంవత్సరాలపాటు నయా పైస కూడా పెంచని పక్కన ఉన్న జనార్ధన రెడ్డిగారు కూడా స్పందించండి, స్పందించండి అని అంటున్నారు. తొమ్మిది సంవత్సరాల పాటు స్పందించని వారు స్పదించమంటున్నారు. మాట్లాడేందుకు తమరు వేరే రూపంలో అలౌ చేయండి, మా అభిప్రాయాలు చెపుతాం, ప్రభుత్వం వారి పట్ల ఎంత సానుభూతితో ఉందో చర్చించేటప్పుడు ప్రభుత్వం సమాధానం చెపుతుంది.

డా.ఎన్. జనార్దన రెడ్డి : మేడమ్ మంత్రిగారు నా పేరు తీశారు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మళ్లీ ఏమిటండీ? వారేమి మీ పేరు తీసి తిట్టలేదు. మినిస్టర్‌గారిని స్పందించమన్నారు. స్పందించారు.

(అంతరాయం)

పర్వాలేదు, కూర్చోండి. ఏం తిట్టలేదు. మీరు వేరే ఫార్మ్‌లో రండి. పూర్తి సమాచారం వస్తుంది. ఓవైసీగారు మాట్లాడండి.

SRI AKBARUDDIN OWAISI: Madam Deputy Speaker, through you I would like to ask a few questions. My questions are two fold. First one is about the entire State and the second one is about the twin cities of Hyderabad and Secunderabad which includes Old City.

First I would like to ask a few questions pertaining to the power supply of our State of Andhra Pradesh. Afterwards, if you give me an opportunity, I will ask a few supplementary questions in regard to twin cities.

My first question to the Hon'ble Minister is - what would be the total power generating capacity in the State; second is - how much is the hydel power and how much is the thermal power and how much is the gas and how much is the naptha and how much is the solar? Third - what is the peak time of demand and supply? Fourth - what is the present generating capacity of power and present demand and the present supply? Fifth - is there any proposal on taking up new power projects and at what cost and how much is the generating capacity? Sixth - what was the power generation in the year 2004 and what is the power generation at present? Seventh - was there any power purchase from outside? If yes, how much is the power purchase and what is the amount spent on power purchase? Eight - at any time in a year was our State in surplus? Ninth - what is the increase in demand of power every year? Tenth - how much of free power is supplied to the farmers and what is the revenue losses for free power being supplied to the farmers? Eleventh & last - how many lift irrigation schemes were taken up by this Government under Jala Yajnam and what is the required electricity for these lift irrigation projects?

I hope that I will get specific reply to my questions. Madam shall I ask about twin cities right now?

MADAM DEPUTY SPEAKER: You ask now itself.

SRI AKBARUDDIN OWAISI: As far as twin cities are concerned particularly old city is concerned, the Hon'ble Minister in his reply clearly mentioned, "However, power cuts have been lifted from 15.08.2008 due to increase in power generation." But this is not true. Today also, there is no proper power supply. Previously also, during our Adjournment Motion, the Hon'ble Minister was kind enough to call for a Meeting and he has given strict instructions. He has not only given strict instructions, but suspended two officers also for negligence in the discharge of their duties. In spite of that Madam, yesterday night also especially at the time of Iftar and Namaz-e-Tarawih, there was no power supply in various parts of the City such as Chanchalguda, Malakpet, Hafez Baba Nagar, Javed Nagar, Mohammed Nagar, Jahanuma, Yakutpura, Moghalpura, Vattepally, Hussaini Alam, Hashimabad, Noor Khan Bazar, Azampura, Fatima Nagar, Talab Katta, Borabanda, Erragadda, Yousufguda, Musheerabad etc. Not only these localities, but Abids area - in such a commercial area power cut is there. I would like to bring to the

kind notice of the Hon'ble Minister that there are two completed two sub stations at Ghanapur and Mahabubnagar covering the entire old city. The towers at Chandrayanaguatta, Malakpet and Shivarampally are supplying power to 95% of the old city and the remaining 5% to the Rangareddy district. There is shortage Madam, if I am wrong, I may be corrected.

ఉ.9.10

The total consumers of old city are more than five lakhs and the existing power situation as regards the load of 33/11 Kv have reached an alarming situation. What we need is installation of new 132/33 Kv sub-station for reduction of over loading in the old city. No government has not taken any kind of initiative in this regard. I request through you to the Government and the Hon'ble Minister to please take an immediate action in this regard. At present the Government is planning to install. 33/11 Kv sub-station in the old city but the immediate requirement is installation of new 132/33 Kv sub-station, Irreparable damage will be caused if that sub-station is not installed.. I hope the Hon'ble Minister is making note of this and also we have been proposing for a new sub-station to be taken up at Bahudarpura, Patlapur, where the police land is there. It is a land of 4000 Sq.yards. To come up 132/33 Kv sub-station the requirement of land is 4000 sq.yards and that 4000 sq.yards was very much available there. That land could be taken use of for coming up new sub-station there. And also one more sub-station we had requested to be taken at Bandlaguda, Ashimabad. Because lot of government land is there at Bandlaguda, Ashimabad, in Sy.No.82, 84, where a new sub-station can be taken up there. But, this has also not taken up. Thirdly, one more request we had been making from the long time that a sub-station can be taken up at Midhani Bus Depot and it is a Defence area. Because the DRDO and other Offices of old city had been provided with lot of power. They can have a separate Power Station in their campus, this would really help. Lastly, I would like to know from the Hon'ble Minister that how many Assistant Engineers are required in a south circle? How many are presently working? And what is the shortfall? What is needed to be done? When the Hon'ble Minister will give the reply for all these questions then I will ask supplementary questions. I know too many questions I have asked Madam. Your kind-self you have given me permission. That is the reason why I have asked so many questions.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : మేడమ్, అక్బరుద్దీన్ ఓవైసీగారు ఒకటి, రెండు, మూడు ప్రశ్నలు అని చెప్పి పదిహేను ప్రశ్నల వరకూ వెళ్లిపోయారు. ఇది క్వశ్చన్ అవర్‌లా లేదు. షార్ట్ డిస్కషన్ మీద చర్చ జరుగుతున్న మాదిరిగా అడిగారు. అయినప్పటికీ వాటన్నింటికి సమాధానాలు చెప్పేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మన రాష్ట్రంలో installed capacity ఎంత ఉందని అడిగారు. రాష్ట్రంలో మొత్తం విద్యుత్ installed capacity 12,384 మెగా వాట్లు. అందులో ఎ.పి. జెన్‌కో ద్వారా 3382 మె.వా., హైడల్ వచ్చి 3625 మె.వా. , విండ్ పవర్ జనరేషన్ 2 మె.వా. మొత్తం ఏ.పి. జెన్‌కో ద్వారా ఏడు వేల చిల్లర మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. జాయింట్ సెక్టార్‌లో 272 మె.వా., ప్రయివేటు సెక్టార్‌లో థర్మల్, కోల్, గ్యాస్ కలిపి 1366.62 మె.వా., మినీ హైడల్ వచ్చి 104 మె.వా., విండ్ వచ్చి 101 మె.వా. ఇదంతా ప్రయివేట్ సెక్టార్‌లో జనరేట్ అవుతున్న విద్యుత్. కోజనరేషన్ వచ్చేసరికి బయో మాస్ వచ్చి 394 మె.వా., మినీ పవర్ ప్లాంట్స్ ద్వారా 74 మె.వా. మొత్తం 2139 మె.వా. ప్రయివేట్ సెక్టార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. అంటే ఎపి జెన్‌కో ద్వారా ఏడు వేలు, రెండు వేల మె.వా. ప్రయివేటు సెక్టార్‌లో ఉత్పత్తి అవుతోంది. అలాగే, సెంట్రల్, స్టేట్ గవర్నమెంట్ షేరింగ్ వచ్చి రామగుండంలో 990 మె.వా., మద్రాస్ అటామిక్ పవర్ ప్లాంటు ద్వారా 47 మె.వా., నైవేలే నుండి 346 మె.వా., కైగా న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నుండి 220 మె.వా., విశాఖపట్నంలోని సింహాద్రి స్టేషన్ నుండి వేయి మె.వా., తాల్చేరు నుండి 430 మె.వా. మొత్తం 2963 మె.వా.

విద్యుత్‌ను మనం తీసుకుంటున్నాం. ఈ విధంగా మొత్తం అంతా కలిపితే installed capacity వచ్చి 12,384 మె.వా.

తర్వాత గౌ.సభ్యులు మరొక ప్రశ్న కూడా అడిగారు. డిమాండ్ ఎంత ఉంది, సప్లయ్ ఎంత చేశారు అని. 8632 మె.వా. అంటే 195 మిలియన్ యూనిట్లు డిమాండ్ ఈరోజు ఉంది. గత సంవత్సరం ఇదే సమయంలో 7600 మె.వా. అంటే సుమారు 170 మిలియన్ యూనిట్ల డిమాండ్ ఉండేది. అంటే సుమారు 900 మె.వా. ల తేడా గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి తేడా ఉంది. హైడల్ మరియు థర్మల్ పవర్ జనరేషన్ తక్కువ కావడం వల్ల గత జూలై, ఆగస్టు నెలల్లో పవర్ కట్ విధించిన మాట వాస్తవమే. ఈనాడు ఏ రాష్ట్రంలో చూసిన పవర్ కట్ ఉంది. ఈరోజు హిందూ పేపర్‌లో కూడా వ్రాశారు serious power cut in Tamil Nadu, Karnataka, and Maharashtra, అక్కడ రెండు వేల నుండి మూడు వేల మె.వా.ల వరకు పవర్ షార్టేజ్ ఉంది. కాని మన దగ్గర పవర్ షార్టేజ్ ఉన్నా, బయట నుండి కొనుగోలు చేసి, ప్రజల అవసరాల్ని తీరుస్తున్నాము.

2008, జూలై నెలలో 5770 మిలియన్ యూనిట్ల రిక్వయిర్‌మెంట్ ఉండగా, 5107 మి.యూ. మాత్రమే మనకు లభ్యమయింది. అంటే 663 మి.యూ. ల షార్టేజ్ వచ్చింది. అందుకు గాను మనం యూనిట్‌కు రూ.7.25 చొప్పున 396 మి.యూ.ల విద్యుత్ కొనుగోలు చేశాము. నాఫ్తా ద్వారా 205 మి.యూ., సెంట్రల్ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ నుండి 62 మి.యూ. మొత్తం 663 మి.యూ. విద్యుత్ కొనుగోలు చేశాము. అలాగే ఆగస్టులో 613 మి.యూ., సెప్టెంబరులో ఇప్పటి వరకు 428 మి.యూ.ల షార్ట్ ఫాల్ ఉంది. అందుకుగాను ప్రయివేట్ ట్రేడర్స్ నుండి 168 మి.యూ., 200 మి.యూ. నాఫ్తా బేస్డ్ విద్యుత్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ నుండి 60 మి.యూ. విద్యుత్ కొనుగోలు చేశాము. వచ్చే రెండు మాసాల్లో కూడా పవర్ కట్ అని కాకుండా, షార్ట్ ఫాల్ ఉంటుంది. నాఫ్తా అయితే యూనిట్‌కు రూ.10 చొప్పున కూడా కొనుగోలు చేస్తున్నాము. అలాగే సాధారణంగా సెంట్రల్ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ నుండి మన కోటా ప్రకారం విద్యుత్ వాడుకుంటే యూనిట్‌కు రూ. 2 లు ఉంటే, ఎక్స్‌ట్రా డ్రాయిల్ చేస్తే వాళ్లు రూ. 4.40 పైనే ఛార్జ్ చేస్తున్నారు. గత సంవత్సరం అడిషనల్ పవర్ పర్చేజ్ కొరకు రూ. 1990 కోట్లు ఖర్చు పెడితే, ఈ సంవత్సరం ఏప్రిల్, మే, జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబరులో ఇప్పటి వరకు అంటే కేవలం నాలుగున్నర మాసాల్లోనే రూ.18,060 కోట్ల విలువ గల విద్యుత్‌ను కొనుగోలు చేయడమయింది. ఇంత పెద్ద మొత్తంలో పవర్ పర్చేజ్ ఎప్పుడూ జరగలేదు. గత సంవత్సరం యావరేజ్‌గా యూనిట్‌కు రూ.4 లు చొప్పున కొనుగోలు చేశాము. ఈ సంవత్సరం ఏడు రూపాయలు పెట్టి అయినా విద్యుత్ కొనుగోలు చేద్దామంటే దొరకని పరిస్థితి ఉంది. అయినప్పటికీ ఇంకా ఎక్కువ రేటు పెట్టి కొని రైతులకు ఏడు గంటలపాటు ఉచిత విద్యుత్ ఇస్తున్నాము. మహారాష్ట్రలోని ముంబాయి, పూణే, అదే విధంగా చెన్నై, బెంగళూరుల్లో ఈ విధంగా ప్రతి చోట నాలుగు నుండి అయిదారు గంటలపాటు పవర్ కట్ విధిస్తున్నారు. కాని ఇక్కడ మన గౌ.ముఖ్యమంత్రిగారు మాకు అదనపు నిధుల్ని ఇవ్వడం వల్ల బయట రాష్ట్రాల నుండి మనం కేవలం నాలుగు నెలల్లో రూ. 1860 కోట్లు ఖర్చు పెట్టి కొనుగోలు చేసి రాష్ట్రంలో పవర్ కట్ లేకుండా చూస్తున్నాం. అయితే అక్కడక్కడ కొన్ని చోట్ల ఇంటరప్షన్స్ ఉన్న మాట వాస్తవమే. బ్రేక్ డౌన్స్ అవుతాయి. ఓవర్‌లోడ్‌తో ట్రిప్స్ అవుతాయి. అటువంటివి మైనర్‌గా అక్కడక్కడ ఉంటాయి.

ఉ. 9 . 20

న్యూ పవర్ ప్రాజెక్టులు అన్నారు. ఇందులో ఇప్పుడు మనం ప్రియదర్శిని జూరాల 2008 ప్లాంట్ ఇప్పుడు బ్యాలెన్స్ కంప్లీట్ అవుతుంది. మూడు రోజుల ముందే ప్రారంభించాము. 6 X 39 ఎంవి దాంట్లో 234 ఎంవి, ఎస్టిమేటెడ్ కాస్ట్ రు. 542 కోట్లు. డా. నార్ల తాతారావు, విజయవాడ 500 ఎంవి వచ్చేనెల నవంబరు డిసెంబరు వరకు ఫ్రేస్‌గా 500 ఎంవి వస్తుంది. కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు 500 ఎంవి 2009 ఫిబ్రవరి వరకు షెడ్యూలు ప్రకారం రావలసి ఉంది. రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు మూడవ ఫేజు 210 ఎంవి ఇది కూడా జూలై 2009 వరకు రావాలి. కొత్తగూడెం ఆరవ ఫేజు 500 ఎంవి మే, 2010 వరకు రావాలి, నాగార్జున సాగర్ టైల్ పాండ్ ప్రాజెక్టు 500 ఎంవి 2009 వరకు రావలసి ఉంది. పులిచింతల 120 ఎంవి సెప్టెంబరు, 2009 వరకు ప్రారంభం అవుతుంది. జూరాల 240 మొదటి యూనిట్ అక్టోబరు, 2010 వరకు కొద్ది గ్యాప్‌తో రాబోతున్నది. రాయలసీమ థర్మల్ పవర్ 500 ఎంవి అక్టోబరు, 2011 వరకు వస్తుంది. కాకతీయ రెండవ స్టేజి 600 ఎంవి ఆగస్టు 2011 లో రాబోతున్నది. ఇంటిగ్రేటెడ్ గ్యాస్ కంబైన్డ్ సైకిల్ కరీంనగర్‌లో ఎపి జెన్‌కో 2011 లో దామోదరం సంజీవయ్య, కృష్ణపట్నంలో మొత్తం 1600 ఎంవి అన్నింటికంటే ఎక్కువగా పెద్ద ప్రాజెక్టు దీనిని జూలై 17న యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీగారు ఫౌండేషన్ వేశారు. ఒకటి, రెండు యూనిట్లు 2012 లో వస్తుంది. కరీంనగర్ కంబైన్డ్ సైకిల్ గ్యాస్ ప్రాజెక్టు.................. When the Member asked so many questions I am giving reply to each and every question. Kindly listen. నేను ఉపన్యాసం ఇవ్వడంలేదు. I am telling about the progress. I will give papers.

కృష్ణా కంబైన్డ్ గ్యాస్ కంపెనీ 21, 000 ఎంవి సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు గ్యాస్ కొరకు వేచి ఉండడం జరిగింది. ల్యాండ్ ఎక్విజిషన్, డిపాజిట్, ఎన్విరానమెంట్ క్లియరెన్స్ అయింది. We are waiting for gas. గ్యాస్ రాగానే ఇది కూడా తీసుకుంటాము. పోలవరం 960 ఎంవి ఇది ఇంకా డెవలప్‌మెంట్ స్టేజిలో ఉంది. దుమ్ముగూడెం 312 ఎంవి ఇది కూడా డెవలప్‌మెంట్ స్టేజిలో ఉంది. ఇది కాక సింగిరెడ్డి పల్లె ప్రాజెక్టు కూడా ఉంది. మొత్తం 8860 ఎంవి ఈ కొత్త ప్రాజెక్టుల ద్వారా 2013వ సంవత్సరం వరకు చేస్తున్నాము. దీంట్లో రు. 35, 378 కోట్లు అవుతుంది. ప్రైవేటు సెక్టారులో రిలయన్స్ అల్ట్రా మెగా ప్రాజెక్టు 4000 ఎంవి, 2013 నాటికి వచ్చే ఈ ప్రాజెక్టులో 1600 ఎంవి షేరు మనకు ఉంది. కృష్ణాపట్నంకు వారికి కావలసిన క్లియరెన్స్‌లన్నీ ఇచ్చాము. సింహాద్రి, భారతప్రభుత్వానికి చెందిన 1000 ఎంవి ప్రాజెక్టు 2012 వరకు పూర్తవుతుంది, దీంట్లో 85 శాతం భాగం అడిగాము. అది కూడా ప్రోగ్రెస్‌లో ఉంది. ఇప్పటివరకు జెన్‌కోకు సంబంధించి చెప్పాను. వీటిని రు. 35,000 కోట్లతో ఈ ప్రాజెక్టులు చేపడుతున్నాము. అధ్యక్షా, షార్టేజ్ రావడానికి కారణం గత టిడిపి ప్రభుత్వం. దానికి కారణం ఏమిటి ? నాలుగున్నర సంవత్సరాల తరువాత కూడా టిడిపి అని ఎందుకు చెబుతున్నారు అని అడుగవచ్చు. మన జెన్‌కో నుండి వారు ఉన్న 9 సంవత్సరాలలో ఒక్క ప్రాజెక్టు కూడా చేపట్టలేదు. చివరలో ఈ ఎలక్షన్స్ 2004 లో ఇన్‌చార్జి చీఫ్ మినిస్టరుగా కేర్ టేకర్ గవర్నమెంట్‌లో ఉన్నపుడు ఫిబ్రవరి లో నాగార్జునసాగర్ వద్ద 900 ఎంవి ఫౌండేషన్ వేశారు. ఇది ఆన్ రికార్డుగా చెబుతున్నాను. రాయలసీమ ఆర్‌టిపిపి మార్చిలో 440 ఎంవికి ఫౌండేషన్ వేశారు. నాగర్జున సాగర్ ప్రాజెక్టుకు, విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్‌కు కాంగ్రెస్‌పార్టీ వచ్చిన తరువాత శంకుస్థాపన చేసి అన్ని క్లిరెన్స్‌లు ఇచ్చాము. ఏ ప్రాజెక్టు వచ్చినా నాలుగున్నర సంవత్సరాల ప్రారంభం కావాలి. వీళ్లు 9

సంవత్సరాలలో ఒక్క ప్రాజెక్టు కూడా ప్రారంభించలేదు . ఏమయినా ప్రైవేటీకరణ మీద నమ్మకంతో కూర్చున్నారు . దయచేసి ఒక్క నిముషం సభ్యులు ఓపికగా వినాలని కోరుతున్నాను . నా సమాధానం ఐపోయిన తరువాత వారు ఎన్ని చెప్పినా కూడా నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను . టిడిపి గత 2004 లో ఎంత అదనంగా చేశారు, 2004 తరువాత కాంగ్రెస్ హయాములో ఎంత అదనంగా చేశామని ఎపి జెన్‌కో ద్వారా 1,440 M.G టిడిపి హయాములో చేశారు . 1440 ఎంవి కూడా కాంగ్రెస్ హయములో 1993 లో కొత్తగూడెంలో ఫౌండేషన్ వేశారు . 900 ఎంవి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు పవర్ అది కూడా 1993 లో కాంగ్రెస్ గవర్నమెంట్ ఫౌండేషన్ పెట్టినా నాలుగు సంవత్సరాల తరువాత ఆ ప్రాజెక్టు వచ్చింది . ఇది కాంగ్రెస్ ప్రారంభించిన ప్రాజెక్టులు, వాళ్లు 9 సంవత్సరాలలో ఏమీ చేయలేదు . మా ప్రభుత్వం వచ్చిన తరువాత 2004-08 వరకు 1689 ప్రాజెక్టులు చేశాము . అందులో ఆర్‌టిపిపి రెండవ స్టేజిలో 420ఎంవి, జూరాల 339 ఎంవి, కొత్తగూడెం అప్‌గ్రేడేషన్‌లో 20 ఎంవి, ఐబిపి సెంట్రల్ సెక్టారులో 489ఎంవి చేసి, మొత్తం 1689 ఎంవి అదనంగా మేము చేశాము . అగ్రికల్చర్‌లో 2004 లో 22 లక్షల పంపుసెట్లు ఉంటే మొత్తం 2003-0 4 టోటల్ మిలియన్ యూనిట్లు సప్లయి చెసినది 12 మిలియన్ల యూనిట్లు . గత సంవత్సరం మేము 2007-08 లో 26 లక్షల పంపుసెట్లకు 7 గంటలు ఇస్తూ, వీళ్లు మేము తక్కువ చేశామని అంటారు గానీ సంవత్సరం వారీగా ఆ వివరాలు ఈ సభకు తమద్వారా తెలియజేస్తున్నాను .
ఉ.9.30

మొత్తం ఇయర్‌వైజ్‌గా ఎంత పవర్ సప్లయ్ చేసారంటే, 2003-04లో 22 లక్షల పంప్ సెట్లకు 12000 మిలియన్ యూనిట్ల విద్యుత్ సప్లయ్ చేసారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, 2007-08లో 26 లక్షల పంప్‌సెట్లకు అదనంగా 22 శాతం పవర్‌ను ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. షార్టేజ్ రావడానికి కారణమేమిటంటే,

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : ఆ డిటెయిల్స్ అన్నీ మీరు రిటెన్‌గా పంపించండి.

శ్రీ మహ్మద్ షబ్బీర్ ఆలి : వారు ఎన్నో అడిగారు, అన్నిటికీ కూడా జవాబు చెప్పాలి కదా. ఓల్డ్ సిటీలో నియర్లీ 1100 మె.వా. వరకూ సప్లయ్ వుంది. సిటీ 3 భాగాలుగా వుంది. సౌత్, సెంట్రల్ అండ్ నార్త్. కొన్ని సబ్ స్టేషన్ల గురించి అడిగారు. ఆ సబ్‌స్టేషన్లలో 220 కెవి, 132 కెవి చాలా అవసరం వున్నాయి. జపాన్ ప్రభుత్వం నుంచి కూడా రు.1029 కోట్ల నిధులు వచ్చాయి. ఎపిఇఆర్‌సిలో పెండింగ్ పెట్టాము. ఇమ్మీడియట్‌గా 132 కెవి, 220 కెవి సబ్‌స్టేషన్లు కావాలి. ఉస్మానియా యూనివర్సిటీ, చాంద్రాయణగుట్ట, గచ్చిబౌలి ప్రాంతాలలో కొత్త సబ్‌స్టేషన్లు తీసుకుని హైదరాబాదు సిటీలో ఎక్కడైనా పవర్ ఇంటరప్షన్ వచ్చినా, ఒక చోట లోడ్‌ను వేరే సబ్‌స్టేషన్ మీద వేసినా, ఓవర్‌లోడ్ కాకుండా అన్ని చర్యలూ తీసుకుంటామని మా గౌరవ సభ్యులు శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి : మేడమ్ స్పీకర్, విద్యుత్ శాఖా మంత్రిగారు చాలా సుదీర్ఘంగా ఒక డిమాండ్‌కు సమాధానం ఇచ్చిన పద్ధతిలో చెప్పారు. అసలు పాయింట్ ఏమిటంటే, మాకు కావలసిన సమాచారం వారి నుంచి రాలేదు, అందుకే అడుగుతున్నాము. తెలుగుదేశం ప్రభుత్వం కాలంలో ఉత్పత్తి జరగలేదు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బాగా జరుగుతోందని చెబుతున్నారు. అయితే వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారు.

విద్యుత్ ఛార్జీలను పెంచారు కాబట్టి వారిని తిరస్కరించారు. మీకు అధికారం ఇచ్చారు. సక్రమంగా చేయవలసిన బాధ్యత మీ మీద వుంది.

యాక్చువల్‌గా కరెంట్ కొరత వుందా లేదా ? వారి గవర్నమెంట్ తప్పు చేసింది, మా గవర్నమెంట్ బాగా చేస్తోందని చెబుతున్నారు. ఓల్డ్ సిటీకి సంబంధించిన, హైదరాబాదు సిటీకి సంబంధించిన సమాచారం ఇచ్చారు. జిల్లాలలో ఎక్కడెక్కడ కరెంటు కొరత వుంది ? కరెంట్ కొరత వల్ల రైతులు వేసుకున్న నారుమళ్లు ఎండిపోతున్నాయి. వారు అధోగతి పాలవవుతున్న పరిస్థితి వుంది. అసలు విద్యుత్ కొరత ఎందుకు వచ్చింది. మీరు చెబుతున్న విధంగా ఎంతో బ్రహ్మాండంగా ఉత్పత్తి పెంచుతూ వుంటే, విద్యుత్ కొరత రావడానికి కారణమేమిటి ? విద్యుత్ కొరతను మీరు ఎందుకు నివారించలేక పోయారు ? మీరు రు.1800 కోట్ల నిధులను ఖర్చు పెట్టామని చెబుతున్నారు. రైతులకు సంబంధించి 7 గంటల పాటు ఇస్తామని, ఉచిత విద్యుత్ ఇస్తామని అన్నారు. 7 గంటలు కాదు కదా, కనీసం 3 గంటలు కూడా ఇవ్వడం లేదు. కరెంటు ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితులు వున్నాయి. అటువంటి పరిస్థితులలో గ్రామాలలో వున్న ప్రజలు విలవిల్లాడుతున్నారు.

రైతాంగం అల్లాడుతున్నారు. మీ ద్వారా మంత్రిగారిని 1, 2 ప్రశ్నలు అడుగుతున్నాను. ఈ రోజు ప్రభుత్వం చాలా బాగా చేస్తోందని, జలవిద్యుత్ బాగా చేస్తున్నామని, గ్యాస్ బేస్డ్ విద్యుత్ కూడా బాగా చేస్తున్నామని చెప్పారు. గ్యాస్ బేస్డ్ విద్యుత్ ఉత్పతికి ఎన్నిటికి ప్లాన్ చేసారు, ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎప్పుడు పూర్తి చేస్తారు ? 2013 నాటికి ఎవరు వుంటారో, ఎవరు పోతారో తెలియదు. చాలా జిల్లాలలో చాలా గ్రామీణ ప్రాంతాలలో ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్‌లోడ్ అయ్యాయి, సబ్‌స్టేషన్స్ లోఓల్టేజ్‌తో విలవిల్లాడుతున్నాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు, విద్యుత్ శాఖలో ఉద్యోగులు సరిగ్గా పనిచేయడం లేదు, అడ్మినిస్ట్రేషన్ లేదు, ఎఇలు మండల కేంద్రాలలో వుండరు, ఫీల్డ్ సిబ్బంది ఫీల్డ్ మీద దొరకరు.

కుండ ఒక చోట, మంద ఒకచోట అన్నట్లుగా వుంది. అందువల్ల మంత్రి గారు ఫ్లోర్ లీడర్లు అందరితో మీటింగ్ పెట్టి చర్చించి, ఎక్కడ సమస్యలున్నా వాటిని పరిష్కరించండని చెప్పాను. మంత్రిగారు అందుకు స్పందించలేదు కాబట్టి దాని గురించి చెప్పాల్సిందిగా కోరుతున్నాను. ఉచిత విద్యుత్ ద్వారా ఎన్ని యూనిట్లను రైతులకు ఉపయోగిస్తున్నారు ? దానికి సంబంధించిన విషయంలో 7 గంటలు సరఫరా చేస్తామని చెప్పారు. ఆ విధంగా చేస్తున్నారా ? కనీసం 3 గంటలు కూడా చెయ్యని దాఖలాలు వున్నాయి. గ్రామాలు పూర్తిగా చీకటి మయం అయిపోయిన పరిస్థితి కరెక్ట్ కాదా ?

శ్రీ జి. కిషన్‌రెడ్డి : మేడమ్, హైదరాబాద్ సిటీకి సంబంధించి 19 మిలియన్ యూనిట్లు అవసరం వుంటే, 15 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా అవుతున్న విషయం వాస్తవమా ? సిటీలో 31 సబ్‌స్టేషన్లు అవసరం వుంటే, 11 సబ్ స్టేషన్ల నిర్మాణానికి మాత్రమ్ ప్లాన్ చేసారా ? నా నియోజకవర్గంలోని ఫీవర్ హాస్పిటల్‌లో 132 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి ల్యాండ్ ఇచ్చి 3 సంవత్సరాలైంది, ఇప్పటి వరకూ దాని అతీ గతీ లేదు. 132 కెవి సబ్‌స్టేషన్‌ను నారాయణగూడలోని హుడా పార్క్‌లో ఏర్పాటు చేయమన్నాము. దాని సంగతి ఏమైంది ? అంబర్‌పేటలో కూడా 132 కెవి సబ్ స్టేషన్ కావాలని అడిగాము.

సాయంకాలం కరెంటు వున్నప్పటికీ కూడా ట్యూబ్‌లు వెలగవు. ఏమైనా అంటే, బండ్లగూడాలో పోయింది, మేమేమి చేస్తామని ఆఫీసర్స్ అంటారు. ట్యూబ్స్ వెలగవు, హైమాస్ట్ లైట్లు వెలిగే పరిస్థితి లేదు. స్ట్రీట్ లైట్స్ వెలగవు. కరెంటు బిల్లులు మాత్రం చెవులు పిండి వసూలు చేస్తారు. అంబర్‌పేట, కాచిగూడా, నల్లకుంట, నారాయణగూడా ప్రాంతాలలో 132 కెవి సబ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయాలి. కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలంటే వీరు నీరుగారుస్తున్నారు. మంత్రి గారికి తెలుసు, నేను ప్రస్తావించిన అంశాలకు మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా. నాగం జనార్ధన రెడ్డి : మేడమ్ స్పీకర్, మంత్రిగారిని నేను కోరుతున్నాను. మా ప్రాంతంలో ఎండాకాలంలాగ వుంది. పంటలు చాలా వాడిపోయాయి. కనీసం 4, 5 గంటల పాటు కూడా కరెంటు ఇవ్వడంలేదు. ఆ ఇచ్చింది కూడా వస్తూ పోతూ వుంది కాని కంటిన్యువస్‌గా ఇవ్వడం లేదు. రైతులు చాలా ఆందోళనలో వున్నారు. మీరు విద్యుత్ సరఫరాను ఎప్పుడు సక్రమంగా చేస్తారు ?

రెండో విషయం, మంత్రి గారు ఇపుడు చెబుతున్నారు, ఏదో రాత్రిపూట అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడమైందని చెబుతున్నారు. విద్యుదుత్పత్తి పెరగడం వల్ల విద్యుత్ కోత ఎత్తివేయడం జరిగిందని చెబుతున్నారు. ఎంత సత్యదూరమైన విషయమండీ ? పైగా టోటల్‌గా బుకాయిస్తున్నారు. ఇప్పుడే కోతలు పెరిగాయి. నీళ్లు వున్నా, హైడల్ జనరేషన్ పెరిగినా, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, గృహావసరాలకు కూడా విద్యుత్ కోత విధించడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

తెలుగుదేశం అధికారంలో వున్నపుడు 5633 మెగావాట్ల జనరేషన్‌ను పెంచింది. అది అవునా కాదా అనేది చెప్పండి. మేము కట్టిన సబ్ స్టేషన్‌లను, ట్రాన్స్‌ఫార్మర్లను మేము పెంచిన ఉత్పత్తిని ఈ రోజు మీ అసమర్ధత కారణంగా మేనేజ్ చేయలేక టోటల్‌గా ఫెయిల్ అయ్యారు. గత ప్రభుత్వ హయాంలో వున్న 9 సంవత్సరాల కాలం గురించీ మాట్లాడుతున్నారు. 9 గంటల పాటు నాణ్యమైన కరెంట్ ఇచ్చి, రైతుల మోటార్లు కాలిపోకుండా కాపాడిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది కాదా అని అడుగుతున్నాను.
ఉ.9.40

డా. కె. రోశయ్య: గౌరవ సభ్యులు జనార్ధనరెడ్డిగారు 9 గంటలు ఇచ్చారని చెప్పారు. ఇది శాసనసభ వేదిక. బయట ఉపన్యాసాలలో 9 గంటలు, 12 గంటలు, ఇంకా ఏది చెప్పినా చెల్లుతుంది. దయచేసి శాసనసభలో చెప్పడం అయినా సరిగ్గా ఉండాలి. వారు ప్రభుత్వంలో లేకపోయినా బాధ్యత కలిగిన ప్రతిపక్ష స్థానంలో డెప్యూటీ లీడర్‌గా ఉన్నారు. ఇది వరకు మంత్రిగా కూడా పని చేశారు. 9 గంటలు కాదు, 7 గంటలు ఇవ్వమని ఉత్తర్వులు ఉన్నట్లుగా వారికి వారి డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఇచ్చినట్లు నేను లేఖ తెచ్చి చూపిస్తాను. అది చూపించకపోతే నా పదవిని నేను రాజీనామా చేసి వెళతాను. వారు దానికి నిలబడతారాఅని తమ ద్వారా అడుగుతున్నాను.

డా.నాగం జనార్ధనరెడ్డి: నేను తమ ద్వారా రోశయ్యగారిని అడిగేదేమంటే, 1994 నుండి మేము దిగిపోయిన వరకూ ఏ ఫీడర్ మీద ఎన్ని గంటలు కరెంటు ఇచ్చారనేది ఈ రోజు అధికారంలో ఉన్నారు, ఆ సమాచారం వారిని పెట్టమనండి 9 గంటలు ఇచ్చినట్లు మేము నిరూపించి తీరుతామని రోశయ్యగారికి సవాలు విసురుతున్నాను.

శ్రీ కె. ధర్మశ్రీ (మాడుగుల): ఈ రోజు రాష్ట్రంలో విద్యుత్ కొరత గురించి మంత్రిగారు సమాధానం చెబుతూ కొంత వరకూ ఉందని చెప్పారు. విద్యుత్ కొరత పల్లె ప్రాంతాల్లో కొంతవరకూ తీవ్రంగానే మొన్నటివరకూ కొనసాగింది. ప్రభుత్వం తీవ్ర చర్యల వల్ల విద్యుత్‌కి సంబంధించి గణనీయంగా ప్రగతిని సాధించినా, ఈ రోజు గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని ప్రశ్నలో మొదటిది అడుగుతున్నాను. గ్రామాల్లో ఇస్తున్న ఉచిత విద్యుత్‌కి ఒక ట్రాన్స్‌ఫర్ సిస్టం చేసే అవకాశం ఉన్నదా? లేదంటే ఉచిత విద్యుత్ వల్ల విద్యుత కొరత ఏర్పడడానికి కారణం ఉందాలనేది మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా విద్యుత్ విధానం పల్లె ప్రాంతాలలో ఏ విధంగా సరఫరా చేస్తున్నారో, ఎన్ని గంటలు సరఫరా చేస్తున్నారో మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది. విశాఖపట్టణం జిల్లాలో మాడుగుల నియోజకవర్గానికి సంబంధించి గ్రామాలలో కొంతవరకూ విద్యుత కొరత ఉన్నది. అక్కడ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ కూడా ఉన్నాయి. దానికి ప్రభుత్వపరంగాకానీ, ప్రైవేట్ వ్యక్తుల ద్వారాకానీ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసే అవకాశం ఉందని ఒక్కసారి మంత్రిగారు తెలియచేస్తే బాగుంటుంది. ముఖ్యంగా పల్లె ప్రాంతాల్లో ఆ విధంగా సరఫరా చేస్తున్నారు. ఆ విధంగా ఎన్ని గంటలు సరఫరా చేస్తున్నారో మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉంది. ఈ రోజు రాష్ట్రంలో ఒక యూనిట్ కరెంట్ ఛార్జ్ పెంచకుండా ఉచిత విద్యుత్ ఇవ్వడంవల్ల 7 గంటల సరఫరా నిత్యం చేస్తూ దీని వల్ల రైతాంగం జీవితంలో వెలుగు నింపడం వాస్తవం. ఆ విధంగా రైంతులకు ఈరోజు రాష్ట్రంలో సన్నకారు, చిన్నకారు రైతులందరికి ఉచిత విద్యుత్ వల్ల వారి భవిష్యత్తు ఒక విధంగా మారింది. కానీ రాష్ట్రంలో విద్యుత్ కొరత కొంతవరకూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు కొంత నలతగా ఉంది. దానిని దృష్టిలో పెట్టుకొని ఈ రోజు మంత్రిగారు ప్రత్యేకించి దీనిని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఎన్ని గ్యాస్‌బేస్డ్ పవర్‌ప్లాంట్స్ ఉన్నాయి? దీనికి సంబంధించి గత ప్రభుత్వం ఏదయినా అగ్రిమెంట్‌కిగాను ఒప్పందం చేసుకున్నదా చెప్పవలసిన అవసరం ఉంది. ఈ సమస్య ఎప్పటిలోగా పరిష్కారం అవుతుంది? గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ కొరత ఈగ్యాస్‌బేస్డ్ విద్యుత్తు వల్ల తీరే అవకాశం ఉన్నదా? ఈ గ్యాస్ బేస్డ్ పవర్ ప్లాంట్ కోసం ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి? 7 గంటలకన్నా అదనంగా ఇంకా రెండు మూడు గంటలు పెంచే అవకాశం ఉందాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: మంత్రిగారిని సవాలు, ప్రతిసహలు చేయదలచుకోలేదు. వారు విద్యుత్‌శాఖ డిమాండ్ మాదిరిగా మాట్లాడారు. కాబట్టి విచారం వ్యక్తపరుస్తున్నాను. వారు ఏమి అంటున్నారంటే, 2013 వరకూ బాగా ఇస్తారన్నారు. గెయిల్ తో మీరు ఎంత గ్యాస్ తీసుకోగలిగారు? జూన్ వరకూ కరెంట్ కోత ఉంది. నిన్న, మొన్న ఎత్తివేశారు. జున్ వరకు గ్యాస్ బేస్డ్ ఉత్పత్తి చేసే విద్యుత్ స్టేషన్స్ ఎన్ని ఉన్నాయి? ఎంత గ్యాస్ ఇచ్చారు. ఎంత విద్యుత్ ఉత్పత్తి అయింది. 20 శాతం కన్నా ఎక్కువ అయిందా, పోనీ 30 శాతం కన్నా ఎక్కువ అయిందా? అధికారులను అడిగి చెప్పమనండి. గ్యాస్ సబ్జక్ట్‌కి సంబంధించినంతవరకూ, పార్లమెంట్‌నే కుదిపేసే శక్తి మన రాష్ట్ర ఎం.పిలకు ఉంది. గెయిల్ నుండి తీసుకురావడానికి గోర్లు గిల్లుకుంటూ దద్దమ్మల్లా కూర్చున్నారు. తమిళనాడు ఒక రోజు 100 మెగావాట్లు వాడుకుని చెవులు పిండితే గ్రిడ్ కేంద్రంలో నోరుమూసుకుని కూర్చుంది. పరిశ్రమలను, ప్రజలను, రైతులను ఆదుకోవడంలో వారు అన్ని రకాలుగా విఫలమైనారు, అందుకు ఒప్పుకుంటారా, లేదాఅని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: నేను మొరపెట్టుకుంటున్నాను అంటే, వారు చాలా తీవ్రమైన అభ్యంతరాలు తెలిపారు. వారు వారి స్థానంలో ఎంతో గౌరవం కలిగినవారు, న్యాయవాది, ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకులు మాట్లాడుతూ,

దద్దమ్మలు అని అందరిని అనడం న్యాయమా? దానిలో వారు కూడా ఉన్నారుకదా. మొరపెట్టుకున్నామని మేము అంటే అది తప్పా? వారు దద్దమలులని అంటే అది కరెక్టా? ఏ డిక్షనరీ నుండి తెచ్చారు?

( గౌరవ సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య రోశయ్యగారిని చూపుతూ, మీ డిక్షనరీ నుండే అని అనసాగారు) మేమా ?

( అంతరాయం )

మేడం డెప్యూటీ స్పీకర్: క్వశ్చన్ అవర్ పార్టీలవారిగా కాదు, సిగ్నిటరీస్‌వారీగా ఇవ్వాలి. సిగ్నిటరీస్‌కి ఇవ్వాలికదా? పార్టీలవారీగాఅని అంటే కాదు. తరువాత కావాలంటే జీరో అవర్‌లో మాట్లాడండి.

( అంతరాయం )

వీరు పార్టీలవారీగా మారిస్తే ఆ సాంప్రదాయం బాగా ఉండదు. సిగ్నిటరీస్‌వారీగా ఇస్తున్నాము.

శ్రీ ఈ. రాజేందర్(కమలాపురం): మంత్రిగారు ఒక మాట చెప్పారు. 22 లక్షల అగ్రికల్చరల్ కనెక్షన్స్ ఉంటే, 26 లక్షల కనెక్షన్స్‌కి పెరిగిందని చెప్పారు. తెలంగాణా ప్రాంతంలో వ్యవసాయం అంతా నడిచేది బోర్ల మీద. తమ ద్వారా మంత్రిగారిని సూటిగా అడిగేదేమంటే, 200 లక్షల మె.ట., ఆహారధాన్యాల ఉత్పత్తి టార్గెట్ పెట్టారు. ఇప్పటికి నార్లు ఎండిపోయాయి. వేసుకున్న పంటలకు 7 గంటలు విద్యుత్ ఇచ్చే అవకాశం ఉందా, లేదా? మొన్న ప్రజాపథంలో ఒక ఊరికి వెళితే, ఉద్యమం చేసే వారు రాత్రి బువ్వ తినేటప్పుడు అయినా కరెంటు ఇవ్వరాలని అంటున్నారు. వ్యవసాయదార్లయితే బువ్వ తినేటప్పుడు ఇవ్వకపోయినా వ్యవసాయానికి కరెంటు ఇస్తారా లేదాఅని వారంతా అడుగుతున్నారు. ఇప్పటికి మూడు గంటలూ, నాలుగు గంటలు కరెంట్ వచ్చే ఆస్కారం లేదు. పంటలు ఎండిపోతున్నాయి. కనీసం ఖరీఫ్ పంటకయినా ఇంటరప్షన్ లేకుండా 7 గంటల నాణ్యమయిన విద్యుత్ ఇచ్చే ఆస్కారం ఉందాఅని అడుగుతున్నాను. మొత్తం తెలంగాణాలో ప్రాజెక్ట్‌ల క్రింద వ్యవసాయం లేదు. అక్కడ వ్యవసాయం అంతా బోర్లు, బావుల మీద ఉంది. మా తెలంగాణా రైతాంగం కళ్లల్లో మట్టి కొట్టకుండా నాణ్యమైన విద్యుత్‌ని సరఫరా చేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**ఉ.9.50**

శ్రీ మహమ్మద్ అలి షబ్బీర్ : అధ్యక్షా, అక్బరుద్దీన్ఒవైసీ గారు హైదరాబాదు సిటీకి సంబంధించి కరెంట్ డిమాండు పెరుగుతున్నది కాబట్టి దానికి సంబంధించిన యాక్షన్‌ప్లాన్ ఏమిటని అడిగారు. అట్లాగే కిషన్ రెడ్డి గారు కూడా హైదరాబాదు సిటీకి సంబంధించిన విషయాలు అడిగారు. సిటీ విషయానికి వస్తే1450 మెగావాట్లు అవసరమున్నది. దానిలో 220/132 కెవి సబ్‌స్టేషన్లు ఎర్రగడ్డ, చిలకలగూడ prrogrammed to be commissioned during 2008-09 with power finance తో కంప్లీట్ చేశాము. 132/33కెవి సబ్ స్టేషన్ నారాయణగూడ, ఫీవర్ హాస్పిటల్, మామిడిపల్లి, వికారాబాద్ రైల్వే స్టేషన్ are programmed to be commissioned during 2008. ఈ సంవత్సరంలో కంప్లీట్ అవుతుంది. 220కెవి ఫ్యాబ్‌సిటీ,రాయదుర్గ్ సబ్‌స్టేషన్ programmed to be commissioned duirng 2009-2010. 220కెవి ఫ్యాబ్‌సిటీ, చాంద్రాయణ్‌గుట్ట, పాత సిటీమరియు రంగారెడ్డి జిల్లా కలిసి వుంది. దీనికి రు.1370 కోట్లు కాస్ట్ అవుతుంది. జపాన్ బ్యాంక్ లోన్ ద్వారా మూడు 220 కెవి సబ్‌స్టేషన్లు హయత్‌నగర్, గన్‌రాక్ మరియు ఇమ్లీబన్‌ల దగ్గర వేయాలని నిర్ణయించాము. అట్లాగే ఐదు 132/33 కెవి సబ్‌స్టేషన్లు బల్కంపేట్, ఉస్మానియా యూనివర్సిటీ, పాటిగడ్డ, మీరాలం ఫిల్టర్‌బెడ్ మరియు మూసారాంబాగ్ వద్ద along with present lines extension

త్వరలో చేయబోతున్నాము. ఇది ఇది ఎపిఆర్ఇసి ముందుంది.వారి అనుమతి రాగానే చేయటం జరుగుతుంది.హైదరాబాదు సిటీ ప్రస్తుతం హైటెక్ సిటీగా రోజురోజుకూ పెరిగిపోతున్నది. దానిని దృష్టిలో పెట్టుకొని 220 కెవి మరియు 132 కెవి సబ్‌స్టేషన్స్ చాలా పెద్ద యెత్తున ఏర్పాటు చేయబోతున్నాము. దాని కోసం జపాన్‌బ్యాంక్‌వారు రు.1029 కోట్లు మంజూరు చేశారు. చాడా వెంకటరెడ్డి గారు ఏడు గంటల కరెంటు ఇవ్వడం లేదన్నారు. ఏప్రాంతంలోనైనా ఏడు గంటల పాటు కరెంటు ఇస్తున్నాము. బహుశా వారు ఏప్రాంతంలోచూశారోతెలియదు. ఏప్రాంతంలోనైనా సరే ఫేజ్‌వన్‌మరియు ఫేజ్ టు క్రింద ఇవ్వాళ ఏడుగంటల పాటు కరెంటు సరఫరా చేయటం జరుగుతున్నది. తెలుగుదేశం పార్టీ వారికి విమర్శలుచేసే హక్కుంది. కాని చాడా వెంకటరెడ్డి గారు ఎంప్లాయీస్ సరిగా పని చేయటం లేదన్నారు. ఒకపక్క ఎర్ర జెండా పట్టుకొని ఎంప్లాయీస్‌గురించి మాట్లాడుతారు. మరొకపక్క ఈ విధంగా ఎంప్లాయీస్‌సరిగా పనిచేయటం లేదని చెప్పటం సమంజసం కాదు. గత రెండు సంవత్సరాల కాలంలో7,014 జెఎల్ఎమ్‌లను రిక్రూట్ చేసిన ఘనత డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ఈ కాంగ్రెస్‌ప్రభుత్వానికే దక్కిందని మనవి చేస్తున్నాను. ఇంకా రిక్రూట్‌మెంట్ జరపటం కోసం గవర్నమెంట్ పర్మిషన్ కూడా ఇచ్చింది. త్వరలో రిక్రూట్‌మెంట్‌చేస్తామని మనవి చేస్తున్నాను. నాగం జనార్ధన రెడ్డి గారికి ఛాలెంజ్‌లు చేయడం అలవాటైంది ఆరోజున వాళ్ల ప్రభుత్వంలో తొమ్మిది గంటలు కరెంటు ఇచ్చామని ఛాలెంజ్‌చేశారు. 2003 - 04 ఆర్థిక సంవత్సరంలో మార్చి,2004 వరకు వాళ్ల ప్రభుత్వమేవున్నది. మా ప్రభుత్వం మే, 2004లోవచ్చింది. ఆ సంవత్సరం వరకు వాళ్లు కరెంట్‌ఎంత సప్లై చేశారో సంవత్సరం వారీగా చెబుతాను.

(తెలుగుదేశం గౌరవ సభ్యులు శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు గారిచే అంతరాయం )

వినే ఓపిక వుండాలండీ Please make a habit of listening. వారు ఏడుగంటల కరెంటు సరఫరా గురించి చెప్పారు. దానికి గౌరవ లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ గారు జవాబిచ్చారు. మేము 2004లో అధికారంలోకి వచ్చినప్పుడు ఏ సిస్టం అయితే కొనసాగుతున్నదో, 2003లో అప్పుడున్న తెలుగుదేశం ప్రభుత్వం రబీలో, ఖరీఫ్‌లో రైతులకు ఏడుగంటల పాటు కరెంటివ్వాలని ట్రాన్స్‌కోకు డిస్కంలకి రాతపూర్వకంగా ఆదేశాలిచ్చిందో, అది కూడా రెండు స్పెల్స్‌లో రాత్రి పగలు అని అదే పద్ధతి కొనసాగించాము. అయితే మేం ఒకటి చేశాము. వారు సంవత్సరంలో మూడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. మేము వచ్చిన ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ఏ ఒక్క డొమెస్టిక్ కాని, కమర్షియల్ కాని చార్జీలు పెంచలేదు. అయితే హెచ్.టి ఇండస్ట్రీస్‌కి చార్జీలు తగ్గించిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదని మనవి చేస్తున్నాను. మేము డిస్ట్రిబ్యూషన్ సిస్టంను బాగా పెంచామని, మీరేం చేశారని నాగం జనార్ధన రెడ్డి గారన్నారు. 400 కెవి సబ్‌స్టేషన్స్ 31.3.2004 వరకు మూడు మాత్రమేవుండగా ఇప్పుడు తొమ్మిది వున్నాయి. అంటే మేము ఆరు పెంచాము. మీరు తొమ్మిది సంవత్సరాల్లో చేసిన దానికంటే మేము ఈ నాలుగున్నర ఏళ్లలో దానికంటే డబుల్ చేశాము.

(తెలుగుదేశం పక్షం వైపు నుంచి అంతరాయం )

చెప్పేది వినడం అలవాటు చేసుకోండి Please make a habit of listening.

220 కెవి సబ్‌స్టేషన్స్ 76 వుంటే ఇప్పుడు 90 వున్నాయి.132 కెవి సబ్ స్టేషన్స్ 210 వుంటే ఇప్పుడు 265 వున్నాయి. అంటే 26 శాతం పెంచాము.33/11 కెవి సబ్ స్టేషన్స్ 33 శాతం పెంచాము. ట్రాన్స్‌ఫార్మర్స్ 3లక్షల,23 వేల నుండి మేమొచ్చిన తరువాత ఐదు లక్షల99 వేల519 అంటే 85 శాతం పెంచాము. కేవలం నాలుగున్నర సంవత్సరాల్లో వాటిని డబుల్ చేసిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మనవిచేస్తున్నాను.

ధర్మశ్రీ గారు గ్యాస్ ప్రాజెక్ట్స్ గురించి అడిగారు. రిలయన్స్ కంపెనీ వారు ఇప్పుడిస్తాం అప్పుడిస్తాం అంటూ డేట్లు చెబుతున్నారు కాని రావటం లేదు. కేజీ బేసిన్ ఇప్పుడొస్తుంది అప్పుడొస్తుంది అనిజూన్ నుంచి ఆగస్టు వరకు చెబుతూనే వున్నారు. అది గవర్నమెంట్ ఆఫ్ ఇండియకు సంబంధించిన అంశం కాబట్టి మా చేతుల్లో లేదు. గ్యాస్‌కాని, డీజిల్ కాని, పెట్రోల్ కాని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పరిధిలోని అంశం కాబట్టి మనమేమీచేయలేము. నోముల నర్సింహయ్య గారికి తెలియని విషయం కాదు. బహుశా కమ్యూనికేషన్ గ్యాప్ వుందేమో తెలియదు. ONGCకి GAILకి తేడా వున్నది. ONGC ప్రొడ్యూస్ చేస్తారు.GAIL వాళ్లు ట్రాన్స్‌పోర్ట్ చేస్తారు. ONGCవాళ్లు ప్రొడ్యూస్ చేస్తే కాని GAIL వాళ్లు ట్రాన్స్‌పోర్ట్ చేయలేరు.ONGC వాళ్లు ప్రొడ్యూస్ చేసి ఈ కంపెనీకి ఇస్తారు. దురదృష్టం ఏమిటంటే గత ప్రభుత్వం వారు ONGC వారికి డిమాండ్ పెట్టకుండా వాళ్ల నుంచి రాతపూర్వకమైన హామీ తీసుకోకుండా గెయిల్ ద్వారా తీసుకురావటానికి అగ్రిమెంటు చేసుకున్నారు.ఇప్పుడు గెయిల్ వాళ్లేమంటున్నారంటే మేమేమి చేసేదిONGC వాళ్లు ప్రొడ్యూస్ చేయటం లేదు. వాళ్లు ప్రొడ్యూస్ చేస్తే నే కాని ట్రాన్స్‌పోర్టు చేయలేమని చేతులెత్తేశారు. ఇంకొక విషయం ఏమిటఁంటే దాని వల్ల సంవత్సరానికి రు.1200 కోట్ల నష్టం వచ్చే పరిస్థితిని గమనించి గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక కమిటీ వేసి వాళ్లతో మాట్లాడి ప్రైవేట్ పిపిఎలు కుదుర్చుకున్న వేమగిరి, జివికె జిఎమ్ఆర్ వారికి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా చర్యలు తీసుకోవటం జరిగింది. గత ప్రభుత్వం వారు ONGC ద్వారా అగ్రిమెంటు చేససుకొనివున్నట్లయితే ఆ విషయంలో మనం కోర్టు ద్వారానైనా గెలిచేవాళ్లం. అలా కాకుండా వాళ్లు గెయిల్‌తో అగ్రిమెంట్ చేసుకున్నందువల్ల మేమేమి చేయగలం మేం ఓన్లీ ట్రాన్స్‌పోర్టర్స్ మంటూ చేతులెత్తేశారు.

ఉ.10.00

గెయిల్‌వారి దయా దాక్షిణ్యాలమీద వేల కోట్ల రూపాయలు పెట్టారు. ఓఎన్‌జీసీవారితో అగ్రిమెంట్ చేసుకుని ఉంటే వారిమీద కోర్టులో కేసు వేసేవారం . గెయిల్‌వారు only transporters. ఓఎన్‌జీసీవారు సప్లై చేస్తే తీసుకొచ్చి ఇచ్చేవారం అంటున్నారు. ఓఎన్‌జీసీవారు ఏమంటున్నారంటే రిలయెన్స్‌వారు ఉత్పత్తి చేస్తున్నారు కాబట్టి ఇస్తామంటున్నారు. We are waiting. ఒకవేళ వస్తే, వెంటనే పదిహేను రోజుల్లో రెండు వేల మెగావాట్ల ఉత్పత్తి పెరుగుతుంది. అన్నీ కమిషన్ అయి ఉన్నాయి, గ్యాస్ వచ్చిన వెంటనే పాతవే గాక కొత్తవాటికి కూడా నలభై శాతం షార్ట్‌ఫాల్ ఉంది. ఈటెల రాజేందర్‌గారు మాట్లాడుతూ, తెలంగాణాలో ఎక్కువ పంపుసెట్లు ఉన్నాయన్నారు. నేనందుకు అంగీకరిస్తున్నాను. తెలంగాణాలో యాభై ఒక్క శాతం పంపుసెట్లమీదనే వ్యవసాయం చేస్తున్నారు. వారికి తప్పనిసరిగా ఏడు గంటల విద్యుత్ ఇస్తాం . ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు అయినా, బయటినుంచి కొనుగోలు చేసి అయిన ఒక్క నిమిషం కూడా తక్కువ కాకుండా ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే. ఆ విధంగా ఇచ్చి తీరతామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఎక్కడైనా కరెంటు రాకపోతే నా దృష్టికి తీసుకరండి. ఎలాంటి అంతరాయం వచ్చి అయినా కోత పెడితే అంత సమయం రాత్రి పూట అయినా వెంటనే కాంపెన్సేట్ చేయాలని ఆదేశించడం జరిగింది. ఒక్క నిమిషం కూడా తక్కువ సరఫరా చేయవద్దని చెప్పాం . అందుకు విరుద్ధంగా ఎక్కడైనా జరిగితే సంబంధిత అధికారులమీద చర్య తీసుకోవడం జరుగుతుంది. రైతులకు ఏడు గంటలకు ఒక్క నిమిషం కూడా తగ్గకుండా ఇస్తాం, ఆ విధంగా ఇచ్చే బాధ్యత మా మీద ఉంది. మాకు కమిట్‌మెంట్ ఉంది, దానిని పూర్తి చేస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యులు ఒక్క ప్రశ్నకు ఇంత సమయమా అంటూ ప్రశ్నించసాగారు)

(శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీనుంచి అంతరాయం)

మేడం డిప్యూటీ స్పీకర్ : మీకు ఏదైనా సమస్య ఉంటే రాతపూర్వకంగా ఇవ్వండి, వారి నుంచి కూడా రాతపూర్వకంగా ఇప్పిస్తాను. ఒక ప్రశ్నకే రెండు గంటల సమయం పట్టింది. అక్బరుద్దీన్‌గారూ, అప్పుడే అడగమన్నాను కదా!

(శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీనుంచి అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను మీద్వారా కోరుతున్నాను. ఇంతకు ముందు మాట్లాడుతూ.......

(డా.ఎన్.జనార్ధనరెడ్డినుంచి అంతరాయం)

నీకు సమాధానం చెప్పడానికే కదా నేను ఉంది.

SRI AKBARUDDIN OWAISI : I am asking one specific question and I need reply on that Madam. The Hon'ble Minister had mentioned in his reply that the total generating capacity is 12,230 M.W. Yes, this is the total generating capacity. But, how much you are generating as of now that has not replied. What is the demand as of now. I would also like to know from the Hon'ble Minister that in case the Thermal and Gas based power project, how many thermal coal based and gas based projects the government is proposing and taking up. I would also like to know is there any coal and gas shortage in the State and what is the shortage percent of coal and gas? This is very important. When we talk of the future and I asked about the Lift Irrigation project and reply was not given. I would like to brief to this House that after four years 24 irrigation projects need 9,682 M.W. of power. For producing one M.W. rupees required is Rs. 8.50 crores. The total cost for only lift irrigation after four years would be Rs.85,000 crores. What is the Government doing for this? Is there any planning for this for the future I would like to know? I am not going with any controversial. Just I am asking a question for the futuristic planning of the State. After four years the State do not have any shortfall. Secondly, for supply of Ac.10.00 in Micro Irrigation Scheme 7.5 H.P. motor is required. The Government had announced estimation for four years is Rs.47.00 lakhs under lift irrigation project. In that for development of 47 lakh acres 5.7 H.P. motors are needed to run the 5.7 H.P. 2,775 M.W. power is required. What is the government doing for the requirement of 2,775 M.W. power along with the major lift irrigation to lift the water 6407M.W. power. Under minor lift irrigation 500 M.G. is required. As of now the government is providing free power also. The 29 lakh pump set in the state for that 3,000 M.W power is supplied. After four years the total requirement would be 12,682 M.W. power. What is the government doing in this regard? As far as Old City is concerned I made it very clear and asked that how many A.Es are needed? The Hon'ble Minister has not given reply. In the south zone the total number of A.Es are 30 and the existing are only 12. When the requirement is 30 how they can post only 12 A.Es, and also in the central break down only 3 were there for the entire Old City. There it require 10 persons to reduce the inconvenience caused to the public. Even in Attapur there is a break down he has to attend. I also made a mention about the need and the requirement for old city for now is that the government is planning to install 33/11 Kv in the Old City. No, we do not want this immediate installation of one new 132/33 Kv sub-station. Otherwise, irreparable loss will be caused to the old city. This is not implemented and not started immediately. I hope that the government would understand this.

The very important thing is that the transformer repairs unit for the entire south circle was located in the Yaraggadda. Where is the old city and where is Yaraggadda? The transformer repair unit was located in the Yaraggadda zone. How far it is from Yaraggadda. It will take three hours, for transformer to reach Yaraggadda to get it

repaired and come back to Old City. I request that the transformer unit should be formed immediately. There are only nine transformers for emergency break down. These nine transformers are not sufficient. At least fifteen mobile transformers are needed in emergency in the Old City. I would also like to say that the transformer unit should be immediately shifted from Yaraggadda to Charminar or Chandrayangutta or any other suitable place. I also mentioned about sub-station at Bandlaguda. There are five lakh people madam. In Bandlaguda there is no sub-station. I request the government to kindly take up the matter. Power is being cut every day in the City. Yesterday also there was no power supply in various parts of the city. Minister has not told anything about it. Today also there is no power supply. Power is being disconnected at the time of Namaz and Tarawih. There are no staff members over there to receive phone calls Madam. Yesterday also there was no power in Chanchalguda and Malakpet. What is the Government doing about it Madam? People are facing a lot of inconvenience. I thank you very much for giving me an opportunity and I hope that I get a specific answer to my question Madam.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, నేను మీ ఆదేశానుసారం చాలా వివరంగా సమాధానమిచ్చాను.

(అంతరాయం)

12,632 కెపాసిటీ ఉన్న తరువాత మీరు ఎంత సరఫరా చేస్తున్నారని అడిగారు. The supply......

(ఒక్క ప్రశ్నకే రెండు గంటల సమయమా అంటూ తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

మేడం డిప్యూటీ స్పీకర్ : మంత్రిగారు సమాధానమిస్తున్నారు. మీరు కూర్చోండి.

ఉ 10.10

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

మేడం డిప్యూటీ స్పీకర్ : గమ్మున వుండలేరా?

మహమ్మద్ ఆలీ షబ్బీర్ : కోల్ బేస్డ్ ప్రాజెక్టులో 5.55 మెగావాట్స్. దానిలో రు. 23.348 కోట్లతో 5,055 మెగావాట్స్ పెంచుతున్నాము. హైడల్‌లో 2,125 మెగావాట్స్‌ను రు.7,823 కోట్లతో, గ్యాస్ బేస్డ్ ప్రాజెక్టులు 2100 మెగావాట్, cost is రు. 5,520 కోట్లు. మొత్తం 9,280 మెగావాట్స్ కెపాసిటీ. అడిషనల్ కెపాసిటీ మేము పెంచబోతున్నాము ఈ నాలుగు సంవత్సరాలలో. రాబోయే 4 yearsలో 9,280 మెగావాట్స్. 36,691 ఇది కేవలం మనది కాకుండా రిలయన్స్ 4,000 మెగావాట్స్, యన్‌టిపిసి 1,000 మెగావాట్స్. ఇదిగాక మన స్టేట్ నుండి ఏపి జెన్‌కో ద్వారా తీసుకున్న ప్రాజెక్టులు వున్నాయి. అలాగే కోల్ విషయంలో షార్టేజ్ వుంది. ఎందుకంటే కోల్ సింగరేణి కాలరీస్‌లో కాకుండా మహానది కోల్ ఒరిస్సా నుండి, అదర్ ఫీల్డ్స్ నుండి కోల్ వస్తుంది. మహానది ఒరిస్సాలో స్ట్రైక్ కావడం వల్ల అక్కడి నుండి మాకు డైలీ Six Racks రావడానికి గాను only Four Racks వస్తున్నాయి. సింగరేణి కాలరీస్‌లో వర్షాలు ఎక్కువగా రావడంతో అండర్ గ్రౌండ్ మైన్స్‌లో ప్రొడక్షన్ సరిగా రానందు వల్ల కొంచెం తగ్గింది. దానికి ఇంపోర్టెడ్ కోల్ రెండు లక్షల టన్నులు. ఇంపోర్టెడ్ కోల్ తీసుకొని, కాస్ట్‌లీ కోల్ అయినా దానికి ఈ థర్మల్ జనరేషన్ ....

( అంతరాయం )

మధ్యలో మేము చెప్పాము. ఈ జూన్, జూలై మాసాలలో upto August 15th వరకూ ప్రాబ్లం జరిగిన దానిలో కేవలం Shortage of Coal కూడా వుంది. Right now గౌరవ ముఖ్యమంత్రి గారు రివ్యూ తీసుకొని తరువాత 15 daysలో కోల్ స్టాక్ వుండాలి, దానికి ఇంపోర్టెడ్ కోల్ క్రింద పది లక్షల మెట్రిక్ టన్నుల కోల్‌కు ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ఆ పది లక్షల మెట్రిక్ టన్నులతో సహా కేంద్ర ప్రభుత్వంతో మహానదిలో స్ట్రయిక్ వున్న చోట అదర్ కోల్ ఫీల్డ్ వాళ్లు అక్కడి నుండి వచ్చి ఇది కంప్లీట్ చేయాలన్నారు. ఇప్పుడు right now షార్టేజీ లేదు. కాని మేము మా స్టాక్ పెంచే ప్రయత్నాలలో వున్నాము. At least 15 daysలో మేము......

( శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ నుండి అంతరాయం )

SRI MOHD. ALI SHABBIR : Central Generation is 480 Megawatt and Private Generation is 370 Megawatt. Hence, our total generation today is 8,632 Megawatt. Our installation capacity in Sagar is 1,500 Megawatt. Sagar is not functioning at present. Repairs are being carried out in Srisailam and Sagar, and there are repairs in 2 thermal units of NTPC. Owaisi Sab, you are not listening to my speech. If 1000 MW of Simhadri NTPC is sent for overhauling, the others will be in repair. Hydro Generation does not run completely, and at times only 60% is being run. Hence, at present, we are supplying 8,632 MW current. You have also asked about the power shortage in the entire State in the coming days.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

SRI MOHD. ALI SHABBIR : We are trying to reduce the power cuts in the Old City. Except Imlibun Sub Station, we are not trying to install more transformers as the areas are congested. I also request Mr.Akbaruddin Owaisi for their co-operation. Regarding the present losses, in Charminar Division, there were 52% losses in 2004, but today the losses are 54%. Two per cent losses have increased. In Asmangadh, the losses were 43% in 2004, but now they are reduced to 37%. అలాగే బేగం బజారు డివిజన్‌లో losses 38 వుంటే ఇప్పుడు 30 వుంది.

డిప్యూటీ స్పీకర్ : రిటన్ రిప్లయ్ ఇవ్వండి.

మహమ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, డెవలప్‌మెంట్ కావాలంటే లాసెస్ కూడా వున్నాయి. అక్కడ చెత్త వుంది. చాలా చెత్త వుంది. అది కూడా తీస్తున్నాం. రెవిన్యూ లేదు. అక్కడ కూడా రెవిన్యూ పెంచడానికి చర్యలు తీసుకుంటామని కూడా తెలియజేస్తున్నాము.

డిప్యూటీ స్పీకర్ : రిటన్ రిప్లయ్ ఇవ్వండి.

SRI AKBARUDDIN OWAISI : He is mentioning about the entire State. I am asking only about Old City. What is the requirement?

SRI MOHD. ALI SHABBIR : That's what I am telling. Previous losses in Charminar were 52%, now they are 54%, Asmangadh previous losses 43%, now 37%, Begum Bazar, previous losses 48%, now 42% losses.

డిప్యూటీ స్పీకర్ : సభ్యులకు రిటన్ రిప్లయ్ ఇవ్వండి. ఒవైసీ గారికి రిటన్ రిప్లయ్ ఇవ్వండి.

మహమ్మద్ ఆలీ షబ్బీర్ ః సిటీ గురించి కూడా నేను ఇప్పుడే చెబుతున్నాను. వెయ్యి కోట్ల రూపాయల నుండి రెండు వేల కోట్ల రూపాయలతో టోటల్ సరౌండింగ్స్ అన్నీ కూడా డెవలప్ చేస్తామని కూడా నేను మీ ద్వారా అక్బరుద్దీన్ ఒవైసీ గారికి తెలియజేస్తున్నాము.

డిప్యూటీ స్పీకర్ ః ఒవైసీ గారికి రిటన్ రిప్లయ్ ఇవ్వండి.

( '' ఒక్క ప్రశ్న మీద ఇంత సేపు జరిగితే మా ప్రశ్నలు ఎప్పుడు వస్తాయి '' అని అంటూ తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు స్పీకరు పోడియంను చుట్టుముట్టారు. )

SRI AKBARUDDIN OWAISI ః Madam, there is no proper power supply in the city in the Holy month of Ramazan. Minister has not told anything about it. Muslims are offering Tarawih and Namaz and also breaking their fast in darkness. Power is being cut for two to four hours daily. Staff is not there to attend to phone calls. Can the Minister not say a couple of words about it?

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

మేడం డిప్యూటీ స్పీకర్ ః ప్రశ్నలు వరుసగా వస్తాయి,కూర్చోండి. రిటన్ రిప్లయ్ తీసుకోండి ఒవైసీ గారూ, రెండు గంటలు అయిపోయింది.

శ్రీ కె. రోశయ్య ః మేడం, అక్బర్ గారు, షబ్బీర్ ఆలీ గారు ఇద్దరూ కూర్చొని, డిస్కస్ చేసుకొని సార్టవుట్ చేసుకుంటే సరిపోతుంది. మీ ఇద్దరికీ అభిప్రాయ బేధాలు వుండే అవసరం లేదు. ఒకవేళ లోపం వుంటే సరిదిద్దే ప్రయత్నం చేయాలి. ఆ ప్రయత్నం చేస్తాము. మరొక్కసారి మీరిద్దరూ కూర్చొని మాట్లాడుకోమని రిక్వెస్ట్ చేస్తున్నాను. తమరి అనుమతితో నేను ఇంతకు ముందు మధ్యలో మాట్లాడుతూ ఒక మాట అన్నాను. 7గంటలు మేము వచ్చిన తరువాత కాదు, ఇదివరలోనే వుందని. దానికి యన్. జనార్ధన రెడ్డి గారు మేమే ఇస్తున్నామని, ఎక్కడా తేడా లేదని అన్నారు. నేను ఒక మాట అన్నాను. అతి పరుషమైన మాట అయినప్పటికీ కూడా మీరు 7 గంటలు మీ కాలంలో ఇచ్చినట్లుగా నేను DISCOM దగ్గర నుండి ఉత్తర్వులు తీసుకువచ్చి చూపించుతాను, చూపించలేకపోతే నేను రాజీనామా చేసి వెళ్లిపోతాను అని. నేను రెండు ఆర్డర్స్ పట్టుకొని వచ్చాను. Eastern Power Distributory Company 13.9.2003న ఉత్తర్వు చేసిన జీవోను పట్టుకొని వచ్చాను. దీనిలో Two Spellsలో (A) Groupకు పది నుండి 11 వరకు ఒకసారి, అలాగే 3 నుండి 1 వరకు, నైట్ 4 గంటల దగ్గర నుండి మొత్తం కలిపితే 7 గంటలు. (B) Groupకు 6 గంటల నుండి 7 గంటలు అంటే 18 నుండి 19 వరకు అంటే 1 గంట, మార్నింగ్ 4 అవర్స్, ఇలాగ మొత్తం కలిపి 7 hours. ఇది ఒక ఆర్డర్. రెండవది Northern Power Distributory Company వరంగల్ నుండి. చాలా స్పష్టంగా ఇదిగో తెచ్చాను. నేను రిక్వెస్ట్ చేసేది ఏమంటే నేను చెప్పిన మాటకు కట్టుబడి పొరపాటు వుంటే నేను ఇక్కడ సభలో వుండే గౌరవం నాకు లేదు కాబట్టి నర్సింహయ్య గారిని, వెంకట రెడ్డి గారిని, అక్బరుద్దీన్ గారిని ముగ్గురూ మన పార్టీ వాళ్లు కాదు కాబట్టి ఈ రెండు జీవోలు చూడండి. నేను చెప్పేది అసత్యం అయితే మీరు ఒక మాట చెప్పండి, నేను వెళ్లిపోతాను. నేను చెప్పేది ఒక్కటే. నేను ఏమంటున్నానంటే ఇది కనుక నేను చూపించలేకపోతే నేను శాసన సభా సభ్యత్వానికి, మంత్రిత్వానికి రాజీనామా చేసి నేను బయటకు వెళ్లిపోతాను.

ఉ. 10.20

కొంతమందికి అర్థం అవడం లేదు. విద్యుత్‌సరఫరా సవ్యంగా లేదని చర్చ జరుగుతున్న సందర్భంలో, జనార్థన్‌రెడ్డి గారు లేచి మా పీరియెడ్‌లో 9 గంటల కరెంట్ ఇచ్చామనంటే అది కరెక్ట్ కాదని చెప్పడానికి ప్రయత్నం చేసాము. అది వారు వినలేదు. వారు తీవ్రమైన భాషలో మాట్లాడుతుంటే , నేను, మీ కాలంలో డిస్కామ్స్ ఇచ్చినటువంటి ఉత్తర్వులు పట్టుకొచ్చి చూపిస్తాను అని అన్నాను. 2003-04వ సంవత్సరంలో వారు అధికారంలో ఉన్నప్పుడు వారిచ్చిన ఉత్తర్వులు పట్టుకొచ్చి చూపిస్తాను, చూపించలేకపోతే నేను రాజీనామా చేసి బయటకు వెళ్తాను, చూపిస్తే మీ సంగతి ఏమిటి అని అన్నాను. నర్సింహయ్య గారిని, చాడా వెంకట్‌రెడ్డి గారిని, అక్బరుద్దీన్ గారిని ఆ జీవోలు చూచి, ఆ జీవోలో ఆ విధంగా ఉందో లేదో చెప్పవలసిందిగా వారిని నేను ప్రార్థిస్తున్నాను. శాసనసభ వేదిక చాలా పవిత్రమైనదమ్మా! ఈ వేదిక మీద సత్యదూరమైన మాటలను చెప్పడం నేను నేర్చుకోలేదు. ఉన్నది ఉన్నట్లుగా చెప్పడం నాకు అలవాటు. బుకాయింపునే పనిగా పెట్టుకొని సభని, సభ ద్వారా ప్రజలను మభ్య పెట్టడానికి వారు ప్రయత్నం చేస్తున్నారు. నర్సింహయ్య గారు, చాడా వెంకట్‌రెడ్డి గారు, అక్బరుద్దీన్ గారు ముగ్గురూ కాంగ్రెసేతర పార్టీల వారు. అందులో ఇద్దరు న్యాయవాదులనుకుంట! ఆ జీవోలను వాళ్లు చూచి, తెలుగుదేశం పార్టీ వారి పరిపాలనలో ఇచ్చినవైతే, వారి కాలంలోనే ఇచ్చారని చెప్పమనండి లేదూ, నేను ఫేక్ జీవోలు తీసుకొచ్చానని చెప్పమనండి.

డా.ఎన్. జనార్థన్ రెడ్డి: అద్యక్షా, ఈ ప్రశ్న ఏమిటి? విద్యుత్ సరఫరా సరిగ్గా లేదని, అంతరాయం ఉందని చెబుతుంటే రోశయ్య గారు కాగితాలు చూపిస్తున్నారు. ఆ కాగితాలు మాకు తెలియనివి కావు. ఆ రోజు క్యాబినెట్‌లో చర్చకు వచ్చినప్పుడు, మంత్రులందరూ ముఖ్యమంత్రి గారిని రిక్వస్ట్ చేసి, 9 గంటల కరెంట్ ఇవ్వాలని చెబితే వారు ఖచ్చితమైన ఆదేశాలిచ్చారు. ఫీల్డ్‌లో ఏమిచ్చామో వెరిఫై చెయ్యండి. ఊరికే ఏదో చెప్పకండి. ఆనాడు వెయ్యి మెగావాట్ల పవర్‌ని మేము తీసుకొచ్చాము. ఇవ్వాళ అడిషనల్‌గా వెయ్యి మెగా వాట్ల పవర్ వస్తే నాలుగు రాష్ట్రాలు షేర్ చేసుకున్నాయి. ఆ రోజు స్ట్రైక్ చేసినప్పుడు రోల్‌బ్యాక్ అన్నారు. వీళ్లు అధికారంలోకి వచ్చిన తరువాత రోల్‌బ్యాక్ విషయం ఏమయ్యింది? మేము సంస్కరణల ఫలితాలను సాధించాము. కరెంట్ రేట్స్ తగ్గిస్తామని చెప్పాము. రేట్లు తగ్గించమని వీళ్లనంటే ఇండస్ట్రీస్ తగ్గించారు. రేట్లు ఎందుకు తగ్గించలేదు? రోల్‌బ్యాక్ విషయమై ఎందుకు మాట మీద నిలబడలేదని అడుగుతున్నాను. " ఎద్దు ఈనింది అంటే గాడికి కట్టేయండి'' అన్నట్లు ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఈరోజు ప్రాజెక్టులు తెస్తున్నారు. ఈ నాలుగేళ్లలో ఒక్క మెగావాట్ పవర్‌ని అయినా ఇచ్చారా? రైతులకు సరిగ్గా ఎలక్ట్రిసిటీ ఇవ్వనందుకు, ఒక్క మెగావాట్ పవర్ కూడా పెంచనందుకు మేము నిరసన తెలియజేస్తున్నాము.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, విద్యుత్‌సరఫరా సరిగ్గా లేదు అనే ప్రశ్న మీద చర్చ జరుగుతోంది. ఆ విషయమై ప్రశ్నోత్తరాల సమయంలో ఈ సంగతి చెప్పారు. దానికి నేను ఆధారాలు చూపిస్తాను, ఆధారాలు చూపించకపోతే శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసి వెళ్లిపోతానని చెప్పాను, చూపిస్తే ఏమిటి అని వారిని ప్రశ్నించాను. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. ఇప్పుడేమో మాకు తెలుసు ఆ ఉత్తర్వులున్నాయని బుకాయిస్తున్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

9 గంటలా? 9 గంటలా?

డా.వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: అధ్యక్షా, రికార్డ్ చూడండి. వాళ్ల నాయకుడు నిన్న గాక మొన్న కూడా ఇదే విధంగా ఇదే విషయంలో బుకాయించారు. అప్పుడూ నేను చెప్పాను. రోశయ్య గారు మాట్లాడుతూ 2003 ఏప్రిల్ నుండి 2004 మార్చి వరకూ మొత్తం సంవత్సరంలో జరిగింది అని అన్నారు. 2003 వ సంవత్సరం సెప్టెంబర్ అని ఆయన ఆర్డర్ చూపించారు. నేను ఇంకొంచెం ముందుకెళ్లి చెబుతున్నాను. 2003 సంవత్సరం జనవరి నెల నుండి, టి.డి.పి అధికారంలో ఉండగా, చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉండగా, జనార్ధన్‌రెడ్డి గారు ఆ రోజు మంత్రిగా ఉండగా, రెండు, మూడు విడతలుగా ఏడు గంటల కరెంట్ ఇచ్చే కార్యక్రమం జరిగింది. ఇది కాదు అని ఏ ఒక్కరైనా అనగలిగితే ఎటువంటి ఎంక్వయిరీ అయినా వెయ్యడానికి మేము సిద్ధమే. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 9 గంటల కరెంట్ ఇచ్చాము, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత దానిని 7 గంటలు చేసి, ఉచితంగా ఇస్తున్నామని అంటున్నారని వాళ్లు ఎక్కడ పడితే అక్కడ మాట్లాడుతున్నారు. ఇందులో పెద్ద మతలబు ఉంది, 9 గంటల కరెంట్ ఇవ్వడానికి ఇంత ఖర్చు అవుతుంది, 7 గంటల కరెంట్ ఇవ్వడానికి ఇంతే ఖర్చు అవుతోంది. కాంగ్రెస్ పార్టీ 7 గంటల కరెంట్ ఇవ్వడం వల్ల ఉచితంగా ఇచ్చినా కరెంట్‌ను మిగిల్చుకుంటోందని అన్యాయంగా సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు. గంటకు 400 కోట్ల రూపాయలు మిగిల్చుకుంటోందని సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు. దీనికి సంబంధించి ఎటువంటి ఎంక్వయిరీ అయినా వెయ్యడానికి మేము సిద్ధమే! ఇప్పుడు రోశయ్య గారు అన్నదేమిటంటే, 2003 వ సంవత్సరం సెప్టెంబర్ నెల నుండి రెండు విడతల గానో, మూడు విడతల గానో ఏడు గంటల కరెంట్ ఇచ్చారు అని అన్నారు. డబ్బులు తీసుకొని 7 గంటల కరెంట్ ఇచ్చారు, అదీ రెండు విడతలగా, మూడు విడతలుగా ఇచ్చారని చెప్పడానికి ఆయన జీవోలు చూపించారు. అది వెరిఫై చెయ్యమని నోముల నర్సింహయ్య గారిని, చాడా వెంకట్‌రెడ్డి గారిని, అక్బరుద్దీన్ గారిని కోరడం జరిగింది. వారు వెరిఫై చేసి ఇది నిజమే అని అంటే మంచిది. నిజం అని అంటే జనార్ధన్ రెడ్డి గారు దానికి ఏ విధమైన జవాబు చెబుతారని అడుగుతున్నాను. నిజం కాదని అంటే రోశయ్య గారు శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చెయ్యడానికి సిద్ధమని అంటున్నారు. అసెంబ్లీలో సత్యదూరమైన విషయాలు చెప్పడం మీకు అలవాటు. ఎప్పుడైనా పొరపాటున నిజం చెబితే మీ తల వెయ్యి ముక్కలవుతుందని మునీశ్వరుడు శాపం ఇచ్చారు మీకు.

ఉ.10.30

మీ పార్టీ ఎనిమిది సంవత్సరాల ఎనిమిది నెలల పదమూడు రోజులు అధికారంలో ఉంది. ఈరోజు ప్రజలందరకూ ఒక విషయం తెలుసు. అదేమిటంటే చంద్రబాబునాయుడు గారు గానీ, తెలుగుదేశం పార్టీగాని ఏ మాట మాట్లాడినా కూడా అందులో నిజమనేదే ఉండదు. కేవలం అబద్ధాలు మాత్రమే చెబుతారు.

(అంతరాయం)

మేం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలోనే మేం ప్రజల విశ్వాసాన్ని ఎంతో చూరగొన్నాం . మేం ఏం మాట్లాడినా కూడా విశ్వసనీయత పెంపొందించుకోగలిగాం . కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, మేం గానీ ఏం చెప్పినా కూడా జరిగి తీరుతుందనే నమ్మకం, విశ్వాసం ప్రజలలో వచ్చింది. మీరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా జరుగుతున్నది అదే. మీరు రోశయ్యగారు చేసిన ఛాలెంజ్‌కు సంబంధించి అబద్ధాలు మాట్లాడడం పరిపాటని ఒప్పుకోండి, దానితో సమస్య పోతుంది.

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

సత్యదూరమైన మాటలు మాట్లాడామని చెప్పండి, సమస్య పోతుంది. లేదంటారా, ఎటువంటి ఛాలెంజ్‌కు అయిన మీరు సిద్ధమా? రోశయ్యగారు సిద్ధమంటున్నారు. మీరు అందుకు సిద్ధమేనా? మీ పక్కనున్న ఆ ముగ్గురు సభ్యులచేత విచారణ చేపించండి.

డా.ఎన్.జనార్ధనరెడ్డి : మేడం స్పీకర్, ముఖ్యమంత్రిగారు చాలా డెస్పరేట్‌గా ఉన్నారు. ఎప్పుడు మాట్లాడినా సత్యమే మాట్లాడతారు. ఎరువుల కొరత లేదని, రైతులమీద లాఠీ ఛార్జీలు లేవని, మార్కెట్లమీద పడి లూటీలు చేస్తున్నారని చెబుతారు. ప్రాజెక్టుల నిర్మాణంలో అవినీతి లేదు. ఉరుములకే ప్రాజెక్టులకు పగుళ్లు వస్తాయి. ఇక్కడ వర్షం పడితే అక్కడ ప్రాజెక్టులకు గండ్లు పడతాయి. వారు చేసుకొన్న అగ్రిమెంట్లలో లోపాలు లేవు. ప్రభుత్వ మెమో నం.5217 తప్పుడు మెమో కాదు. చాలా మంచి మెమో. రోశయ్యగారు సభకు ఉరితాళ్లు తెచ్చుకుంటే అది వాస్తవం కాదు. ఈ ముఖ్యమంత్రిగారు చెప్పేది సత్యం, మేం మాట్లాడేది మొత్తం అసత్యం . మీరు సత్య హరిశ్చంద్రునికి వారసులు. మేం అధికారంలో ఉన్నప్పుడు తెచ్చిన సంస్కరణల ఫలితాలు పేదవాడికి, వినియోగదారులకు కరెంటు ఇచ్చేందుకు అందాలా? వద్దా? ఇప్పుడు మీరెందుకు ఇవ్వడంలేదు? ఆరోజు కమ్యూనిస్టు పార్టీలకు చెందిన కొంతమంది కార్యకర్తలు ఆత్మార్పణం చేస్తే అక్కడకు వెళ్లి దండలు వేస్తారు గానీ మీరు విద్యుత్ ఒప్పందాలపై రోల్‌బ్యాక్‌కు ఎందుకు వెళ్లరు?

(అధికారపక్ష సభ్యులనుంచి అంతరాయం)

నేను ఈ ముఖ్యమంత్రిని ఛాలెంజ్ చేస్తున్నాను. రాష్ట్రంలోని ఏ సబ్ స్టేషన్‌కు అయినా వెళదాం . 2003 మార్చి నుంచి 2004 మార్చి వరకు ఇచ్చిన విద్యుత్‌ను వెరిఫై చేద్దాం . ఆ కాలంలో రైతులకు వ్యవసాయంకోసం తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేసి ఉంటే మీరు రాజీనామా చేస్తారా? ఇవ్వలేదని మీరు నిరూపించండి. మీరు ఇప్పుడు సభలో చూపిస్తున్న కాగితాలను పక్కన పెట్టండి. మీరు రాజీనామా చేస్తారా, చెప్పండి. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల్లో అవినీతి జరుగుతుందని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్ధారణ చేసిన దానిమీద చర్యలు లేవు. దానిని నిరూపిస్తే మీరు రాజీనామా చేస్తారా? ఎరువుల కొరతమీద ఈ ప్రభుత్వం రాజీనామా చేస్తుందా? నేను మిమ్మల్ని సూటిగా అడుగుతున్నాను. రాష్ట్రంలో ఎరువుల కొరత లేదని నిరూపిస్తారా? రాష్ట్రంలోని ఏ గ్రామానికి అయినా వెళదాం, కొరత లేదంటే మేం రాజీనామా చేస్తాం . కొరత ఉంటే మీరు రాజీనామా చేస్తారా?

డా.కె. రోశయ్య : అధ్యక్షా, నేను మీద్వారా ఒకటి మనవి చేస్తున్నాను. జనార్ధనరెడ్డిగారు మాట్లాడే సమయంలో నేను అన్న విషయాలను ప్రస్తావించలేదు. నేను నేరుగా ఒక ప్రశ్న వేశాను. వారు బాగా చదువుకున్నవారు, డాక్టరు అయి ఉండి పవిత్రమైన శాసనసభలో ఈ మాట మాట్లాడకూడదు. శాసనసభను తప్పుదారి పట్టించి, సత్యదూరమైన మాట మాట్లాడకూడదు. మా ఇద్దరి మధ్య వచ్చిన వాద ప్రతివాదాలను ముఖ్యమంత్రిగారికి, ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడుగారికి పెట్టి మనం తప్పుకుందామా. ఇది న్యాయమా? ఇది ఎవరికి గౌరవం? నీవు సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నావు, అటువంటివి వద్దు అని నేనన్నాను. ముగ్గురు ప్రతిపక్షాలకు చెందినవారిని తీర్పు ఇవ్వమని కోరుతున్నాను. అది వదలిపెట్టి, ముఖ్యమంత్రిని రాజీనామా చేస్తావా అని అనడం ఏమిటి? ఇది సమస్య కాదు. ఈ సమస్యపైన మీరు నిలబడి చేస్తారా? చేయరా? మీ జవాబు ఏమి చెబుతారు? లేదు, ఉద్రేకం మీకు అలవాటు. ఏదో పొరపాటున ఏదో ఉద్రేకంలో ఆ మాట మాట్లాడాను, సీరియస్‌గా తీసుకోవద్దు అని చెప్పండి. అంతేగానీ, అసలు దారి తప్పి,

పక్కదారి పట్టి ముఖ్యమంత్రిని రాజీనామా చేస్తారా, ఎరువుల కొరత లేదా అని మాట్లాడుతున్నారు. అవన్నీ సభలో చర్చిస్తున్నాం కదా! ఉన్న సమస్యను లేదని చెప్పడంలేదు. మీలాగా మేం బుకాయించడంలేదు. సత్యదూరమైన మాటలు మాట్లాడడానికి శాసనసభ వేదిక మీద చెప్పేందుకు మేం తయారుగా లేము. ఇప్పటికైనా ఉద్రేకాన్ని తగ్గించుకొని కొంచెం ఆలోచన చేస్తే మర్యాదగా ఉంటుంది.

(డా.నాగం జనార్థనరెడ్డి మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

మేడం డిప్యూటీ స్పీకర్ : మీరు నిరసన తెలుపుతారా? ఇంతకు ముందు మాట్లాడారు కదా? ఇంకేమి మాట్లాడతారు?

డా.జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, ఈ రోజు సభ ముందున్న ప్రశ్న కరెంటుకు సంబంధించింది. ఆ విషయమై వాద ప్రతివాదాలు జరుగుతున్నప్పుడు తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు మేం తొమ్మిది గంటలు విద్యుత్ ఇచ్చాము, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మీరు ఏడు గంటలకు తగ్గించారని చెప్పారు. వాస్తవంగా తొమ్మిది గంటల నుంచి ఏడు గంటలకు కరెంటును తగ్గించింది మీరే అని పెద్దలు రోశయ్యగారు చెప్పారు. ఆ విధంగా జరిగి ఉంటే, మీరు గనుక తొమ్మిది గంటల కరెంటు ఇచ్చి ఉంటే,...............

(అంతరాయం)

మేం సభకు తప్పుడు సమాచారం ఇచ్చినట్లు, వారు అధికారంలో ఉండగా రైతు బాంధవులమని చెప్పుకుంటూ తొమ్మిది గంటల కరెంటు ఇచ్చినట్లు, మేం అధికారంలోకి వచ్చిన తరువాత ఏడు గంటలకు తగ్గించినట్లు చెబుతున్నారు. వారు రైతు మోయలేనంత ఛార్జీలు పెంచి కరెంటు ఇచ్చారు. కానీ రాజశేఖరరెడ్డిగారు అధికారానికి వచ్చిన తరువాత రైతులకు ఉచితంగా కరెంటు ఇచ్చే ఏర్పాటు చేసినదానిని చూసి ఓర్చుకోలేక, హర్షించలేక తప్పుడు మాటలు, మాయమాటలు చెబుతున్నారు. జనార్థనరెడ్డిగారు గతంలో ఇదే మాదిరిగా నోరు పారేసుకుంటే కోర్టు ఆరు మాసాల జైలు శిక్ష కూడా విధించింది. ఆ వాస్తవాన్ని గ్రహించి వారి మాట సక్రమంగా ఉంటే సరిపోతుంది. గతంలో ఒకసారి శిక్ష పడినా కూడా ఇంకా ఆయన తీరు మారకపోతే ముందు ముందు చాలా ఇబ్బందులో పడాల్సి వస్తుంది. చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వంలో ఆయన మంత్రిగా ఉన్నారు. 1989వ సంవత్సరంలో నాగర్‌కర్నూల్‌లో హాస్పిటల్ పెట్టుకోడానికి రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎస్ఎఫ్‌సినుంచి లోన్ తీసుకున్నారు. 1989 నుంచి 1992వరకు వారు తీసుకొన్న అసలు వడ్డీతో, చక్రవడ్డీతో పెరిగి అరవై ఐదు లక్షలకు పెరిగింది. ఆయన మంత్రిగా ఉండి, నేను కట్టలేనని, కష్టాల్లో ఉన్నానని, ఆర్థిక ఇబ్బందులల్లో ఉన్నానని, హాస్పిటల్ నడవడంలేదని, కుటుంబ వివాదాలు ఉన్నాయని తప్పుడు సమాచారం ఎస్ఎఫ్‌సీకి ఇచ్చి, ఒన్ టైం సెటిల్మెంట్‌ద్వారా ముప్పై అయిదు లక్షల రూపాయల లబ్ధి పొందారు. బుకాయించడం, తప్పుడు సమాచారం ఇవ్వడం, తప్పుడు మాటలు మాట్లాడడం ఆయనకు పరిపాటి. అందుకే ఒకసారి కోర్టు ఆయనకు ఆరు మాసాల జైలు శిక్ష విధించి, అయిదు వేల రూపాయల జరిమానా కూడా విధించినా ఆయన తీరు మారలేదు.

గౌరవనీయులు రోశయ్యగారు ఇచ్చిన ఛాలెంజ్‌ను ఒప్పుకోమని చెప్పండి. రోశయ్యగారు చాలా హుందాగా చెప్పారు. వారు మాట్లాడుతూ, మంత్రిగా, శాసనసభ్యునిగా నేను చెప్పిన మాట తప్పు అయితే నేను రాజీనామా చేసి సభనుండి వెళ్లిపోతానని చెప్పారు. వారు తప్పుడు వాదన చేస్తూ, చెప్పేది వినకుండా, ఎరువులు

దొరకలేదని సభను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. రోశయ్యగారి ఛాలెంజ్‌ను స్వీకరించి రైతులకు ఏడు గంటల విద్యుత్ సరఫరా చేయాలని చెప్పినది మీరా, లేక ఈ ప్రభుత్వమా? నిజం చెప్పాల్సిందిగా మీద్వారా వారిని కోరుతున్నాను.

ఉ.10.40

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : వెంకటరెడ్డి గారూ, నిరసన తెలపండి. జనార్ధన్‌రెడ్డి గారూ, కూర్చోండి. మీరు నిరసన చెప్పేశారు, మీరు కూర్చోండి.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో ఉన్న విద్యుత్ కొరత పైన దాదాపుగా ......

(అంతరాయం)

డా.నాగం జనార్ధనరెడ్డి : మేడమ్, చిన్నారెడ్డి గారికి నా గురించి పర్సనల్‌గా మాట్లాడే అధికారం ఎవరిచ్చారు? ఆయన నోటీస్ ఇచ్చారా? సభలో ఏమి జరుగుతున్నది? నాకు నోటీస్ ఇవ్వకుండా పర్సనల్‌గా ఎలాగ మాట్లాడతారు?

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొంత మంది సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు చేరుకున్నారు)

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : నోటీస్ ఇవ్వకుండా మీరు మాట్లాడుతూనే ఉన్నారు కదా. అవసరమయినప్పుడు రూల్స్ చెబుతారు, లేనప్పుడు మీ ఇష్టంగా మాట్లాడతారు. మీరు కూర్చోండి. మీకు క్వశ్చన్ కావాలి, మరలా అన్నీ కావాలంటే ఎట్లా? మీకు క్వశ్చన్ కావాలా? వద్దా?

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొంత మంది సభ్యులు డిప్యూటీ స్పీకర్‌తో వాగ్వివాదానికి దిగారు)

(తిరిగి అంతరాయం)

వెంకటరెడ్డి గారూ, మాట్లాడండి.

శ్రీ చాడ వెంకటరెడ్డి : సభ ఆర్డర్‌లో లేదు మేడమ్.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : (పోడియం వద్దకు చేరుకున్న సభ్యులనుద్దేశించి) మీకు క్వశ్చన్ కావాలంటే దయచేసి సహకరించండి, దయచేసి మీ సీట్లలో వెళ్లి కూర్చోండి. వాళ్లు ప్రొటెస్ట్ చేసిన తరువాత మీ క్వశ్చన్ తీసుకుంటాను. లేకపోతే నేను సభను వాయిదా వేస్తాను. మీకు అవకాశం ఇచ్చినప్పుడు మీరు కూడా ఆ విధంగానే మాట్లాడుతున్నారు. ఎవరికి మైకు ఇచ్చినా ప్రశ్నకు సంబంధించి మాట్లాడటం లేదు. మీకు అవసరమున్నప్పుడు రూల్స్ మాట్లాడతారు. పోడియం వద్దకు వచ్చి మాట్లాడటం రూల్స్‌కి వ్యతిరేకమా? కాదా? మీరు మీ సీట్లకు వెళ్లండి, మీకు అవకాశం ఇస్తాను. మీకు అవకాశం ఇచ్చినప్పుడు మాట్లాడరు. అవకాశం ఇస్తాను కూర్చోండి. మీరు మాట్లాడేటప్పుడు మీరు ఒకళ్ల పేరునుద్దేశించి మాట్లాడకుండా ఉంటే ఈ ప్రశ్న రాదు కదా.

డా.నాగం జనార్ధనరెడ్డి : మేడమ్, ముఖ్యమంత్రి గారు నేరుగా నన్ను ఎదుర్కోకుండా ★★ [*] అడ్డం పెట్టుకొని నా మీద దాడి చేయిస్తున్నారు. ఇవాళ ఈ ముఖ్యమంత్రి పరిస్థితి ఎట్లా ఉందంటే, ముఖ్యమంత్రి గారిని నేను సూటిగా అడుగుతున్నాను. ప్రభుత్వం వేసిన కేసులో మహబూబ్‌నగర్ కోర్టులో నేను వేసిన కేసులో, నేను వేసిన పిటీషన్‌లో మా తరపున వాదించే అడ్వకేట్‌ని, పి.పి.ని నియమించినందుకు, చిన్నారెడ్డి లెటరు పెడితే నా తరపున వాదించే పి.పి.ని నియమించిన ఘనత ఈ ముఖ్యమంత్రిది. సిగ్గు లేదా ఈ ప్రభుత్వానికి? నా తరపున వాదించినందుకు. ఇవాళ ముఖ్యమంత్రి గారూ, మీ కేబినెట్‌లో గృహ హింసకు పాల్పడుతున్న మంత్రులున్నారు.

మేడమ్, డిప్యూటీ స్పీకర్ : జనార్ధన్‌రెడ్డి గారూ, మీరు కూడా నోటీస్ ఇవ్వకుండా పర్సనల్‌గా పేర్లు చెబుతున్నారు కదా?

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : ఇదే చిన్నారెడ్డి ★★ హింసిస్తూ ఉంటే, గృహ హింస కేసు పెట్టకుండా ఇవాళ ప్రభుత్వం మీదని చెప్పి గృహ హింస కేసు పెట్టకపోవడం శోచనీయం కాదా అధ్యక్షా.

మేడమ్, డిప్యూటీ స్పీకర్ : నోటీస్ ఇవ్వకుండా మీరు కూడా పేర్లు తీస్తున్నారు కదా. మీరేమి జవాబు చెప్పదలచుకున్నారో చెప్పండి. అంతే గానీ మీరు కూడా పేర్లు బయటకు తీస్తున్నారు కదా, మీ పేరు చెబితే నోటీస్ ఇవ్వకుండా మాట్లాడుతున్నారని అంటారు.

డా.నాగం జనార్ధన్‌రెడ్డి : మేడమ్, నేను అప్పు తీసుకొని ఉండవచ్చు, అప్పు తీసుకోవడం తప్పు కాదు. అప్పు తీసుకొన్న నా హాస్పిటల్‌కి one time settlement అని ఒక ప్రభుత్వ నిర్ణయం వచ్చింది. నేను ఈయన మాదిరిగా తప్పుడు సమాచారం ఇవ్వలేదు. ఈయన మాదిరిగా తప్పుడు లెటర్లు పెట్టి పి.పి.లను అపాయింట్ చేసుకోలేదు. ఈరోజు ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఈ ★★అడ్డం పెట్టుకొని మా మీద దాడి చేయడం ఎందుకు మేడమ్. మేము గత నాలుగురోజులుగా అడుగుతున్నాం. ఫెర్టిలైజర్ల డిస్ట్రిబ్యూషన్ విషయంలో ఈ రోజు ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది. అసమర్ధ ప్రభుత్వం అని చెబుతున్నాను. దానికి ఈ ముఖ్యమంత్రి గారు గానీ మంత్రులు గానీ రాజీనామా చేస్తారా అని నేను అడుగుతున్నాను. గతంలో స్పీకర్ గారు మమ్మల్ని ఓబులాపురం పంపించారు. ఓబులాపురం పంపించినప్పుడు ఆ కేసు ఏమైంది మేడమ్? ఎందుకు ముఖ్యమంత్రి గారు ఓబులాపురం కేసులో ఈరోజు నిజాలు నిగ్గు తేల్చడం లేదు? ఈరోజు ఈ రాష్ట్రంలో ఖనిజ సంపద మొత్తం ఈ ముఖ్యమంత్రి లూటీ చేస్తున్నాడు. ఎవరూ అడగడం లేదు. ఇవాళ మొత్తం భూములను లూటీ చేస్తున్నాడు. దాని మీద ఇక్కడ చర్చ జరగదు. మేము 9 గంటల కరెంటు ఖచ్చితంగా ఇచ్చాం. దాన్ని నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాం. ఏ సబ్‌స్టేషన్‌కొస్తారో రమ్మని చెప్పండి. ఈ చిన్నారెడ్డి గారి కేసును కూడా తేల్చమని చెబుతున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డి : మేడమ్, నాకు ప్రొటెస్ట్ తెలపడానికి అవకాశం ఇవ్వండి.

మేడమ్, డిప్యూటీ స్పీకర్ : మీకు అవకాశం ఇస్తాను. జనార్ధన్‌రెడ్డి గారూ, కూర్చోండి. వెంకటరెడ్డి గారూ మీరు ప్రొటెస్ట్ చెప్పండి.

---

[*] Expunged as prder by the Cfhair

శ్రీ చాడ వెంకటరెడ్డి : మేడమ్, సభ ఎటు వైపు నడుస్తున్నది? వ్యక్తిగత ఆరోపణలు, ప్రత్యారోపణలు వైపు పోతే సభ సజావుగా ఎట్లా ఉంటుంది మేడమ్? గతంలో మేము అనేక సందర్భాల్లో చెప్పాం. ఆవులు, ఆవులు కొట్లాడుకుంటుంటే లేగలు ఖాళీగా ఉన్నాయని చెబితే, ముఖ్యమంత్రి గారు లేచి మేము ఆవులం కాదు, ఆంబోతులం అన్నారు. ఇప్పుడు పరిస్థితి ఎలాగుందంటే ఈ పర్సనల్ ఎలిగేషన్స్‌తో సభ అంతా తప్పుదోవ పడుతున్నది. దీని వల్ల అసలు సమస్యలు చర్చించ లేకపోతున్నాం. ఇప్పుడు ఒక ప్రశ్న మీదే రెండున్నర గంటల సమయం అయిపోయింది. ఇవాళ చాలా ఆవేదనకరంగా ఉన్నది. ప్రజలు చూస్తున్నారు. ప్రజా సమస్యలు చర్చించ లేని సభగా మిగిలిపోతున్నది. ఈ విద్యుత్తు అంతరాయానికి సంబంధించి ప్రధానంగా మేము అడిగిన ప్రశ్నలకు మంత్రి గారు డైవర్ట్ చేశారు, పక్కదోవ పట్టించారు. ఒక రకంగా ఆయన మాట్లాడిన భాష గానీ తీరుతెన్నులు పూర్తిగా అన్‌డెమాక్రటిక్ పద్ధతిలో ఉన్నాయి. నేను మాట్లాడినటువంటి తీరుతెన్నులు గాని ఏమిటంటే ఇవాళ **ALM, JLM** లైన్‌మెన్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్న వాళ్లు కూడా హెడ్‌క్వార్టరులో ఉండడం లేదు. సరిగా నియంత్రణ లేదు, అడ్మినిస్ట్రేషన్ లేదు. ఈ రకమైన పరిస్థితి దాపురించింది. గ్రామాల్లో రైతులే హెచ్‌పిటీస్ వేసుకొంటున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు కూడా రైతులే రిపేర్ చేసుకోవాల్సి వస్తోంది. ట్రాన్స్‌ఫార్మర్లను వాళ్లే ట్రాక్టర్లలో వేసుకొని పోవలసిన పరిస్థితి ఉంది. అవినీతి విచ్చలవిడిగా ఉంది. ఈ రకమైన పరిస్థితి ఉందంటే ఎర్ర జెండాలను పట్టుకొని మీరు ఉద్యోగుల పక్షాన నిలబడతారు, పోరాడతారు అని చెబితే ఏం మాటలు? ఆ పద్ధతి ఏమిటి మంత్రి గారిది? ఎర్ర జెండాలు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ఎదిరిస్తాయి, అక్కడ పోరాడతాయి. అందులో ఉద్యోగులు పనిచేయకుండా మేము వేతనాలు, జీతాలు ఇవ్వమంటామా? ఈ రకంగా తప్పుదోవ పట్టిస్తే ఎట్లా ఉంటుంది మేడమ్? ఈ ఎర్ర జెండాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తోడ్పడ్డాయని ఈ సందర్భంగా నేను తెలియపరుస్తున్నాను. ఇవాళ గుర్తించాలి, ఎర్రజెండా పార్టీలు ప్రజల కొరకు పనిచేసే పార్టీలని గుర్తిస్తే మంచిది. ఇవాళ కూడా నేను అడుగుతున్నాను, కరెంటు అంతరాయం లేదని చెబుతున్నారు. నేను మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను. కరీంనగర్ జిల్లాకు పోదామా? నల్గొండ పోదామా, మెదక్ పోదామా? ఏ జిల్లాకైనా పోదాం. ఏడు గంటల కరెంటు ఎక్కడా అంతరాయం లేకుండా ఇచ్చారా? ఈ మూడు, నాలుగు నెలలుగా మేము చెప్పాము. నార్లు ఎండి పోయాయి, దుక్కులు ఎండి పోయినాయి, రైతులు అల్లాడారు, బాధపడ్డారు, గ్రామాలు చీకటి మయమయ్యాయని చెబితే దానికి మంత్రి గారు వారు ఎక్కడ విన్నారో, ఎక్కడ చూశారో అని ఎగతాళిగా సమాధానం చెప్పడమేమిటి? మేము ఇంత వరకూ ఏ మంత్రి నుంచి ఇలాంటి సమధానాలు వినలేదు. ఇది చాలా అన్యాయంగా ఉంది, అప్రజాస్వామ్యంగా ఉంది, బాధ కలిగించే పద్ధతిలో ఉంది. ఒక రకంగా కించపరచే పద్ధతిలో ఉంది. ఈ విధానం ఏమిటి? ఎర్ర జెండాలనే అవసరం ఇక్కడ ఎందుకు వచ్చింది? మేము మాట్లాడే తీరుతెన్నులు ఏమిటి? ఇవాళ కరెంటుకి సంబంధించిన విషయంలో కూడా మేము సీరియస్‌గా అడుగుతున్నాం. అంతరాయానికి సంబంధించి రైతులకు 7 గంటల కరెంటు నిరంతరాయంగా జరగడం లేదని మేము ఘంటాపథంగా ఛాలెంజ్ చేయదలచుకున్నాం. ఈ విషయాల పైన మంత్రి గారి నుంచి సరియైన సమాధానాలు రానందుకు నిరసనగా సిపిఐ పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాం.

(సిపిఐ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

ఉ. 10.50

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ రోజు సభమొత్తం విద్యుత్తు షాక్‌తో అల్లాడిపోయింది. ఈ నాడు రాష్ట్రంలో అన్ని రకాలుగా విద్యుత్తు అంతరాయం ఉన్నమాట నిజం . రెండుమాసాల క్రితం విద్యుత్తు

కొరత ఉన్నప్పుడు మనకు బయట రాష్ట్రాల దగ్గర కూడా విద్యుత్తు దొరకని మాట నిజం . ఆ విషయం ప్రభుత్వంవారు ఒప్పుకోలేకపోయారు. గ్యాస్ పైప్‌లైన్ వేసినా మనం తెప్పించుకోలేకపోయాము. కానీ, ఇది రైతులకు, వినియోగదారులకు సంబంధించిన సమస్యగా తీసుకోవడం లేదు. సర్‌కాస్టిక్‌గా తీసుకుంటున్నారు. అందుకోసమని మీరు నేల విడిచి సాముచేస్తున్నారు. మీ పని ఖచ్చితంగా అయిపోతుంది. ఈనాడు గ్యాస్ తీసుకోలేకపోవడానికి కారణం మీ శక్తి వంచన లేకుండా కృషి చెయ్యకపోవడమే. ఓఎన్‌జీసీ మెడలు వంచడానికి శక్తి ఉన్నా మీరు ఆ పని చెయ్యలేకపోయారు. అది మీ వైఫల్యమని స్వీకరించడానికి కూడా సిద్ధంగా లేరు. సబ్ స్టేషన్లలో తాత్కాలిక ఉద్యోగస్తులు అల్లాడుతుంటే మీకు పట్టడం లేదు. ఆ సిస్టమ్‌ను సరైన పద్ధతిలో పెట్టడంలేదు. ఏమన్నా అంటే ఎర్రజెండాలు ఆందోళన చేస్తున్నాయని అంటారు, వారు ఆందోళన చెయ్యబట్టే మనమీనాడు అనుభవిస్తున్నామన్న విషయం మర్చిపోతే తామెక్కిన కొమ్మను తామే నరుక్కున్నట్లు అవుతుంది. రోశయ్యగారు విద్యుత్తు విషయంలో ఇరిటేట్ కావడం పట్ల నేను సంతోషం వ్యక్తం చేస్తున్నాను. రోషం, నిజాయితీగల పెద్దమనిషి ఆయన. కానీ ఈ రోజున్నటువంటి పరిస్థితులలో విద్యుత్తు గురించి ఆలోచించమంటే ఈ రకమైన పరిస్థితి సభలో రావడం దురదృష్టకరం . మీ వైఫల్యాలను మీరు అంగీకరించాలి. క్షేత్రస్థాయిలో జరిగిన సమస్యలను అర్థం చేసుకోవాలి. మీ యంత్రాంగంతో పని చేయించుకోవాలి. అది లేకుండా వాద ప్రతివాదాలతో సభాసమయాన్ని వృథా చేసి విద్యుత్తుపై సరైన సమాధానాన్ని ఇవ్వనందుకు నిరసనగా సీపీయం పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(సీపీయం పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఇ. రాజేందర్ : అధ్యక్షా, సభలో ఈ విధమైన చర్చ జరగడం చాలా దురదృష్టకరం . ఈ సమస్య ఎంత తీవ్రంగా ఉందంటే ముఖ్యమంత్రిగారే స్వయంగా ఈ వైఫల్యాలనుండి త్వరగా బయటపడాలి, ఎందుకు బొగ్గు నిల్వలు ముందుగా చూసుకోలేదు అని సమీక్ష చేసినట్లు పేపర్లల్లో వచ్చింది. వాసదేవుడు మా పార్టీలో ఉన్నాడు కాబట్టి జూన్ నెలలోనే వర్షాలు పడి మాకు విద్యుత్ సమస్య లేకుండా పోయింది అన్నారు. కానీ వాస్తవానికి వ్యవసాయానికే కాదు, డొమెస్టిక్ అవసరాలకు కూడా విద్యుత్తు కొరత తీవ్రంగా కనబడుతోంది. ప్రజాపథం కార్యక్రమంలో మేము గ్రామాలకు వెళ్లినప్పుడు అక్కడ రాత్రిపూట అన్నం తినే టైంలో కరెంటు ఉండడంలేదని అక్కడ ప్రజలు మమ్మల్ని నిలదీసే పరిస్థితి వచ్చింది. లక్ష్మీపురం అనే గ్రామంలో లోడ్ ఎక్కువై మోటార్లు, ఫ్రిజ్‌లు కాలిపోయిన పరిస్థితి ఉన్నది. ఈ సమస్యమీద ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించినందుకు నిరసనగా తెలంగాణా రాష్ట్ర సమితి తరఫున నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(టిఆర్ఎస్ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

جناب اکبر الدین اویسی: محترمہ اسپیکر صاحبہ! میں آج اپنی پارٹی مجلس اتحاد المسلمین کی جانب سے میرے اس سوال پر شدید احتجاج کرنے کے لئے کھڑا ہوں، کیونکہ بار بار مسلسل ہم نے آج سے نہیں بلکہ اس ایوان کے session کی کاروائی کے شروع دن سے ہی مسلسل یہ کہتے آئے ہیں کہ پرانے شہر میں برقی کی کٹوتی بے وقت کی جا رہی ہے، روزانہ تین سے چار گھنٹے برقی کی سربراہی میں کٹوتی کی جاتی ہے، بنڈلہ گوڑہ، ہاشم آباد کے علاقہ میں روزانہ چار چار گھنٹے کرنٹ نہیں رہتا، اور اس کے بعد کل بھی کئی گھنٹے تک مختلف علاقوں میں، جیسے پنچلگوڑہ، ملک پیٹ، چادر گھاٹ، اکبر باغ، تلاب کٹہ، بابا نگر، جاوید نگر، وٹے پلی وغیرہ میں کرنٹ نہیں تھا۔ پرانے شہر میں کئی مقامات پر اندھیرے میں روزہ کھولنا پڑ رہا ہے اور نماز اندھیرے میں پڑھنی پڑ رہی ہے، تراویح کی نماز اندھیرے میں ہو رہی ہے، اور صبح سحر کو بھی لائٹ بند ہے۔ میں نے اس ایوان میں کہا تھا کہ پورے شہر میں 30 اسسٹنٹ انجینیرس کی ضرورت ہے، لیکن آج حکومت کی جانب سے صرف 12 کا تقرر کیا گیا ہے، اور باقی مخلوعہ جائیدادوں کو پر نہیں کیا جا رہا ہے۔ ٹرانسفارمر ریپیر شیڈ کو بنڈلہ گوڑہ فلک نما یا چارمینار کے پاس لایا جائے، جو کہ ایرہ گڈہ میں ہے۔ مرمت کے لئے ٹرانسفارمر کو ایرہ گڈہ لے جانا پڑتا ہے، اس پر بھی کوئی جواب نہیں دیا گیا۔ میں نے statistics بتائے تھے کہ شہر حیدرآباد کے GHMC limits میں demand ہر روز سترہ ملین یونٹس ہے۔

---

Demand is 17 million units now. It goes in summer upto 20 million units and the present supply is only 14.70 million units. There is a heavy shortfall. Every year there will be an increase of 15%, but the Government is not acting seriously and no specific answer was given.

Right now, generating capacity in the State is 12,682 MWs. Production is only 9,000 MWs and there is a shortage of 3682 MWs. But the State Government is not acting seriously. No specific reply is given. For micro irrigation, lift irrigation and free power to farmers the total requirement is 12,000 MWs. The Hon'ble Minister in his reply stated that in the upcoming projects, the total generation capacity would be enhanced and the increase would be 9,000 MWs, but again there will be a shortage of 3,000 MWs. The Government should seriously consider this problem.

On behalf of my Party, I am lodging a strong protest. The entire old city is in dark. The street lights are not glowing. The demand is 17,000 Million units, but the supply is only 14.70 Million units. The shortage is very heavy.

ఉ.11.00

جناب اکبر الدین اویسی: محترمہ ڈپٹی اسپیکر صاحبہ! میں اپنی پارٹی کی جانب سے مسلسل نمائندگی کرنے کے بعد بھی حکومت کی لاپرواہی اور پرانے شہر میں تاریکی رہنے کی وجہ سے شدید احتجاج کرتا ہوں۔

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు సభా సమయాన్ని మీరు ప్రతిసారి రైతులు విషయంలో, విద్యుత్ విషయంలో, వరదల విషయంలో, కొల్లేరు విషయంలో కాని ప్రతిసారి మీరు పొరపాటు చేశారు కాబట్టి మేము చేస్తున్నాము. మిమ్ములను ప్రజలు ఓడించారు కాబట్టి 6 నెలలు తరువాత మమ్ములను ఓడించండి అని కాంగ్రేస్ పార్టీ నాయకులు ప్రజలకు సంకేతాలు ఇస్తున్నారు. ప్రతిసారి తెలుగుదేశం పార్టీ పొసలతోటి పోల్చి ఎదురుదాడి తిరిగి మిమ్ములను ఓడించారు కాబట్టి మమ్ములను ఓడించండి ఇంకా 5 నెలల్లో మమ్ములను ఓడించండని సంకేతం ఇస్తు న్నారు కాంగ్రేస్ నాయకులు. ఈ యొక్క సభా వ్యవహారాలను, సభా గౌరవాన్ని,

ప్రతిదానికి తగ్గిస్తున్నారు. ఎన్ని సార్లు రాజీనామాకు సవాళ్లు చేసుకుంటున్నారు. ఇంతవరకు ఒక్కరు కూడా చేసుకోలేదు. ఇక్కడ నుంచి అక్కడ నుంచి ప్రతి నిముషానికి సవాలు చేస్తారు, సంబందం లేకుండా సవాలు చేస్తారు. ప్రజలు విషయాలు చర్చించవలసిన విషయాలు ఉన్నా, ఎప్పుడో 9 సంవత్సరాల క్రితం, 5 సంవత్సరాల క్రితం ఏమైనది ఇది మేడమ్ కొశ్చన్ అవర్లో చెప్పాల్సింది జవాబు. మీకు ప్రజలు అధికారం ఇచ్చారు. పూర్తి మెజార్టీ ఇచ్చారు. మీరు 4 సంవత్సరాల్లో ఏమి చేసింది చెప్పాలి. కాని మీరు దొంగలు, మేము దొంగలం, మీరు అసమర్దులు, మేము అసమర్దులం, మీరు భూములు అమ్ముకున్నారు, మేము భూములు అమ్ముకున్నాము. ఇదా మేడమ్ సభా జరగాల్సిన తీరు, ఈ యొక్క పాలక పార్టీ అవలంబిస్తున్న ఈ విధానానికి మీరు రాజీనామా చేయవలసిన అవసరం లేదు. 5 నెలలు తరువాత ప్రజలే ప్రజాస్వామ్యం పద్దతిలో మిమ్ములను రాజీనామా చేయిస్తారు. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతూ వాకౌట్ చేస్తున్నాను.

( శ్రీ జి.కిషన్‌రెడ్డి సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ గుమ్మడి నర్శయ్య: అధ్యక్షా, రెండున్నర గంటలు, మూడు గంటలు, ఈ క్వొశ్చన్ చాలా ప్రధానమైనటువంటిది, ముఖ్యమైనటువంటింది. ఇంతటైము తీసుకొని చర్చ జరిగినప్పటికి ప్రభుత్వం వైపు నుంచి సరైన సమాధానం లే దు. గ్రామాల్లో వ్యవసాయానికి,గాలి, వెలుతురికే కాకుండా మంచినీళ్లకు సంబంధించిన విషయంలో కూడా చాలా ఇబ్బందులు జరుగుతున్నాయి. కరెంటు 7 గంటలు ఇస్తాము, 3 గం టలు ఇస్తున్నామని కాకుండా అసలు గ్రామల్లో కరెంటు లేక వాటర్ స్కీమ్‌లు నడవక మంచినీరు దొరకని పరిస్థితి ఏర్పడింది. ఎండా కాలంలో నీళ్లు లేవని ఇబ్బంది పడితే ఇవాళ కరెంటు లేదని ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం వైపు నుంచి సమాధానం అంత కూడా వాళ్లకి సంబంధించి మేము అంతా బాగున్నాము అని చెప్పుకోవడమే తప్పా, ఏమిటి పరిస్థితి అని దానిని అధ్యయనం చేసే పద్దతిలో కాని దాని గురించి మార్గం ఆలోచించే విషయంలో ఏమాత్రం సుముఖంగాలేదు, అనే విషయాన్ని మీ ద్వారా వారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. మీరు తీరు మానుకోకపోతే వచ్చే ఎన్నికల్లో రాజీనామా చేయవలసిన అవసరం లేదు. సమయం దగ్గరకు వచ్చింది ప్రజలు తగిన స్వస్థి చెబుతారు అనేది దానిని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నేను సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి పార్టీ తరుపున నిరసన తెలియచేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ గుమ్మడి నర్సయ్య సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ రోజు ఇంతకుమునుపే ఆపోజిషన్ పార్టీలు చెప్పింది, ఏది మాట్లాడిన తెలుగుదేశం పార్టీని విమర్శించకుండా లేకపోతే వ్యక్తిగతంగా నన్ను తిట్టకుండానో ముఖ్యమంత్రిగారు, మంత్రులుగాని ఎవ్వరు కూడా ఇక్కడ ప్రవర్తించే పరిస్థితిలో లేరు. అది ఇండికేషన్ మీ ఫ్రస్టేషన్‌కి పరాకాష్ట, లేకపోతే మీరు ఇంత మాట్లాడవలసిన పనిలేదు. పూర్తిగా ఫ్రస్టేషన్‌లో ఉన్నారు. భయంలో ఉన్నారు. అందుకనే ఈ రోజు కమ్యునిష్టు పార్టీని ఎర్ర జండాలు అని చెప్పి మీరు విరుచుకొని పడుతున్నారు. బయట విరుచుకొని పడుతున్నారు. లోపల విరుచుకొని పడుతున్నారు. మీరు అసలు సబ్జెక్టే మర్చిపోతున్నారు. నిద్ర పోయినా, నిద్ర లేచినా మీకు మేమే కనపడుతున్నాము తప్ప, 2009లో ఓటమి కనపడుతుంది తప్ప ఇంకొకటి కాదు. అందుకనే మీరు ఫ్రస్టేషన్‌లో మీరు బ్యాలెన్సు కూడా తప్పుతున్నారు. నేను హౌస్‌లో కూడా లేను. నేను బయట విన్నాను. అ ముఖ్యమంత్రిగారు అంత దారుణంగా, ఆయన అనుకుంటున్నారు. ఆయన ఏదో మా మీద ఎదురు దాడి చేస్తూ ప్రతియొక్క ఇస్యూలో ఎదురు దాడి చేస్తూ ప్రజలు ఈయన్ని అప్రిషియేట్ చేస్తారని అనుకుంటున్నారు. కాని అది ముఖ్యమంత్రిగారు ఆ కుర్చీకే హుందా తనం కాదు. నిన్న కూడా మీరు ఇదే ఛైర్‌లో వుంటే ఆయన తిట్లు అన్ని తిట్టి న తరువాత లేచి వెళ్లిపోయారు. కనీసం మమ్ములను కౌంటర్

చేయడానికి మీరు అవకాశం ఇచ్చి మా మీద చేసిన ఆరోపణలు చెప్పడానికి కూడా అవకాశం రాలేదు. ప్రజల కోసం మేము తిట్లు తినడానికి కూడా సిద్ధంగా వున్నాము. దేనికైనా సిద్ధంగా వున్నాము. సమస్యని ప్రక్కదారి పట్టించడం మాత్రము కరెక్టు కాదు. రోశయ్యగారేమో ఇదే హౌస్‌లో 1984 నుంచి 1994 వరకు ఉన్నారు. ఆ రోజు పవర్ మినిస్టర్‌గారు ఉన్నారు. ఆ రోజు మీ ముఖ్యమంత్రిగారు ఈ సభలో లేరు, మీరు ఉన్నారు. మీరు ఏమి చేశారు రోశయ్యగారు ఉరితాళ్లు తీసుకొని వచ్చారు. నేను చెప్పిన మాట నిలబెట్టుకోలేకపోయాను నన్ను ఉరివేయమని చెప్పి, మీరు ఉరితాళ్లు తెచ్చుకొని వచ్చిన విషయం మర్చిపోతున్నారు. 1994 నుంచి రాఘవరెడ్డిగారు ఇక్కడే కూర్చొనే వారు. సమ్మరువస్తే ప్రతి రోజు రాఘవరెడ్డిగారు నల్గొండ నుంచి వేల మందిని తీసుకొని వచ్చి ఎపిఎస్‌పిబి ముందర ధర్నా చేసే వారు. 1994 నుంచి ఇదే సమస్య వుంటే నేను వచ్చిన తరువాత 5600 మెగావాట్లు అదనంగా కరెంటు ఉత్పత్తి చేశాము. దూరదృష్టితో పోయాము లెక్కల చెబుతాయి, 12 వేల కోట్ల రూపాయలు పెట్టి డిస్ట్రిబ్యూషన్ సెట్ చేశాము. 9 సంవత్సరాలలో ఇక్కడే ఈ ముఖ్యమంత్రి ప్రతిపక్షనేతగా వుండి ఒక్కరోజు కూడా పవర్ లేదు, లేకుంటే సమస్యలు ఉన్నాయని చెప్పిన సందర్భాలు ఈ హౌస్‌లో లేవు. ఈ రోజు మీకు సపోర్టు చేస్తున్న అక్బరుద్దీన ఒవైసీ ఈ రోజు వాయించేశాడు. ఎక్కడ కరెంటు లేదు మీరు చెప్పుకున్నారు. ఎంత దారుణంగా వుంది అంటే ఈ హైద్రాబాదులో ప్రభుత్వం హైకోర్టు, రైల్వేట్రాక్స్, నీటిసరఫరా, పోలీస్ హెడ్ క్వార్టర్సు, అసెంబ్లీ, ఆంధ్రప్రదేశ్ సచివాలయం, రాజభవన్, తప్ప ఇక్కడ అంతా కారుచీకటి చేసిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీకే దక్కింది. మీకు దూరదృష్టిలేదు. రోజు మీరు మాట్లాడుతున్నారు, మీరు ప్రారభించిన లిఫ్టు ఇరిగేషన్ ఇప్పుడే ఒవైసీ చెప్పడం 9 వేల మెగావాట్లు కావాలి. మీరు ప్రణాళిక తయారు చేశారా? మీకు ఆలోచన వుందా? లేదా? ఆ రోజు నేను దూరదృష్టితో కావాలని అదనంగా కరెంటు ఉత్పత్తి చేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోనుంచి పోయేటప్పుడు సర్‌ప్లస్ పవర్ జనరేట్ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కింది అది మీరు మర్చిపోతున్నారు. దేశంలోనే ఎక్కువ కరెంటు ఉత్పత్తి చేసి సంస్కరణలు ప్రారంభించింది తెలుగుదేశం పార్టీ . ఈ రోజు మీరు ఏదో ఉద్దరించారని కాదు ధర్మల్ కాని, ట్రాన్స్‌మిషన్ కాని, డిస్ట్రిబ్యూషన్ కాని, జనరేషన్ కాని, ఆ రోజు మేము చేసిన పనులవల్ల ఫలితాలు వస్తే మీరు చంకలు ఎగరేసుకుంటున్నారు. తప్ప మీరు ఒరగబెట్టింది ఏమి లేదు. నేను అడుగుతున్నాను, ఏ వూరికైనాపోదాం ఇటివల 117 రోజులు తిరిగాను, 2 గంటలు కరెంటు ఇచ్చిన గ్రామాలు ఉన్నాయి, 4 గంటలు కరెంటు ఇచ్చారు, 3 గంటలు కరెంటు ఇచ్చారు.ఈరోజు కరెంటు కోత వుంది. మీకు ధైర్యం వుంటే ఏ జిల్లాకు అయినా పోదాము ఒక పబ్లిక్ మీటింగ్ పెడదాము, మీరు ఎట్లా కరెంటు ఇచ్చారు, మేము ఎట్లా కరెంటు ఇచ్చామో, నేను చాలెంజీ చేస్తున్నాను వాళ్లను చెప్పమందాము. మీకు పోలీసులు ఉన్నారు, మిమ్ములను ఎవరు ఏమి చేయరు. ఎందుక ంటే మీ ప్రక్కన సెక్యూరిటి వుంటుంది. రండి పోదాం, పోయేసి ప్రజల్లో తేల్చుకుందాము. చాలా స్పష్టంగా 9 గంటలు టైమ్ చూసుకొని ఆ విధంగా కరెంటు ఇచ్చాము, తెలుగుదేశం పార్టీ ఇస్తే రాష్ట్రాన్ని కారు చీకటి చేసినట్లు మీరు చేశారు. ఆ విధంగా చేసి మళ్లీ సిగ్గుపడకుండా ఎదురు దాడి చేస్తున్నారు. 9 సంవత్సరాలు 9 గంటలు కరెంటు ఇచ్చాము. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు వాళ్లు చెప్పిన దాంట్లో కాంట్రడిక్టరీ వుంది లాస్టు సెప్టెంబరు, 2003లో ఆర్డర్ ఇచ్చాము అంటే, 2003 వరకు 9 గంటలు కరెంటు ఇచ్చామని మీరు ఒప్పుకున్నారు. ఆ విధంగా 9 గంటలు ఇచ్చామని వారు చెప్పకనే చెప్పే పరిస్థితి వచ్చింది. ఆ రోజు 9గంటలు ఇచ్చాము, ఈ రోజుఅధికారంలోకి వస్తానే 9 గంటలు ఇస్తామని 7 గంటలు చేశారు. 7 గంటలు చేసి రెండు గంటలు పొదుపు చేసుకున్నారు. ఇప్పుడు కూడా చెబుతున్నారు గంట కరెంటు పొదుపు చేసుకుంటే 400 కోట్ల రూపాయలు ఆదాఅవుతుంది.

ఉ.11.10

మీరు మాఫీ చేసింది రూ. 400 కోట్లు. మీరు పొదుపు చేసుకుంది రూ. 800 కోట్లు. ఇవి అన్ని వాస్తవాలు ఈ విధంగా వుంటే, ఇప్పుడు కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారు. అవాస్తవాలు చెబుతున్నారు. ఇది కరెక్టు కాదు. ఈ రాష్ట్రాన్ని మీరు చూస్తే, హైదరాబాదుతో సహా రాష్ట్రాన్ని అంధకారంలో పెట్టిన ఘనత మీది. ఇప్పుడు ఈ రాబోయే రోజులలో కూడా కరెంటు కూడా బాగు పడేపరిస్థితులలో లేదు. ప్రణాళిక లేదు. లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్స్ కట్టారు. అక్కడ మాత్రం మీకు డబ్బులు వస్తాయి, ముడుపులు వస్తాయి. పెద్ద ఎత్తున లిఫ్టు ఇరిగేషన్స్ పెట్టారు. కరెంటు అవసరమా కదా అని ఎప్పుడయిటజ ఆలోచించారా? ఆలోచిస్తే ప్రణాళిక తయారు చేశారా? ఇక్కడ మాత్రం లేదు. దీనిని బట్టి అధ్యక్షా, ఈ ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వల్ల, చేతగాని తనం వల్ల, అడ్మినిస్ట్రేషన్ ల్యాప్సెస్ వల్ల, ఈ రోజు మాట్లాడుతున్నారు. నాలుగు సంవత్సరాలు కరువు వచ్చింది. కరువు వస్తే కరెంటు ఇచ్చాం. ఎవరిని అడిగినా చెబుతారు. రెండు నెలలు వర్షం పడకపోతే కరెంటు ఇవ్వలేకపోయారు. ఇది మీ చేత గాని తనం అవునా కాదా మీకు ప్రభుత్వాన్ని నడిపే సమర్థత వుందా? పోయిన సంవత్సరం ముద్దనూరులో నీళ్లు లేక గత సంవత్సరం కరెంటు ఉత్పత్తి చేయలేకపోయారు. ఈ సంవత్సరం కోల్ లేక ముఖ్య మంత్రి గారు కరెంటు ఉత్పత్తి చేయలేకపోయారు. ముఖ్య మంత్రి మీటింగ్ పెట్టుకొని కనీసం ఎన్ని రోజులు స్టాక్ పెట్టుకోవాలని తెలియకుండా చేశారు. 18 రోజులు స్టాక్ పెట్టుకోవాలి కదా ఎందుకు పెట్టుకోవాలని అడిగారు. ఏ రోజు కూడా మీరు ఒక సమీక్ష కూడా చేయలేదు. ఆ రోజు నేను సమీక్షలు చేయడం గాని, సిస్టమ్ ఎస్టాబ్లిష్ చేయడం గాని చేశాను. ఆ రోజు నేను రేచల్ చటర్జీని పెడుతే, ఆమెతో కూడా సమర్థవంతంగా పని చేయించాము. మీరు ఏ కారణం చేత ట్రాన్స్‌ఫర్ చేయించారో నాకు తెలియదు. కాని ఈ రోజు వర్షా కాలం కూడా కరెంటు ఇవ్వలేకపోయిన ఘనత ఈ కాంగ్రెసు పార్టీకే దక్కింది. శ్రీశైలంలో నీళ్లు వున్నాయి. నాగార్జున సాగర్‌లో నీళ్లు వున్నాయి. ఎక్కడ చూసిన హైడల్ వుంది. థర్మల్ విద్యుత్తు కూడా చేత కాకుండా ఉత్పత్తి చేయలేకపోయారు. ఈ విధంగా మొత్తం వ్యవస్థనే భ్రష్టు పట్టించారు. ఇది వాస్తవం. ముఖ్యమంత్రి గారు ఒక అర్థ గంట తిడుతారు. నాకు ఏమి బాధగా లేదు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః చంద్రబాబు నాయుడు గారు ప్రొటెస్టు చేయండి. మీరు చర్చగా మారుస్తున్నారు. చర్చగా మాట్లాడాలంటే మళ్లీ మినిష్టర్‌గారు సమాధానం ఇవ్వాలి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః ఏమి చెప్పానండి? నేను ఏమి వ్యక్తిగతంగా మాట్లాడ లేదే. నేను సబ్జెక్టే మాట్లాడాను.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః మీరు ఈ పాయింట్‌కు ప్రొటెస్టు చేయండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః మీరు ముఖ్యమంత్రికి చెప్పండి. నేను హౌజ్‌లో లేకపోతే నా గురించి మాట్లాడారు. అందుకనే ఈ రోజు 9 సంవత్సరాలు దేశంలో ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్‌లో సంస్కరణలు తీసుకొని వచ్చి, ఆ

డిపార్టుమెంట్‌ను బాగు చేస్తే, ఈ 4 సంవత్సరాలు మళ్లీ ఆ డిపార్టుమెంట్‌ను వెనుకకు తీసుకొనిపోయిన ఘనత వీళ్లది. అందుకనే వీళ్ల చేత కాని తనం వల్ల, ఈ రోజు కరెంటు కోత వచ్చింది. మూడు నెలల నుంచి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. చాలా కష్టాలలో వున్నారు. వీరు ఎప్పుడు మాట్లాడినా వరుణుని పైన భారం వేసి దేవుని పరిపాలన పరిపాలిస్తున్నారు తప్ప, అసలు పరిపాలన అనుభవం లేకుండా, ఈ డిపార్టుమెంట్‌ను భ్రష్టు పట్టించారు. ఈ రోజు రైతులు కష్ట పడుతున్నారు. వినియోగదారులు కష్టపడుతున్నారు. కడకు హైదరాబాదులో రాత్రి మా ఇంటికి నాలుగు సార్లు కరెంటు కట్ అయింది. ఈ రోజు ఇక్కడ వున్న వారందరిని అడుగుతున్నాను. మీ ఇంటిలో కూడా కరెంటు కట్ అయినట్లు వుంది అక్బర్‌ఉద్దీన్ ఒవైసీ గారు. మా ఇంటిలో మాత్రం నాలుగు సార్లు కరెంటు కట్ అయింది. దానికి సమాధానము చేప్పే పరిస్థితిలో కూడా ఈ ప్రభుత్వం లేదు. డిస్ట్రిబ్యూషన్ అస్తవ్యస్తము అయింది. జనరేషన్ అస్తవ్యస్తం అయింది. సిస్టమ్స్ అని పోయినాయి. దీనికి పూర్తి కారణం ఈ కాంగ్రెస్ పార్టీ వైఫల్యం తప్ప, ఇంకొకటి కాదు. దీనికి నిరసనంగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఒక మాట చంద్రబాబు నాయుడు గారు వుంటే బాగుండేది. వారు వాకౌట్ చేసి వెళ్లుతున్నారు. కనీసం బయట అయినను వినమని కోరుతున్నాను. నేను మాట తప్పేనని, నీవు మాట తప్పావు. ఉరి వేసుకోవాలని వారు తెలుగు దేశం పార్టీ నుంచి కోరారు. నేను రడీ అని అన్నాను. మాట తప్పిన వారందరూ ఉరి వేసుకోవాలంటే, నా కంటే ముందు ఇద్దరు వున్నారు. ఒకటి చంద్రబాబు నాయుడు గారు, రెండు స్వర్గీయ ఎన్ టి రామా రావు గారు. వారిని కాదని నేను ఉరి వేసుకుంటే అన్యాయం అవుతుంది. వాళ్లకు రెండు విడిచి పెట్టి , మూడవది నేను తెచ్చి పెట్టా. నేను రడీ అని అన్నాను. మీరు ఇద్దరూ కానివ్వండి, మీ తర్వాత నేను. నేను కాదు అని అంటే కదా, అప్పుడు ఇప్పుడు ఇదే చెబుతున్నాను. అసలు సందర్భం లేకుండా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి, సభ సమయాన్ని అంత దీని మీదే మళ్లించి, చివరకు నింద కాంగ్రెస్టు పార్టీ ప్రభుత్వం మీద వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. కనుక ఇది పద్ధతి కాదు. చంద్రబాబు నాయుడు గారు ఆర్థిక సంస్కరణలు తీసుకొని వచ్చారు. ఆఫీసు సంస్కరణ కూడా తీసుకొని వచ్చారు. 365 రోజులలో 336 రోజులు ఓడీ మీద వుండే వాళ్లు సంస్కరణల ఫలితంగానే.

SRI KOMIREDDY RAMULU: Madam Deputy Speaker, this House has to compliment and congratulate the Chief Minister Sri Y.S. Rajasekhar Reddy for the best administration as far as power situation is concerned. Madam, nowhere in the Country, power system is so improved. చంద్రబాబు నాయుడు గారికి మరల వచ్చిన తర్వాత చెప్పండి. బషీర్ బాగ్ ఫైరింగ్ గురించి ఒకసారి వారికి చెప్పాల్సిన అవసరం వుంది. ఇది రికార్డులోకి పోవలసిన అవసరం వున్నది. బషీర్ బాగ్ ఫైరింగ్ గురించి అనుకొండి, ప్రతి గ్రామం నుంచి రైతులను జైళ్లకు పంపించిన దాని గురించి అనుకొండి. డబ్బాలు, వైర్లు కోసుకపోవడం అనుకొండి. ఇవి అన్ని చూసిన తర్వాత ప్రజలు రాజ శేఖర రెడ్డి గారిని మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని చెప్పి ఆ భావంతో వున్నారు. ప్రతి దినం మాట్లాడుతా పోతే, ప్రజలు నవ్వుతున్నారు. గ్రామాలలో మమ్ములను అడుగుతా పోతున్నారు. అసలు ఏమి అవుతుంది. ఏమి జరుగుతున్నది అసెంబ్లీలో అని వారు మమ్ములను ప్రశ్నిస్తా వున్నారు. చంద్రబాబు నాయుడు చెప్పిన దాంట్లో ఎలాంటి సత్యం లేదు. ఎలాంటి నీతి, నిజాయితీ మాట కాదు. మాట మాట్లాడుతే రాజ శేఖర రెడ్డి గారి ప్రభుత్వంలో ఇట్లా జరుగుతుందని చెప్పుతున్నారు. చంద్రబాబు నాయుడు గారు ఏమి అన్నారంటే మీకు సెక్యూరిటీ వున్నది. ఏదైన గ్రామమునకు పోదామని చెప్పాడు. ఆయనకు కూడా సెక్యూరిటీ వున్నది. ఆయన

సెక్యూరిటీ లేకుండా పోతున్నాడా? నేను ఏ గ్రామమునకు అయిన తీసుకొని పోతాను. నేను అంతకు ముందు హౌజింగ్‌లో కూడా చెప్పాను. హౌజింగ్‌లో మా గ్రామానికి రమ్మనమని చెప్పాం. అక్కడ ఏదో పొరపాటు జరిగిందని చెప్పాడు. నేను ఆ గ్రామానికి రమ్మన్నాను. ఆ గ్రామానికి రాలేదు. ఏదైతే విద్యుత్తు విషయంలో కూడా ఏ గ్రామానికైన రమ్మనండి, అప్పటికి ఇప్పటికి కంపేర్ చేసినట్లైతే, అప్పటి విషయాన్ని నైట్ మేర్ ఆ విషయం యాడికి వస్తూనే, ప్రజలు భయభ్రాంతులు అయి అబ్బా, మరల చంద్రబాబు నాయుడి పాలనా వద్దు, రాజ శేఖర రెడ్డి గారి పాలన వుండాలి. మాకు ఉచిత కరెంట్‌యే కాకుండా, నాణ్యమైన కరెంటు ఇచ్చాడు. ఈ దేశంలో ఎక్కడ కూడా లేని విధంగా రాజ శేఖర రెడ్డి గారి ప్రభుత్వం పని చేస్తున్నది అని కితాబు నిచ్చినందుకు వారిని అభినందించుకుంటూ ఈ హౌజ్ ఒక తీర్మానాన్ని ఆమోదించాలని, నేను ప్రపోజ్ చేస్తున్నాను. మేము చంద్రబాబు నాయుడు సభా సమయాన్ని పదే పదే వృథా చేస్తునందుకు, ప్రతి విషయంలో అర్థం లేకుండా క్రిటిసైజ్ చేస్తున్న చంద్రబాబునాయుడికి వైఖరి నిరసనంగా, ముఖ్యమంత్రి గారిని పదే పదే అకారణంగా విమర్శించిందుకు నిరసనగా నేను వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ కొమిరెడ్డి రాములు సభ నుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయడు గారు ఆయన 9 సంవత్సరాలు అధికారంలో వుండి, చేయలేని పని ఈ రోజు కాంగ్రెసు ప్రభుత్వంలో డా. వై.యస్. రాజ శేఖర రెడ్డి గారి నాయకత్వంలో 7 గంటలు రైతులకు ఉచిత విద్యుత్తు ఇస్తున్న విషయం గురించి వారు హర్షిస్తారని అనుకున్నాము. కాని అదే రొటిన్ స్పీచ్. విమర్శలు చేసేటప్పుడు సద్విమర్శలు చేయండి. ఒకసారి నేను చంద్రబాబు నాయుడు గారికి చెప్పుతున్నాను ఇదే అసెంబ్లీలో ఏమి అన్నారు? ఉచిత కరెంటు సాధ్యం కాదు. ఒక వేళ ఉచిత కరెంటు ఇస్తే మాత్రము, ఈ వ్యవస్థ అంత కూలీపోతుంది. ఈ కరెంటు తీగలలో కరెంటు వుండదు. బట్టలు ఆరవేసుకోవడానికి వస్తుందని చెప్పిన, మీరు ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో భారత దేశంలో ఎక్కడ లేని విధంగా 27 లక్షల పంపుసెట్లకు మేము ఉచిత కరెంటు ఇచ్చి, శబాష్ రాజ శేఖర రెడ్డి, శబాష్ ప్రభుత్వమని చెప్పి, మొత్తం భారత దేశంలో రైతులు అంత హర్షిస్తున్నారు. పంజాబు ఇస్తామన్నది వాళ్లు వెనుకకుపోయారు. మహారాష్ట్ర వారు చెప్పినారు ఇవ్వలేకపోయారు. అన్ని రాష్ట్రాల వాళ్లు చెప్పారు. వెనుకకుపోయినారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇచ్చిన మాట ప్రకారం విజయవంతంగా నాలుగున్నర సంవత్సరాల నుంచి ఇస్తున్నాము. ఆయన ఇంకొక్క మాట అన్నారు. నా హయాంలో నేను ఎంత సప్లయ్ చేసినాను అన్నారు. ఎస్, మీ హయాంలో మీరు ఎంత సప్లయ్ చేశారు?

ఉ.11.20

కరెంట్ ఏ సంవత్సరం ఎంత సప్లై అయిందో ఇయర్ వైజ్‌గా ఆయన దృష్టికి తీసుకురాదలిచాను. చంద్రబాబునాయుడిగారి హయాంలో 2001 సంవత్సరంలో 11000 మిలియన్ యూనిట్స్, 2002 సంవత్సరంలో 12000 మిలియన్ యూనిట్స్, 2003 సంవత్సరంలో 12636 మిలియన్ యూనిట్స్ సప్లై చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2004-05 సంవత్సరంలో 13396 మిలియన్ యూనిట్స్, 2005-06 సంవత్సరంలో 13700 మిలియన్ యూనిట్స్, 2006-07 సంవత్సరంలో 15538 మిలియన్ యూనిట్స్ కరెంటు సప్లై చేయడం జరిగింది. అంటే 22 శాతం అదనంగా కరెంటు సప్లై చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింది. ఆయన రైతులకు కరెంటు ఇచ్చానని చెపుతున్నారు. వారు ఎంత కరెంటు ఇచ్చింది అన్నింటికి లెక్కలు ఉన్నాయి. కంప్యూటర్ అబద్దం చెప్పదు. బటన్ ప్రెస్ చేస్తే ఇయర్ వైజ్‌గా మీ హయాంలో ఎంత కరెంటు సప్లై జరిగింది, మా హయాంలో ఎంత కరెంటు సప్లై జరిగిందో తెలుస్తుంది. వారు

మరీ ఇన్ని అబద్దాలు చెపుతారా? మొన్న కూడా నేను పేపర్‌లో చదివాను. ఆయన మైనారిటీలకు చేసినంత కాంగ్రెస్ చేయలేదు, ఛాలెంజ్ చేస్తానన్నారు. దానికి నేను అంగీకరిస్తున్నానని చెప్పాను. ఇప్పటివరకూ జవాబు లేదు. ఈ రోజు కూడా ఆయన మాట్లాడుతూ, తొమ్మిది సంవత్సరాలలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచామని అంటూ ఛాలెంజ్ అన్నారు. ఆ ఛాలెంజ్‌ను కూడా నేను అంగీకరిస్తున్నాను. అధ్యక్షా, తమరు ఆయనను ఏ ఫార్మ్‌లో రమ్మంటారో రమ్మనండి. ఆయన తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నప్పుడు జెన్కో కెపాసిటీ 1440 మె.వా. జెన్కో అంటే Government of Andhra Pradesh Company. కొత్తగూడెంలో 2 X 250= 500 మెగావా ట్లు. దానికి ఫౌండేషన్ ఎవరు వేశారు? 1993 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ దానికి ఫౌండేషన్ వేసింది. కాని ఆయన ఆరు, ఏడు సంవత్సరాల వరకూ దాని గురించి ఏమీ చేయలేదు. దానికి శాంక్షన్ చేసింది, ఫౌండేషన్ వేసింది మా కాంగ్రెస్ ప్రభుత్వమే. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ పవర్ హౌస్ 6 X 150=900 మెగావాట్లు. దీనికి కూడా 1993 సంవత్సరంలో ఫౌండేషన్ చేయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది. శ్రీశైలం పవర్‌హౌస్‌కు ఫౌండేషన్ చేసి శాంక్షన్ చేస్తే దానిని కూడా లేట్ చేసి చివరకు చేశారు. వారు 4576 మె.వా. ఉత్పత్తి చేశాం అన్నారు. కేంద్రప్రభుత్వం చేస్తే ఆయనదేనంట, ప్రైవేటు వారు చేస్తే ఆయనదేనంట. గవర్నమెంట్ పరంగా వారు ఏమి చేశారు? వారు ఒక్క ప్రాజక్టు కూడా తీసుకునిరాలేదు. చివరకు ఆయన కేర్‌టేకర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఫిబ్రవరి, 2004 సంవత్సరంలో ఆర్‌టిపిపి కి నామమాత్రంగా పర్మిషన్ ఇచ్చారు. దానికి శాంక్షన్ లేదు. బడ్జెట్ లేదు. టెండర్లు లేవు. ఎలాంటి ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ లేదు. నామమాత్రంగా, ఎలక్షన్ రూల్స్‌కి విరుద్ధంగా ఫౌండేషన్ చేశారు. మార్చిలో ఎలక్షన్స్ జరిగాయి. విజయవాడలో కూడా కేవలం ఫౌండేషన్ మార్చిలో చేశారు. 2004 మార్చిలో జూరాలలో ఫౌండేషన్ వేశారు. దానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. బడ్జెట్‌లో పెట్టలేదు, శాంక్షన్ చేయలేదు. తొమ్మిది సంవత్సరాలు ఏం చేశారు? ఇప్పుడు చెపుతున్నారు. ల్యాంకో నుండి 3355 మె.వా. జి.వి.కె. 216 మె.వా., స్పెక్ట్రమ్ 208, రిలయన్స్ 220 మె.వా. ఉత్పత్తి చేస్తున్నారు. ఈ సంస్థలన్నీ ఎవరివి? వీటిలో కొన్నింటికి అనుమతులు కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇవ్వడం జరిగింది. ఆ లెక్కలు కూడా మీరు చూపించుకుని ఇదంతా నా హయాంలోనే జరిగిందని చెప్పుకుంటున్నారు. మా హయాంలో ఈ నాలుగు సంవత్సరాల్లో మేము ఇప్పటికే 1728 మె.వా. ల అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాము. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 9200 మె.వా. జెన్‌కో ద్వారా ఉత్పత్తి చేయగలం. మళ్లా అధ్యక్షా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అదనంగా మరో వేయి మె.వా.విద్యుత్, రిలయన్స్ 4 వేల మె.వా., ఆ నాలుగు వేలల్లో మన వాటా 1600 మె.వా, కేంద్రప్రభుత్వం ఇచ్చే వేయి మె.వా. విద్యుత్‌లో 85 శాతం మాకు ఇవ్వాలని చెప్పాము. ఇన్ని కార్యక్రమాలు చేస్తున్నా, మరి మీరు ప్రయవేటు రంగానికి పోయి, మా నర్సింహయ్యగారు వెళ్లిపోయారు, గేయిల్‌కు, ఓఎన్‌జిసి కూడా తేడా పాపం ఆయనకు తెలియలేదు. ఓఎన్‌జిసి అంటే గ్యాస్ ఉత్పత్తి చేసే కంపెనీ. గేయిల్ అంటే ట్రాన్స్‌పోర్టర్. ఎక్కడైనా ఎవరైనా అగ్రిమెంట్ చేసుకుంటే అధ్యక్షా, ప్రొడక్షన్ చేసే వాళ్లతో అగ్రిమెంట్ చేసుకుంటారు. ఇక్కడ విచిత్రం ఏమిటంటే, చంద్రబాబునాయడుగారు ప్రయివేటు కంపెనీలతో లాలూచీ పడి, వాళ్ల నుండి ముడుపులు తీసుకుని, ఆయన ఓఎన్‌జిసితో అగ్రిమెంటు చేసుకోకుండా, గేయిల్‌తో చేసుకున్నారు. గేయిల్ అంటే ఎవరు అధ్యక్షా, ఉత్పత్తి చేయబడిన గ్యాస్‌ను లారీల ద్వారా, ట్యాంకుల ద్వారా, పైపులైన్ల ద్వారా సరఫరా చేసే వాళ్లు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక, మేము గేయిల్ సంస్థ మీద కేసు పెడితే, వాళ్లు ఏమన్నారంటే, we are only transporter. ఓఎన్‌జిసి ప్రొడ్యూస్ చేస్తేనే కదయ్యా నీకు తీసుకుని వచ్చేది, ఓఎన్‌జిసిని మీరు అడగండి అని గేయిల్ అంటే, ఓఎన్‌జిసిని అడిగితే మేమేమైనా అగ్రిమెంట్ చేసుకున్నామా అని అన్నారు. కాని as per the agreement రాష్ట్ర ప్రభుత్వం గేయిల్ వాళ్లకు రూ.1200 కోట్లు చెల్లించాలి. అయితే ఈ విషయమై గౌ.ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు ఒక కమిటీని వేసి, ఆయన

కేంద్రంపై ఒత్తిడి తీసుకుని వచ్చి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా, గ్యాస్ వచ్చినపుడే మీకు గ్యాస్ ఇస్తామని చెప్పిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంది. ఆయనా మాకు నీతులు చెప్పేది? నువ్వు ఎంత మంది రైతుల్ని జైలుపాలు చేశావు? మూడుసార్లు కరెంట్ ఛార్జీలు పెంచి, 2 లక్షల 70 వేల మంది రైతుల మీద కేసులు బనాయించిన ఘనత మీకు ఉంది. 74 వేల మంది రైతుల్ని జైలుకు పంపించిన ఘనత మీకు ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఉచిత కరెంట్ ఇస్తూ మొట్టమొదటి ఫైలు మీద సంతకం చేసి, అన్ని కేసులు మాఫీ చేసిన ఈ ప్రభుత్వానికి ఉంది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఈవేళ రాష్ట్రంలో కరెంట్ కోత వచ్చింది. ఆ కొరత తీర్చడానికి ముఖ్యమంత్రిగారు ఎన్ని డబ్బులు అయినాసరే బయట నుండి విద్యుత్ కొనుగోలు చేయండి, నాఫ్తా ద్వారా కొనండి అని మాకు ఆదేశాలిచ్చారు. సాధారణంగా కరెంట్ తయారు చేస్తే యూనిట్‌కు రెండు రూపాయలు పడితే, నాఫ్తా ద్వారా ఉత్పత్తి చేసే కరెంట్ అయితే యూనిట్‌కు రూ.14 లు వరకు పడుతుంది. అయినా లెక్కచేయకుండా నాఫ్తాతో 250 మె.వా. విద్యుత్ ఉత్పత్తి చేశాము. బయట నుండి కరెంట్‌ను యూనిట్‌కు రూ.6 ల నుండి 11 రూ.ల వరకు ఎట్లా పడితే అట్లా దాదాపు రూ.1800 కోట్ల రూ.ల విలువ గల కరెంటును ఈ నాలుగు మాసాల్లో కొనుగోలు చేసి రైతులకు ఒక్క నిమిషం కూడా కరెంట్ ఆపకుండా ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి ఉంది. ముఖ్యమంత్రిగారు సమీక్ష నిర్వహించి ఏది ఏమైనా, రైతులకు ఒక్క నిమిషం కూడా కరెంటు పోకూడదని కూడా మాకు ఆదేశాలిచ్చారు. ఒకవేళ ఎక్కడైనా ఇంటరప్షన్ వస్తే, ఎంత సమయం పోయిందో, అంత సమయాన్ని తర్వాత రోజుల్లో కాంపన్‌సేట్ చేయమని, ఒక్క ఇంచు భూమి ఎండిపోకూడదు, ఏ ఒక్క రైతు కూడా నష్టపోకూడదని స్పష్టంగా ఆదేశాలిచ్చారు. ఆ విధంగానే ఈ ప్రభుత్వం ఈ నాలుగున్నర సంవత్సరాల నుండి పనిచేస్తుంటే, మీరా మాకు నీతులు చెప్పేది? కేవలం ఆరోపణలు చేయడం తప్ప ఆయన దగ్గర ఏమీ లేదు.

మా కమ్యూనిస్టు సోదరులు కొన్ని విషయాలు చెప్పారు. చాడా వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ అధికారులు సరిగా పని చేయడం లేదన్నారు. ఆ మాట వారు చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉంది. 7014 జె.ఎల్.ఎం.పోస్టులను భర్తీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. గత ప్రభుత్వ హయాంలోని తొమ్మిది సంవత్సరాల్లో ఒక్క అపాయింట్‌మెంట్ కూడా జరగలేదు. మేము 7014 జె.ఎల్.ఎం.పోస్టుల్ని భర్తీ చేసినా ఇంకా కొరత ఉన్నట్లుగా మేము గుర్తించాము. కాబట్టి రాబోయే రోజుల్లో కూడా మళ్లీ ఈ ప్రభుత్వం మరిన్ని జె.ఎల్.ఎం. పోస్టుల్ని భర్తీ చేస్తుంది. అదే విధంగా ఇంజనీర్లను అపాయింట్ చేస్తున్నాము. ఈ విధంగా పెద్దఎత్తున కార్యక్రమాల్ని చేపడుతుంటే, మా మీద విమర్శలు చేస్తున్నారు.

అధ్యక్షా, వాళ్లకు ఒకటే ఉండే అధ్యక్షా. అదేమిటంటే రాష్ట్రంలో వర్షాలు కురవకూడదని. కాని రాష్ట్ర ప్రజలందరూ ముఖ్యంగా ముస్లిం సోదరులు హిమాయత్‌సాగర్ వద్ద ప్రార్థన చేశారు వర్షాలు రావాలని, మా హిందూ సోదరులు ముఖ్యంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో టి.టి.డి. ఆధ్వర్యంలో వర్షాలు కురవాలని యజ్ఞం చేశారు. ఇతర మతాల వాళ్లు కూడా వర్షాలు పడాలని ప్రార్థనలు చేశారు. కాని, ఈ రాష్ట్రంలో వర్షాలు రావద్దని యజ్ఞాలు చేసిన ఘనత వాళ్లకు (తెలుగుదేశం పార్టీనుద్దేశించి) ఉన్నది. జనం గురించి కాదు, రాజశేఖర్‌రెడ్డి గవర్నమెంట్‌ను ఎట్లా బదనామ్ చేయాలి, ఎట్లా కాంగ్రెస్ పార్టీ బద్‌నాం చేయాలని. వాళ్ల పార్టీలో నుండి వెళ్లిపోయిన ఒక నాయకుడు నాకు ఫోన్ చేసి షబ్బీర్ ముబారక్ అన్నాడు. నేను అన్నాను ఎందుకు అని.

He said that you people have been very successful. This year is also very good for you. People of our party have also performed Yagnam, but the said Yagnam has failed.

ఎందుకు ఫేయిల్ అయిపోయింది అన్నాను. వర్షాలు వచ్చేస్తున్నాయి, అయిపోయే, ఇక వెళ్దాం అన్నారు. అంతా సర్దుకొని వెళ్లిపోతున్న సమయంలో వర్షాలు పడ్డాయి. వాన దేవుడు ఎక్కడ పోయాడని అడిగారు. వచ్చేసినాడు. ఎప్పుడూ ఊహించనంతగా శ్రీశైలం, నాగార్జునసాగర్‌లకు 5 లక్షల 80 వేల క్యూసెక్కులు అంటే దాదాపుగా ప్రతిరోజు 50 వేల టి.ఎం.సి.ల నీరు వచ్చిన చరిత్ర ఎప్పుడూ లేదు. వస్తుంది. ఎందుకంటే దేవుడికి గాని, అల్లాకు గాని తెలుసు ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని, పేద వాళ్లకు లాభం చేసే ప్రభుత్వం, అందర్నీ అభివృద్ధి చేసే ప్రభుత్వం, ముఖ్యమంత్రి మంచి వ్యక్తి అని. అయిదు సంవత్సరాలు కంటిన్యూగా వర్షాలు పడుతున్నాయి. రాబోయే అయిదు సంవత్సరాల్లో కూడా నయాపైస విద్యుత్ ఛార్జీలు పెంచకుండా సప్లయ్ చేస్తాం.

ఉ.11.30

తర్వాత అక్బరుద్దీన్ ఓవైసీ ఓల్డ్‌సిటీ గురించి అడిగారు. నేను ఇంతకు ముందే చెప్పాను. ఓల్డ్ సిటీలో కొన్ని చోట్ల ఓవర్‌లోడ్ అయి ట్రిప్ అవుతున్నది. కాబట్టి కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఇమ్లీబన్‌లో వెంటనే 220 కె.వి. సబ్ స్టేషన్ గాని, 132 గాని ఏర్పాటు చేయాలని మూడురోజుల క్రితం నాతో పాల్గొన్న సమావేశంలో అక్బరుద్దీన్ చెప్పారు. వెంటనే మా సి.ఎం.డి. గారికి ఆదేశాలివ్వడం జరిగింది. నేను పర్సనల్‌గా రెవ్యూ చేశాను. ప్రస్తుతం గణేష్ నవరాత్రులు, రంజాన్ మాసోత్సవాలు జరుగుతున్నాయి కాబట్టి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడమని ఆదేశాలిచ్చాము. అయితే నిన్న, మొన్న వర్షాలు పడినందు వల్ల అక్కడక్కడ ట్రిప్ అయి కరెంట్ సరఫరాకు ఇంటరప్షన్స్ ఏర్పడాయి. సాధ్యమైనంత వరకు ఓల్డ్‌సిటీలో గాని, న్యూ సిటీలో గాని, రాష్ట్రంలో గాని అందరికీ సక్రమంగా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని చెపుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఇంత సుదీర్ఘమైన చర్చ జరిగిన తర్వాత, దానికి సంబంధించి కొంత పూర్వాపరాల్లోకి కూడా పోవలసి వస్తుంది. అధ్యక్షా, దయచేసి గమనించండి. 1983 వ సంవత్సరం వరకు అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి 1956 నుండి 1983 వరకు ఒకే పార్టీ అంటే కాంగ్రెస్ అధికారంలో ఉన్న పరిస్థితి. 1983వ సంవత్సరం వరకు కూడా చూస్తే, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న చివరి రోజు వరకు చూసినా కూడా, అప్పుడు ఎలక్ట్రిసిటీ బోర్డు ఉండేది, అది రాష్ట్రంలో ప్రతి కరెంట్ అవసరాన్ని పూర్తిగా తీర్చి, కొన్ని సందర్భాల్లో అయిదారు ఇతర రాష్ట్రాలకు కూడా అదనంగా కరెంటును సరఫరా చేసిన ఘనత ఉండేది. అధ్యక్షా, ఎప్పుడైనా కూడా , ఇప్పటికిప్పుడు అనుకుంటే కరెంట్ జనరేట్ కాదు. థర్మల్ పవర్ కాని, కోల్ ద్వారా కాని వచ్చే కరెంట్ కాని, థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మించాలంటే, దానికి సంబంధించిన కాన్సెప్ట్ నుండి పూర్తిగా కరెంట్ వచ్చేసరికి ఎంత తక్కువ అనుకున్నా నాలుగైదు సంవత్సరాల లోపల అయితే కాదు. అట్లాగే హైడల్ పవర్ కూడా. గ్యాస్ అయితే తొందరగా రావడానికి అవకాశం ఉంటుంది. అది కూడా మూడు సంవత్సరాలైనా పడుతుంది. అధ్యక్షా, అటువంటి పరిస్థితుల్లో 1983 సంవత్సరం వరకు కంటిన్యూస్‌గా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది కాబట్టే, రాబోయే అయిదు సంవత్సరాలకు, పది సంవత్సరాలకు ఎంతెంత కరెంటు అవసరం ఉంటుంది అనే విషయాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ, అడ్వాన్స్‌గా ప్లాన్ రూపొందించుకుంటూ ఉండేది. ఏ ఒక్క రోజు కూడా కరెంట్ సమస్య లేకుండా , కొరత లేకుండా విద్యుత్‌కు

సంబంధించి అన్ని అవసారాల్నీ, పారిశ్రామిక అవసరాలు కానివ్వండి, గృహావసరాలు కానివ్వండి, వ్యవసాయానికి సంబంధించిన అవసరాలు కానివ్వండి, లేకపోతే కమర్షియల్ అవసరాలు కానివ్వండి ప్రతి అవసారానికి కావలసిన కరెంటుకు ఏ మాత్రం ఇబ్బంది లేకుండా కరెంటును ఉత్పత్తి చేయగల్గింది, ఇవ్వగల్గింది. తరువాత 1983వ సంవత్సరంలో రామారావుగారు అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ విధంగా విద్యుత్ రంగానికి సంబంధించి అడ్వాన్స్ ప్లానింగ్ చేయాలన్న ఆలోచన కొంత తగ్గిపోయింది. మళ్లీ రామారావుగారు 1994లో రెండోసారి అధికారంలోకి వచ్చినపుడు దీనికి సంబంధించి ప్లానింగ్ మరింత తగ్గింది. 1995వ సం.లో మన చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత, అంతవరకు కూడా జెన్‌కో ద్వారా ఎంతో కొంత కరెంట్‌ను ఉత్పత్తి చేసే విషయంలో ప్రభుత్వానికి ప్రాధాన్యతలు ఉండేవి . కాని చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత, అసలు ఈ గవర్నమెంట్ సంస్థలు అంటేనే పూర్తిగా ఆయనకు ఏవగింపు. ప్రభుత్వ రంగ సంస్థలు అంటే అంటే ఆయన దృష్టిలో ఎందుకూ కొరగానివి. అందులో పనిచేసే ఉద్యోగస్తులందరూ కూడా దోచుకుని తినడానికే ఉంటారు, వారికి ఏ మాత్రం efficiency ఉండదు, ఏ ఒక్క రోజు కూడా ఎఫీషియంట్‌గా పనిచేయాలనే ఆలోచన కూడా వాళ్లకు రాదు, కాబట్టి జెన్‌కో ద్వారా అసలు కరెంటు ఉత్పత్తి చేయవలసిన అవసరమే మీకు లేదని నిర్దేశించారు అధ్యక్షా. దయచేసి గమనించండి, వారు అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాల్లో జెన్‌కో ఒక్క మెగావాట్ విద్యుత్ అయినా అదనంగా ఉత్పత్తి చేయాలనే ఆలోచన కూడా చేయలేదు. అంతకు ముందు ఏదో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఒకటి రెండు పవర్ ప్రాజక్టులు తప్ప, కొత్త ప్రాజక్టులు ఏవీ చేపట్టలేదు. మేము మొదలుపెట్టిన ప్రాజక్టులే కొనసాగాయి. శ్రీశైలం హైడల్ మరియు కొత్తగూడెం సెకండ్ స్టేజ్ అవే కొనసాగాయి. వాటికి పునాదులు వేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే. ఆ రెండు తప్ప తెలుగుదేశం పార్టీ యొక్క సుదీర్ఘ తొమ్మిది సంవత్సరాల పాలనలో, తొమ్మిది సంవత్సరాలు అంటే it is not an ordinary thing.......

(ఈ దశలో సభ నుండి వాకౌట్ చేసి వెళ్లిపోయిన తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు తిరిగి సభలోకి ప్రవేశిస్తూ, దళితుల సమస్యల గురించి చర్చించాలంటూ నినాదాలిస్తూ, పోడియం దగ్గర అంతరాయం కల్గించసాగారు)

MADAM DEPUTY SPEAKER : Remaining Questions are deemed to have been answered. Postponed and Short Notice Questions are deemed to have been answered(అనుబంధము-1).

The House is adjourned for 10 minutes for Tea break.

(The House then adjourned at 11.38 am for 10 minutes for Tea break)

( విరామానంతరం సమావేశం తిరిగి 12 .08 లకు ప్రారంభమయింది )

( గౌరవ ఉపసభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు )

## సభా కార్యక్రమము

## (ప్రశ్న నెం.71, రాష్ట్రంలో విద్యుత్ కొరత గురించి )

( టిడిపి నుండి అంతరాయం )

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః ఒక క్వశ్చన్ మీద , విద్యుచ్ఛక్తి మీద మీరు నిరసన తెలిపి వెళ్లారు . ప్రభుత్వం మీద ఆరోపణలు చేసినపుడు ప్రభుత్వబాధ్యతగా రిప్లయి ఇవ్వాలి . మిగిలిన ప్రశ్నలు డీమ్డ్ టు బి ఆన్సర్డ్ అని చెప్పాను . ముఖ్యమైన ప్రశ్నలు అని మీరంటున్నారు, అందుకే మిమ్ములను సహకరించమని కోరాను . అసెంబ్లీకి ఎడ్మిట్ కాబడే ప్రశ్నలన్నీ కూడా ముఖ్యమైన ప్రశ్నలే . అన్నీ కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి వీలున్న సమస్యలే .

శ్రీ కడియం శ్రీహరి ః విమర్శలు, ప్రతివిమర్శలు తప్ప దళితుల సమస్యలు పట్టవా ?

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః విమర్శలు ఎవరు చేశారు ? ప్రతి విమర్శలు ఎవరు చేశారు ?

శ్రీ కడియం శ్రీహరి ః మీరు అనుమతి ఇవ్వాలి కదా మేడమ్

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః రెండున్నర గంటలు ఒక ప్రశ్నకు తీసుకున్నారు .

శ్రీ కడియం శ్రీహరి ః దళితుల సమస్యలు చర్చకు వస్తాయని, కావాలని ఒక ప్రశ్నకు రెండున్నర గంటలు లాగారు .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః ఎవరు లాగారు ప్రభుత్వమా , సభ్యులా లేక స్పీకరా ఎవరు లాగారు ?

శ్రీ కడియం శ్రీహరి ః దళితుల సమస్యలు చర్చకు రాకుండా ఉండాలని ఒక ప్రశ్నకు రెండున్నర గంటలు లాగారు . ఇది అన్యాయం మేడమ్, మీరే చెప్పండి .

మ.12.10

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

శ్రీ కె.శ్రీహరి ః ఇది చాలా అన్యాయం మేడమ్.

( తిరిగి అంతరాయం )

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః ముఖ్యమంత్రి గారు ఆన్సర్ చేసిన తరువాత నేను చెబుతాను.

( తిరిగి అంతరాయం )

మీరు రెచ్చగొట్టుకుంటూ సభా సమయం వృధా చేస్తున్నారు.

( తిరిగి అంతరాయం )

Rest of the questions are deemed to have been answered. Postponed Questions and Short Notice Questions are deemed to have been answered అని అనౌన్స్‌మెంట్ ఇచ్చేసాను.

( తెలుగుదేశం సభ్యులచే తిరిగి తీవ్ర అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, నేను ఇంతకు ముందు మాట్లాడుతూ, ఏ రకంగా తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా విద్యుత్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసారో చెప్పడం జరిగింది.

( తిరిగి అంతరాయం )

ఏ విధంగా జెన్‌కోను నిర్వీర్యం చేసారో చెప్పడం జరిగింది.

( తిరిగి అంతరాయం )

I am not yielding. ఏ విధంగా జెన్‌కోను, ఎలక్ట్రిసిటీ బోర్డును నిర్వీర్యం చేసి ఒక్క మెగావాట్ కూడా గవర్నమెంట్ సంస్థల ద్వారా ఉత్పత్తి చేసే ఆలోచన కూడ చేయించలేదు.

( తిరిగి అంతరాయం )

సరళీకృత ఆర్థిక విధానాలని, లిబరలైజేషన్ అని, ప్రపంచీకరణ అని రకరకాలైన పేర్లు పెట్టి, వీరి ఆలోచనలన్నీ కూడా కేవలం ప్రైవేటు సంస్థలకు పవర్ జనరేషన్‌ను కట్టబెట్టే ప్రయత్నం చేసారు. జెన్‌కో ద్వారా ఒక్క మెగావాట్ ఉత్పత్తి చేయడానికి కూడా కొత్త ప్రణాళికలను రూపొందించలేదు. వీరు ఎక్కడ వీలుంటే అక్కడ ప్రైవేటు సంస్థలను ఏర్పాటు చేసారు. షార్ట్ జెస్టేషన్ పవర్ ప్రాజక్ట్స్ అని .....

( తిరిగి తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

నాఫ్తాతో ....

( తిరిగి అంతరాయం )

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః మీకు అవసరం వుంటే రూల్స్ పాటిస్తారు, లేకపోతే లేదు.

( అంతరాయం )

10 క్వశ్చన్స్ ఇంపార్టెంట్ క్వశ్చన్సే. ఇందులో ఏదీ ఇంపార్టెంట్ కానిది లేదు.

శ్రీ కడియం శ్రీహరి ః మేడమ్, పాయింట్ ఆఫ్ ఆర్డర్. నేను సబ్జక్ట్‌లోకి వెళ్లను. అధ్యక్షా, మీరు ఇప్పుడు రెండోసారి చెయిర్‌లోకి వచ్చిన తరువాత *'అన్ని ప్రశ్నలూ కూడా సమాధానం చెప్పినట్లుగా'* అని మీరు ప్రకటించారు. అంటే టోటల్ క్వశ్చన్ అవర్ అయిపోయింది, జీరో అవర్ అయిపోయింది, ఎస్ఎన్‌క్యులు కూడా

అయిపోయాయి. అన్నీ అయిపోయిన తరువాత, క్వశ్చన్ అవర్ క్లోజ్ అయిన తరువాత, క్వశ్చన్ అవర్‌లో లేవనెత్తిన అంశాలపైన, వచ్చిన విషయాల మీద ఇప్పుడు జవాబు చెప్పడానికి అవకాశం వుందా ? This is my point of order

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : ముఖ్యమంత్రి గారు ఏ సబ్జక్ట్ మీదనైనా వివరణ ఇవ్వడానికి, ఎప్పుడైనా మాట్లాడడానికి అవకాశం వుంది.

శ్రీ కడియ శ్రీహరి : క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత క్వశ్చన్ అవర్‌లో లేవనెత్తిన అంశాల మీద సిఎం గారు మాట్లాడవచ్చా ? అది అయిపోయింది కదా.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : ముఖ్యమంత్రి గారు ఏ విషయం మీదనైనా ఎప్పుడైనా మాట్లాడవచ్చు.

శ్రీ కె. శ్రీహరి : అది కరెక్ట్ కాదు మేడమ్. మీరు రూల్ పొజిషన్ చూసి చెప్పండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : మేడమ్ స్పీకర్, మార్నింగ్ జరిగిన క్వశ్చన్‌కు సంబంధించే డిబేట్ జరగలేదు. క్వశ్చన్‌కు సంబంధం లేని ఆరోపణలు అనేకం జరిగాయి. చివరకు అది ఏ స్థితికి వెళ్లింది అంటే,

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ప్రభుత్వం మీద చాలా ఆరోపణలు జరిగాయి. అయితే శాసన సభ జరుగుతున్నపుడు కేవలం సభ్యులకు సంబంధించిందే కాదు, ఈ సభ్యులతోపాటు ప్రజలకు కూడా సమాచారం వెళ్లవలసిన అవసరం వుంది. మీరు ఆరోపణ చేసి, వాకౌట్ చేసి వెళ్లిపోతే, తిరిగి దానికి సమాధానం చెప్పుకోడానికి ఇటు వైపు నుంచి అవకాశం లేకపోతే, ఏమి జరుగుతోందో, ప్రభుత్వం ఏమి చేస్తుందనేది చెప్పాలి కదా. ఇది క్వశ్చన్‌కు సంబంధించింది కాదు, ఆరోపణలకు సంబంధించింది. అందుచేత ఇది ముగింపు అయిందని అనుకోవడానికి వీలు లేదని ప్రభుత్వ భావన.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు : మేడమ్, గౌరవ అధికార పక్ష నాయకులు, మంత్రుల అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. ఒక ప్రశ్న చాలా ముఖ్యమైన ప్రశ్న అయినప్పటికీ, దానికి 20, 30 నిమిషాలు కాకుండా గంట సేపు కావలసి వచ్చింది.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

వినండి, అటువంటిది రెండున్నర గంటలకు పైన చర్చ జరిగిన తరువాత, దానిపైన వాకౌట్ చేసారు, అయిపోయింది. డెప్యూటి స్పీకర్ గారు అధ్యక్ష స్థానం నుంచి ' *ఈ చర్చ ముగించబడింది, ప్రశ్నోత్తరాల సమయం అయిపోయిందని* ' ప్రకటించిన తరువాత, they are deemed to have been answered అని చెప్పిన తరువాత, అక్కడకు ఆ చాప్టర్ క్లోజ్ అవుతుంది. నేను టెక్నికల్‌గా చెబుతున్నాను. పొలిటికల్‌గా మీ ఇష్టం వచ్చినట్లుగా చేసుకోండి. టెక్నికల్‌గా, రూల్ పొజిషన్ ను చూడండి.

3 గంటల చర్చ తరువాత, the questions are deemed to have been answered and all the papers are deemed to have been laid on the table అన్న తరువాత మళ్లీ పాత చర్చకు

సంబంధించిన సమాధానాలు చెప్పవలసింది చాలా వుండవచ్చు, వారు చెప్పవచ్చు. వారి తరువాత ఈ పక్షం వారు కూడా ఆ చర్చలో భాగస్వాములు కావడానికి అధికారం వుంది, వారికి అవకాశం ఇచ్చే పరిస్థితి వుంది. ఆ విధంగా ఈ చర్చ పెడతామని అంటే మాకు అభ్యంతరం లేదు, ముఖ్యమంత్రి గారిని మాట్లాడనివ్వండి.

ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరువాత, వారు లేవనెత్తిన సమస్యల మీద ప్రతిపక్షానికి మాట్లాడడానికి అవకాశం ఇస్తానంటే స్పీకరు గారు ఇంతకు ముందు ఇచ్చిన రూలింగ్‌ను వెనుకకు తీసుకున్నట్లుగా వుంటుంది. అటువంటి పరిస్థితికి ఈ శాసన సభను నెట్టుతారా అని, ఇటువంటి సాంప్రదాయం వుందా అని అడుగుతున్నాను. చర్చించాలంటే మాకు అభ్యంతరం లేదు. దయచేసి మాట్లాడమనండి, మేము కూడా మాట్లాడతాము.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, పెద్దరికం ఎట్లా వుంటుందంటే, దానిని దృతరాష్ట్రునితో పోల్చవచ్చు. గొడవ చేసి, ఆరోపణలు చేసి ప్రతిపక్ష నాయకులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి, నిరసన తెలిపి బయటకు వెళ్లిపోయారు. ఒకసారి నిరసన అంటే మైకు ఇచ్చారు. మీరు ప్రొసీడింగ్స్ చూడండి.

( తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

జనార్ధన రెడ్డి గారితో మొదలుపెట్టి అందరు లీడర్స్‌కూ ఇచ్చారు. ఒకసారి నిరసన వారి డెప్యూటీ లీడర్ తెలిపి కూర్చున్న తరువాత అన్ని పక్షాలూ నిరసన తెలిపిన తరువాత మళ్లీ ప్రతిపక్ష నాయకుడు వచ్చి ఆయన 9 సంవత్సరాల కాలంలో చేసింది చెప్పి, తిట్టి వెళ్లిన తరువాత ప్రభుత్వం నుంచి సమాధానం చెబుతూ వుంటే వాకౌట్ చేసిన వారు లోపలకు వచ్చి పోడియం వద్ద గొడవ చేసారు. ఏ పద్ధతి ఇది రాజేశ్వర రావు గారూ ? మీరు చెప్పలేరా మీ వాళ్లకి ? ఇది దృతరాష్ట్ర న్యాయం కాదా ? పెద్దలు అయి వుండి ఏమి చెబుతారండీ .
మ.12.20

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుః డెప్యూటీ స్పీకర్‌గారు all the questions are deemed to have been answered అని చెప్పి క్లోజ్ చేశారు. అందుకే వారు చర్చించదలచుకుంటే మాదే దృతరాష్ట్రుడి న్యాయమయితే దుర్యోధనుడి పరిపాలన సాగించమనండి.

( అంతరాయం )

డా. కె. రోశయ్యః పెద్దలు రాజేశ్వరరావుగారంటే గౌరవం. వారికి ఉన్న అపారమైన అనుభవంతో వారు మాట్లాడారు. కన్నా లక్ష్మీనారాయణగారు మాట్లాడుతూ, దృతరాష్ట్రుడిలా వ్యవహరిస్తున్నారని అంటే కానివ్వండి మీది కౌరవ రాజ్యమని వారు అన్నారు. దృతరాష్ట్రుడు కౌరవులతో ఉన్నాడు. దృతరాష్ట్రుడు వేరే లేరు. ఆ విషయం వదిలిపెట్టమనండి. రాజేశ్వరరావుగారికి తమ ద్వారా తెలియచేసేదేమంటే, మిగతా విషయాల జోలికి వెళ్లను. డెప్యూటీ స్పీకర్‌గారు all the questions are deemed to have been answered and all the papers are deemed to have been placed laid on table అని రూలింగ్ ఇచ్చారు. ఇచ్చిన తరువాత శ్రీహరిగారు మిగిలిన గౌరవ మిత్రులు లేచి మా క్వశ్చన్ నెంః3 ఏమయింది, అది రాకుండా కుట్ర పన్నుతున్నారని , అది రాకుండా చేశారని అన్నప్పుడు వారు ఏమి చేయాలి? వారికి చెప్పాలి. చెబితే వారి మాట వినలేదా?

( శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుగారి ప్రక్కన కూర్చున్న సభ్యులు శ్రీ కె. శ్రీహరి విన్నాము, విన్నాముఅని అనసాగారు )

సరే, ఓ.కె. చాలా సంతోషం. కనీసం పెద్దలు రాజేశ్వరరావుగారి మాట శ్రీహరిగారు విన్నారు. నాకు శ్రీహరిగారు అంటే గౌరవం. సంతోషం, నాకు ఏ అభ్యంతరం లేదు. సభా నాయకుడిగా రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉంటూ తాను ఇంటర్‌వీన్‌అయి మాట్లాడాలనుకున్నప్పుడు అలా మాట్లాడడం సభలో సాంప్రదాయం ఔనా, కాదా, కొత్తగా వచ్చిందా? తరువాత సీక్వెన్స్‌ని చూడమంటున్నాను. ఇందాక చంద్రబాబునాయుడుగారు మిగిలిన వారుమాట్లాడిన తరువాత ఆ మాటల్లో ఎన్నెన్నో విషయాలు ప్రస్తావన చేసిన తరువాత ప్రభుత్వఫరంగా వారికి జవాబు చెప్పవలసిన బాధ్యత ఉంది. అదే మరొకరయితే, అంటే ఎవరయినా చిన్నవారు చెబితే సరిపోతుంది. పెద్దలు మాజీ ముఖ్యమంత్రి కాబట్టి వారికి సమాధానం చెప్పాలంటే ముఖ్యమంత్రిగారే సముచితంగా ఉంటారనే ప్రయత్నం చేస్తూ ఉంటే ప్రశ్నోత్తరాల సమయం ముగించకుండానే వాకౌట్ చేసిన తరువాత అదే ప్రశ్న ఉన్నప్పుడే మరల వచ్చి పోడియం వద్దకు చేరుకోవడం గౌరవప్రదంగా ఉంటుందాఅని అడుగుతున్నాను. వాకౌట్ చేస్తే, ఆ ప్రశ్న అయిన తరువాత రావచ్చు. దాని మీద చర్చ జరుగుతున్నప్పుడు వచ్చి మధ్యలో అడ్డుకోవడానికి ప్రయత్నం చేయరాదు. అసలు సభలో సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకుంటున్నాము? ఇక మూడవ విషయం శ్రీహరిగారు చెప్పారు. మూడవ ప్రశ్న రాలేదని అన్నారు. నిన్న రెండవ ప్రశ్నతో అయింది. ఈ రోజు 1వ ప్రశ్నతో అయింది. క్వశ్చన్ అవర్‌కే పరిమితమయి ఉంటే కార్యక్రమాన్ని సక్రమంగా జరుపుకోవచ్చు.

( సభ్యులు శ్రీ కె. శ్రీహరిగారు మీవాళ్లే మాట్లాడారు, మీవాళ్లే మాట్లాడారని అనసాగారు)

తమ ద్వారా శ్రీహరిగారికి తెలియచేసేదేమంటే, ఇలా (రెండు చేతులు చూపిస్తూ) రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు అవుతాయి. వారు మొదలు పెడితే ఇటువైపు కూడా ప్రతిస్పందన వస్తుంది. లేకుంటే ప్రభుత్వ పక్షంగా త్వరగా నిబంధనలకు వ్యతిరేకంగా మేము ఎప్పుడూ మొదలు పెట్టము. వారు మొదలు పెట్టిన తరువాత తప్పనిసరి పరిస్థితులలో మేము జవాబు చెప్పవలసిన అవసరం ఉంది. సుదీర్ఘంగా మాట్లాడితే అంత దీర్ఘంగా కాకపోయినా, కొంచెం తగ్గించి అయినా మాట్లాడవచ్చు. ఈ రోజు కూడా కావాలంటే, రూలింగ్ పార్టీగా మేము ఎంత సమయం తీసుకున్నామో, వారు ఎంత సమయం తీసుకున్నారో చూడమంటున్నాను. వారికి అజెండా నిన్న వచ్చింది. మరి ఒకటవ ప్రశ్నని ఎందుకు సాగదీసారు?

శ్రీ కడియం శ్రీహరిః ఎవరు సాగదీసారు?

( అంతరాయం )

SRI AKBARUDDIN OWAISI: I am on point of order Madam. I am on point of order Madam

శ్రీ జి. కిషన్‌రెడ్డిః మేడమ్ నేను సభలో ఉండాలా వద్దా?

మేడం డెప్యూటీ స్పీకర్ః అదే ప్రశ్న మీద ముఖ్యమంత్రిగారు ఎప్పుడయినా చెప్పవచ్చు.

శ్రీ జి. కిషన్‌రెడ్డిః సిపిఐ., సిపియం., టిఆర్‌ఎస్., వారంతా బయట ఉన్నారు. నేను కూడా ఉండాలా, పోవాలా? అదే ప్రశ్న మీద చర్చ జరుగుతుందని వారు బయటకు వెళ్లారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, నేను ఈ రోజు మనవిచేసేదేమంటే.....

( అంతరాయం )

SRI AKBARUDDIN OWAISI: My only clarification through your Chair is that, I am sorry, I am just asking you that before having 10 Minutes Tea Break, you have spelt out that all the questions are deemed to have been answered and all the papers are deemed to have been laid. That means, the Question hour is finished. Now, we have to go for another agenda. We cannot go back. I am not questioning the authority of the Chair. You have every right, but technically, according to the books what we have read and the general practice what has been adopted in this House from years by the Senior Members is, when the questions are deemed to have been answered, let the question hour close. Few Members are sitting out. The Communist Party and the T.R.S. Party Members are out. Are we still in that question your. The moment question hour is closed, you have to go for another agenda.

మేడం డెప్యూటీ స్పీకర్‌ః వారిని బయట ఎవరు కూర్చోమన్నారు? బెల్ కొట్టినప్పుడు సభ్యులందరూ సభలోకి రావాలికదా. క్వశ్చన్ అవర్ పూర్తయింది. ఇప్పుడు క్వశ్చన్ అవర్ మీద రిప్లై ఇస్తున్నారు.

SRI AKBARUDDIN OWAISI: If it is not question hour reply, no problem. The Hon'ble Leader of the House can go ahead. If it is a reply on question hour, that is wrong and it is a bad precedent for the House.

శ్రీ కె. రోశయ్యః అక్బర్‌గారి అభ్యంతరంతో ఏకీభవిస్తున్నాను. The question hour is over. All the questions are deemed to have been answered. So, there is no question of going back to the question hour అని అన్నారు. The Chief Minister wants to make some statement not connected with the question hour. He has got every right. The permission was given by the Chair. He is making the statement, that's all

( అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఏ.పి. జెన్కో, ఎలక్ట్రిసిటి బోర్డ్‌ని, పూర్తిగా నిర్వీర్యం చేసి చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 9 సంవత్సరాలు.......

( అంతరాయం )

మేడం డెప్యూటీ స్పీకర్‌ః అప్పటికప్పుడే చెప్పవచ్చు. స్టేట్‌మెంట్‌కాపీ కాదు.

( కొందరు గౌరవ ప్రతిపక్ష సభ్యులు, ఫ్లోర్ లీడర్స్ స్టేట్‌మెంట్ కాపీ కావాలని అనసాగారు )

SRI AKBARUDDIN OWAISI: Statement copy should be circulated to all the Members.

( అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః స్టేట్‌మెంట్ ఏ విధంగా అయినా ఉండవచ్చు స్వామీ, ఓరల్ ఆర్ రిటన్. ఓరల్‌గా కూడా ఉండవచ్చు.

మేడం డెప్యూటీ స్పీకర్ః ఏదయినా ఇవ్వవచ్చు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ఓరల్ స్టేట్‌మెంట్ చేయకూడదా? చూసి చదివితే స్టేట్‌మెంట్ అవుతుంది, లేకుంటే కాదా? అదేమీ లేదు. స్టేట్‌మెంట్ ఓరల్‌గా కూడా ఇవ్వవచ్చు.

మేడం డెప్యూటీ స్పీకర్ః ముఖ్యమంత్రిగారు ఓరల్ వివరణ ఇస్తున్నారు. రిటన్ కాపీ ఎలా వస్తుంది?

(శ్రీ కె. సుబ్బారాయుడు స్టేట్‌మెంట్ కాపీ కావాలని అనసాగారు )

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః సుబ్బారాయుడుగారికి ఇది ఓరల్ స్టేట్‌మెంట్‌అని చెబుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: It is wrong

మేడం డెప్యూటీ స్పీకర్ః ముఖ్యమంత్రిగారు దేని మీద అయినా, ఎప్పుడయినా వివరణ ఇవ్వవచ్చు.

SRI AKBARUDDIN OWAISI: The Hon’ble Finance Minister said, it is not connected to question Hour. It is very sad state of affair. It is better to go out then.

**మ. 12.30**

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, మీ అనుమతితో I am making a statement.

డా.ఎన్.జనార్ధన రెడ్డిః మేడమ్, పాయింటాఫ్ ఆర్డర్...... స్టేట్‌మెంట్ కాపీస్ మాకివ్వలేదు.

మేడమ్‌డెప్యూటీ స్పీకర్ః ఓరల్ స్టేట్‌మెంట్ అని చెబుతున్నారు. దానిని పూర్తి చేయనివ్వండి.

SRI AKBARUDDIN OWAISI: This is very sad. This is not right. Where is the House going, madam? The Hon'ble Minister says that it is not related to the question hour but the statement relates to the question hour's question.

(Interruptions)

It is not a healthy sign. It is very wrong, madam.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, I am going to make statement on the power policy of the Government.

(Interruptions)

A statement can be oral or in writing. This is an oral statement being made by the Government on the power policy.

(తెలుగుదేశం సభ్యుల అంతరాయం వల్ల ముఖ్యమంత్రి గారు కూర్చున్నారు. )

SRI AKBARUDDIN OWAISI: I am on a point of order, madam.

మేడమ్ డెప్యూటీ స్పీకర్‌: వాటీజ్ యువర్ పాయింటాఫ్ఆర్డర్ చెప్పండి?

SRI AKBARUDDIN OWAISI: All of us should be given a chance to get clarification on the statement.

If there is any policy statement that should have been made before the protest. But after registering the protest the policy statement has been given. No statement was given during the question hour. It should have been announced before the protest. It is very wrong.

(Interruptions)

Madam, the Minister for Legislative Affairs told that the Leader of the House is going to make a statement, which is not connected in any way to the question hour. Then the Hon'ble Chief Minister got up and started making statement. It was again a statement connected to the first question of the question hour. When we have raised our objection over it, the Hon'ble Chief Minister rose up and said that he is making a statement on the power situation of the state.

The Leader of the House has got full rights to make any statement. But the question arises when on some question all the parties lodged their protest, why don't the Leader of the House then made a policy statement on the power situation in the state i.e., well before protest by the political parties?

Where is this House going on? It is not a right precedent. Let us not make new precedents in this House, which is not healthy for the House. When the issue is closed, it should be deemed to be closed. Why do you want to continue the same issue? I humbly request the Chair to come to the rescue of the House.

SRI N. KIRANKUMAR REDDY: Madam, my dear friend is quoting some rules. It is very nice. Once they have made so many allegations against the Government, the Chief Minister has every right to reply to all the allegations. After making the allegations, all the parties staged walk out. When they were coming in, he should have objected to it stating that the subject was not over. Once the doubts have been raised about the policy of Government, the Speaker has said that the subject is closed. It is the duty of the Government to tell and clarify to the people. We cannot leave confusion in the minds of the people. So to clarify the subjects the Chief Minister has said that he is making a policy statement on that. When he was allowed to make statement, when he was speaking on that then this problem should not have arisen.

ఇప్పుడు సాంప్రదాయాలకు వ్యతిరేకంగా వాకౌట్ చేసి ...... ఇది మొదటిసారి కాదు. రెండవ సారో, మూడవ సారో ప్రభుత్వం నుంచి రిప్లై రాకముందే మళ్లీ హౌస్‌లోకి వస్తే ఏ విధంగా సమర్ధిస్తారు? అప్పుడున్న స్పీకర్ గారు రూలింగ్ ఇవ్వటం జరిగింది. ప్రభుత్వంపైన అలిగేషన్స్ చేసినప్పుడు కచ్చితంగా ప్రభుత్వానికి దానిపై సమాధానం చెప్పే హక్కుందని రూలింగ్స్ వున్నాయి. వాటినేమీ పట్టించుకోకుండా వారిష్టమొచ్చినట్లు ప్రవర్తిసే ఇది మంచి పద్ధతా? 317లో కూడా వుంది. కనుక ఇప్పుడు ముఖ్యమంత్రి గారు చేయబోయే ప్రకటనను పూర్తి చేయనివ్వాలి మేడమ్ .

శ్రీ కె.రోశయ్య: అమ్మా, కౌల్ అండ్ షక్దర్ పుస్తకంలో 408 వపేజిలోని ఫస్ట్ పేరగ్రాఫ్‌లో

" The Minister has a right to make a policy statement at any time. When in urgent cases, a Minister proposes to make a statement extempore, the requirement of supply of the advance copy of the statement is not insisted upon but he has to inform the Speaker in advance of the reasons for making the statement at short notice in writing or by meeting the Speaker personally. "

అమ్మా, నేను హౌస్ రీ అసెంబుల్‌కాకముందే తమరిని కలిసి రీఅసెంబుల్అయిన తరువాత సభానాయకునిగా ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ చేస్తారని చెప్పాను.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః అవును చెప్పారు.

శ్రీ కె.రోశయ్యః సభలో చేసే స్టేట్‌మెంట్ ఎక్స్‌టెంపోర్‌గానూ వుండవచ్చు. రిటన్‌గానూ వుండవచ్చు. రిటన్‌గానే వుండాలని చెప్పటానికి వీలు లేదని మనకి సాంప్రదాయాలు స్పష్టంగా కౌల్‌అండ్ షక్దర్ పుస్తకంలో వుంది కాబట్టి ముఖ్యమంత్రి గారి ప్రకటన రిటన్‌గానే వుండాలని చెప్పటానికి అవకాశమే లేదు. కాబట్టి స్టేట్‌మెంట్ కాపీలు ఇవ్వాలని కోరటం ప్రధానం కాదని చెప్పటం జరిగింది. దానిలోని స్పిరిట్‌ను దయచేసి చూడండి. సభా నాయకుడే కాదు. ఎవరైనా మంత్రి కూడా అవసరాన్నిబట్టి స్టేట్‌మెంట్ చేయవచ్చు. అందువల్ల నిబంధనలకనుగుణంగా సభా నాయకుడు, ముఖ్యమంత్రి అయిన డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు స్టేట్‌మెంట్ చేయటానికి సభ అనుమతించవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

(తెలుగుదేశం గౌరవ సభ్యులు శ్రీ చెంగల వెంకట్రావ్‌చే అంతరాయం )

మ.12.40

శ్రీ వై. రామకృష్ణుడు ః అధ్యక్షా, ఈ విషయం చూస్తుంటే, ప్రభుత్వం టోటల్ కన్‌ఫ్యూజన్‌లో వున్నట్లుంది. ఎందుకంటే మీరు సభను వాయిదా వేసేటపుడు చాలా కేటగారికల్‌గా చెప్పారు, all Question are deemed to have been answered అని చెప్పారు. మళ్లీ వచ్చిన తర్వాత కూడా రిపీట్ చేశారు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః రోశయ్యగారు నా దగ్గరకు వచ్చి ముఖ్యమంత్రిగారు ఓరల్ స్టేటుమెంటు ఇస్తారని చెప్పారు. మళ్లీ వచ్చిన తర్వాత రిపీట్ చేశానంటే క్వశ్చన్ అవర్ అయిపోందని చెప్పాను గానీ ముఖ్యమంత్రిగారి స్టేటుమెంటు అయిపోందని చెప్పలేదు కదా. According to Rules, ఏ టైములోనైనా మినిస్టర్ గానీ ముఖ్యమంత్రిగానీ ఓరల్ స్టేటుమెంటు చేయవచ్చు నోటీసు లేకుండా అని వుంది. మన రూల్స్ కూడా దాన్ని యాక్సెప్ట్ చేస్తున్నాయి. దీంట్లో మీరు చెప్పడానికి ఏముంది?

శ్రీ వై. రామకృష్ణుడు ః మీరు నాకు చెప్పడానికి అవకాశం ఇచ్చారు, నన్ను చెప్పనీయండి మేడమ్. గవర్నమెంటు ఎందుకు కన్‌ఫ్యూజన్‌లో వుందంటే, మీరు all Questions are deemed to have been answered అని అన్నారు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః క్వశ్చన్ అవర్ అయిపోయిందని మాత్రమే చెప్పాను.

శ్రీ వై. రామకృష్ణుడు ః క్వశ్చన్ అవర్ నుంచే వచ్చింది ఈ గొడవంతా . క్వశ్చన్ అవర్ అయిపోయిందని చెప్పారు. అది ఒక పార్ట్ . తర్వాత ముఖ్యమంత్రిగారు లేచి తాను మాట్లాడతానని అన్నారు. మేము దానికి అభ్యంతరం వ్యక్తం చేశాం . తర్వాత రెవెన్యూ మినిష్టర్ ధర్మాన ప్రసాదరావుగారు లేచి, ప్రతిపక్షనాయకులు అలిగేషన్స్ పెట్టి బయటకు పోయారు కాబట్టి మేము కౌంటర్ అలిగేషన్స్ పెట్టడానికి మాకు అవకాశం వుంది, అందుచేత ముఖ్యమంత్రిగారికి మాట్లాడడానికి సమయం కావాలని చెప్పారు. మళ్లీ ఇప్పుడు

రోశయ్యగారు లేచి, ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు ఇస్తారని అంటున్నారు. ఇద్దరిలో ఏది నిజమో తెలియడం లేదు. ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు ఇవ్వడమా లేక కౌంటర్ అలిగేషన్స్ పెట్టడమా, ఏది నిజమో క్లారిటీ లేదు. వారికి కన్ఫ్యూజన్ వుంది. రోశయ్యగారు లేచి స్టేటుమెంటుకు సంబంధించి కౌల్ అండ్ షక్థర్ బుక్ లో పేజి నెం .408 , subject to correction, చదివారు, ఎప్పుడైనా గవర్నమెంటు స్టేటుమెంటు ఇవ్వాలంటే ఇవ్వవచ్చు, తప్పేమి లేదు, for that there is no objection from our side. Oral గా ఇవ్వవచ్చు, ఎక్స్‌టెంపోర్‌గా ఇవ్వవచ్చు, రిటెన్‌గా ఇవ్వవచ్చు, but condition is there, అడ్వాన్స్‌గా నోటీసు స్పీకర్‌గారికి ఇవ్వాలి. ఎందుకంటే ఏ సబ్జెక్టు మీద గవర్నమెంటు స్టేటుమెంటు ఇస్తున్నదో తెలవాలి . కానీ ఇక్కడ మీకు నోటీసు ఇవ్వలేదు. మీకు నోటీసు ఇచ్చి వుంటే, …..

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : రోశయ్యగారు పర్సనల్‌గా నాదగ్గరకు వచ్చి, ముఖ్యమంత్రిగారు ఓరల్ స్టేటుమెంటు ఇస్తారని చెప్పారు.

శ్రీ వై. రామకృష్ణుడు : మీకు అడ్వాన్స్‌గా నోటీసు ఇచ్చి వుంటే, రెవెన్యూ మినిష్టర్‌గారు లేచి కౌంటర్ అలిగేషన్స్ పెడతామని చెప్పనవసరం లేదు. ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు చేస్తారని మీరే డెరెక్ట్‌గా చెప్పి వుండాలి. కానీ మీరు అలా చెప్పలేదు. ఆ క్వశ్చన్‌కు సంబంధించి కౌంటర్ అలిగేషన్స్ పెడతారని మాత్రమే మంత్రిగారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు కూడా చెప్పలేదు. స్టేటుమెంటు కాదు, కౌంటర్ అలిగేషన్స్ పెడతారని ముందు అన్నారు, తర్వాత స్టేటుమెంటన్నారు. స్టేటుమెంటు ఇవ్వడానికి ముందుగా వాళ్లు మీకు నోటీసు ఇవ్వలేదు. ముందుగా నోటీసు ఇవ్వకుండా స్టేటుమెంటు ఎలా చేస్తారో తెలియదు . That is why, I am saying that the Government is in utter confusion. ఏదో విధంగా కార్యక్రమాన్ని సరిజేసుకుని పోదామనే ప్రయత్నం చేస్తున్నారు. మేము అడిగినటువంటి దానికి సమాధానం క్లియర్‌గా చెప్పలేదు. చెప్పకపోయినా deemed to have been answered అని అన్నారు. సరే, మిమ్ములను గౌరవించి మేము కూర్చుంటునానం, మరి అధికార పక్షం ఎందుకు గౌరవించడం లేదు? యస్ .సి. సబ్‌ప్లాన్ విషయం వుంది, రైతుల విద్యుత్ విషయం వుంది. ఆ టైములో చెప్పమనండి . స్టేటుమెంటు ఇవ్వాలనుకుంటే రేపు నోటీసు ఇచ్చి స్టేటుమెంటు చేయమనండి. వాళ్లు ఏదైనా చెప్పాలనుకుంటే, రైతుల విద్యుత్ అంశం వుంది, అందులో చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, రామకృష్ణుడుగారు బి.ఎ., బి.యల్. చదువుకున్నారు, స్పీకర్‌గా కూడా పని చేశారు. నేను అంత అనుభవం గల వాణ్ణి కాదు. కానీ ఒకటికి నాలుగుసార్లు చదువుకున్న వారిని తెలుసుకుని మాట్లాడతాను. A Minister has a right to make a policy statement at any time, when in urgent cases, a Minister proposes to make a statement extempore. The requirement of supply of advance copy of the statement is not insisted upon. But he has to inform the Speaker in advance of the reasons for making the statement. This, I have fulfilled. స్పీకర్‌గారి ఆబ్సెన్స్‌లో ఛైర్‌లో వున్న డెప్యూటీ స్పీకర్‌గారిని నేను ఛేంబర్‌లో కలిసి చెప్పాను. It is only to inform….. రామకృష్ణుడుగారు చదవండి. ఏ కారణాలతో ఏ స్టేటుమెంటో ఇస్తున్నారో రిటెన్‌గా ఇవ్వాలని మీరు చెప్పారే, అది కరెక్ట్ కాదు. మేము కన్ఫ్యూజన్‌లో లేము, మీరు కన్ఫ్యూజన్‌లో పడుతున్నారు. మీకేమవుతోందంటే, మీపార్టీలో ఒక్కొడొక్కడే వెళ్లిపోతున్నాడు, ఎవరితో కలవాలో తెలియడం లేదు. ఎటు పోవాలో తెలియడం లేదు, కన్ఫ్యూజన్‌లో, క్రాస్‌రోడ్స్‌లో వుంది మీరు, మేము కాదు.

శ్రీ వై. రామకృష్ణుడు ః ఈ కన్ఫ్యూజన్ రోశయ్యగారికి, వాళ్లకు ఎందుకు వస్తోందంటే, 2009 ఎలక్షన్స్ దగ్గరపడుతున్నాయి. అందరూ వెళ్లిపోయే పరిస్థితుల్లో వున్నారు, మొత్తం కాంగ్రెస్ సీట్లు ఖాళీ అయ్యే పరిస్థితి వుంది. అందుచేత వారికి కన్ఫ్యూజన్ వస్తోంది. మాకు ఏవిధమైన కన్ఫ్యూజన్ లేదు. కౌల్ అండ్ షక్థర్ బుక్‌లో 104 వ పేజీ చదివారు రోశయ్యగారు. అందులో ఏముందండీ? అడ్వాన్స్ నోటీసు ఇవ్వాలని వుంది. ఆ నోటీసు ఎందుకు ఇవ్వలేదు. అందుకే కోట్ చేశాను. రెవెన్యూ మినిష్టర్‌గారు చెప్పిందేమిటి? చీఫ్ మినిష్టర్‌గారు ఎందుకు లేచారు? అందులో వారు మొత్తం కన్ఫ్యూజన్‌లో వున్నారని చెప్పాను. ఏమి చెప్పారో రెవెన్యూ మినిష్టర్‌గారిని అడగండి. ఏదైతే ప్రతిపక్షనాయకుడు అలిగేషన్స్ పెట్టి బయటకు పోయారో, ఆ అలిగేషన్స్‌కు మేము కౌంటర్ అలిగేషన్స్ చేస్తామన్నారు రెవెన్యూ మినిష్టర్‌గారు. ఆ అలిగేషన్స్‌కు మా ముఖ్యమంత్రిగారు కౌంటర్ అలిగేషన్స్ చేస్తారని, దానికి సమాధానం చెబుతారన్నారు. He never spelt about the Statement. ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు చేస్తారని రెవెన్యూ మినిష్టర్‌గారు ఎక్కడా చెప్పలేదు. స్టేటుమెంటు ఓరల్‌గా ఇవ్వవచ్చు, రిటెన్‌గా ఇవ్వవచ్చు, , అయితే అడ్వాన్స్ నోటీసు, అడ్వాన్స్ ఇన్ఫర్మేషన్ స్పీకర్‌గారికి ఇవ్వాలి. ఒకవేళ మీకు ఇచ్చివుంటే, మీరు ఛైర్‌లోకి రాగానే మాకు చెప్పాలి. గవర్నమెంటు తరపున స్టేటుమెంట్ ఇస్తారని చెప్పాలి. అది మాకు చెప్పలేదు. ఈ కన్ఫ్యూజన్ వచ్చిన తర్వాత, రోశయ్యగారు లేచి మరింత కన్ఫ్యూజన్ చేయడానికి ఈ స్టేటుమెంటు ఇస్తారని చెప్పారు. స్టేటుమెంటు కాదు. Let there be no confusion. ఎప్పుడైతే మీరు deemed to have been answered అని అన్నారో దాంతోటే ముగించండి. యస్.సి. సబ్‌ప్లాన్ వుంది, దాన్ని టేకప్ చేయండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః గౌరవ సభ్యులు రామకృష్ణుడుగారు నేను అనని మాటలు చెబుతున్నారు. చంద్రబాబు నాయుడుగారు కొంత కన్ఫ్యూజన్ క్రియేట్ చేశారు. కొన్ని ఆరోపణలు చేశారు. ప్రభుత్వం తాలూకు విధానమేమిటో చెప్పవలసిన అవసరం వుంది, ఒక పాలసీ రూపేణా వస్తున్నాం . ఆ పాలసీని ఓరల్ స్టేటుమెంటు రూపంలో చేస్తున్నాం . మాట్లాడితే కన్ఫ్యూజన్, కన్ఫ్యూజన్ అంటున్నారు, మీమధ్యే కన్ఫ్యూజన్ వుంది, అందుకే కన్ఫ్యూజన్ అనే మాట నడుస్తోంది. ఈరోజు మీ పార్టీలో ఎవరెవరో పారిపోతున్నారు, ఎవరెవరో గోడలు దూకేస్తున్నారు, దాన్ని తట్టుకోలేక డిఫెండ్ చేసుకోలేని పరిస్థితుల్లో మీరు వున్నారు. మాకేంటి, స్పష్టంగా మాకు కార్యక్రమం వుంది, ఒక విధానం వుంది . మాకెటువంటి కన్ఫ్యూజన్ లేదు. దేనికి మాకు కన్ఫ్యూజన్? స్టేటుమెంటు ఇస్తున్నపుడు మీరు నిజంగా ఆహ్వానించండి, క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇవ్వమని అడగండి. ఒక పాలసీ స్టేటుమెంటు చేస్తున్నపుడు, నిజంగా దీని మీద చర్చ కావాలంటే, మరింత క్లారిటీ కావాలనుకున్న వాళ్లను అడగమనండి , అంతేగానీ చర్చే వద్దంటూ, ప్రజలకు వాస్తవాలు తెలియకుండా అడ్డుపడుతున్నట్లుంది మీరు. వాస్తవాలు ప్రజలకు తెలియకుండా అడ్డుపడుతున్నారే తప్ప, నిజానికి మీరు దీన్ని ఆహ్వానించాలి కదా ! టెక్నికాలిటీస్‌కు పోయి అడ్డుపడడానికే ప్రయత్నం చేస్తున్నారు తప్ప, యస్, ఈ స్టేటుమెంట్ చేయండి, మాకు క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇవ్వాలని అడగాలే తప్ప తప్పించుకోవడానికి ప్రయత్నం చేయకండి. దీంట్లోనే కనిపిస్తోంది మీకు ఎంత కన్ఫ్యూజన్ వుందో . కన్ఫ్యూజన్ అన్నది మాకు వర్తించేది కాదు. మీ మధ్య నడుస్తున్నది కన్ఫ్యూజన్. ఆ కన్ఫ్యూజన్‌ను క్లారిఫై చేసుకోండి.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః నేరుగా, పర్సనల్‌గా మినిష్టర్‌గారు నాదగ్గరకు వచ్చి, సియం గారు స్టేటుమెంటు ఇస్తారని చెప్పారు. నేను పర్మిషన్ ఇచ్చాను. నేను డెసిషన్ తీసుకున్నాను . ఇప్పుడు సియం గారు ఓరల్ స్టేట్‌మెంటు ఇస్తారు.

మ 12.50

డా.వై.యస్. రాజశేఖర రెడ్డి ః ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలి, ప్రభుత్వ రంగ సంస్థలను లాభదాయకంగా చేయాలి. ప్రభుత్వానికి సంబంధించి జెన్‌కో యొక్క .......

( మా అభిప్రాయం తీసుకోమని అంటూ ప్రతిపక్ష పార్టీలకు చెందిన శాసన సభ్యులు సభకు అంతరాయం కలుగజేశారు )

మేడం డిప్యూటీ స్పీకర్ ః కంపల్సరీగా తీసుకోవాలని ఎక్కడ వుందండీ? నేను డెసిషన్ తీసుకున్నాను. సియం గారు మాట్లాడతారు.

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య ః మా అభిప్రాయం మీరు వినాలి, మా అభిప్రాయం వద్దా చెప్పండి?

మేడం డిప్యూటీ స్పీకర్ ః చెప్పండి

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, సభా నాయకుడి స్టేట్‌మెంట్‌ను మేమెవరం వద్దనము, నిరాకరించలేదు ఎవరం కూడా. ఇక్కడ వున్నటువంటి అంశం ఏమంటే మీరే చెప్పారు. రోశయ్య గారు, రామకృష్ణుడు గారు దాని లోని వాస్తవాలను క్లియరప్ చేశారు. రోశయ్య గారు చాలా అనుభవజ్ఞుడు. When the matter is urgent - ప్రజా అవసరం వెంటనే వుంటే తప్పు ఏముంది అందులో. ఏదో బయట జరిగిపోద్ది. ఇప్పుడు ప్రధానమైన అంశం ఏమంటే ఇక్కడ చాలా అంశాలు వున్నాయి. తమరు అనుమతిస్తే విద్యుత్‌కు సంబంధించి మేము 15 నిమిషాలు మాట్లాడాము. మొత్తానికి మొత్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలలో ఇదొక ప్రధానమైన సమస్య. మంత్రిగారు చెప్పిన తరువాత, ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ చదివారు. మొత్తం పాలసీలు పెట్టించి వారిని మంచి పేరు తెచ్చుకోమని చెప్పండి. మేము ఏదీ వద్దని అనడం లేదు. సభా నాయకుడు మాట్లాడడం సరైంది కాదని అనడానికి మేము ఎప్పుడూ సిద్ధముగా లేము. మనం మధ్యలో వున్నాము కనుక వరదలకు సంబంధించినది అయిపోగానే మళ్లీ రైతులకు సంబంధించి, విద్యుత్‌కు సంబంధించింది వుంది కదా. దానిలో స్టేట్‌మెంట్ చెప్పమనండి. అది లేకుండా మేము వాకౌట్ చేసి మధ్యలో వచ్చామని అనుకుంటున్నారు. అప్పటికే రోశయ్య గారు చెప్పి వుంటే మేము బయటకు వెళ్లివుండే వాళ్లము. మనకు వున్న సాంప్రదాయం కొత్తది రాకుండా చూడమనండి. ముఖ్యమంత్రి గారిని వన్ అవర్ వర్కింగ్ లంచ్ పెట్టమని చెప్పండి. ఈ స్టేట్‌మెంట్ అగ్రికల్చర్‌కి సంబంధించినటువంటి ప్రధానమైనటువంటి అంశం. విద్యుత్ దానిపై వారు అధికారంలోకి వచ్చారు. అదే అంశాన్ని చెప్పమనండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి ః మేడం, ఇక్కడ రూల్స్, రెగ్యులేషన్స్, చట్టాలు అన్నీ వున్నాయి. ఇక్కడ నిష్ణాతులు వున్నారు. తెలిసిన వాళ్లు వున్నారు. సమస్య ఏమంటే మీరు 'deemed to have been answered' అన్నారు. ముఖ్యమంత్రి గారు ఎప్పుడైనా స్టేట్‌మెంట్ ఇవ్వొచ్చు.

మేడం డిప్యూటీ స్పీకర్ ః క్వొశ్చన్ అవర్ కాదు కదండీ, క్వొశ్చన్ మీద మాట్లాడడం లేదు. Anything సబ్జెక్ట్ మీద మాట్లాడాలి అనుకున్నప్పుడు మాట్లాడే అవకాశం వుంది కదా. మళ్లీ 'deemed to have been

answered' అని క్వొశ్చన్ అవర్‌కి వెళతారు మీరు.  క్వొశ్చన్ అవర్ మీద, క్వొశ్చన్ మీద కాదు కదా ఇప్పుడు చర్చ.

శ్రీ చాడా వెంకట రెడ్డి :  మీరు చెప్పిన తరువాత, మీరు 'deemed to have been answered' అన్న తరువాతనే మేము లోపలకు వచ్చాము. వాస్తవికంగా సమస్య ఏమంటే  సియం గారు ఎప్పుడైనా స్టేట్‌మెంట్ ఇవ్వడానికి అవకాశం వుంది.  ఇవాళ రూల్స్‌లో ఏముంది అనేది కూడా రోశయ్య గారు చదివి వినిపించారు.  దాని మీద రామకృష్ణుడు గారి చెప్పినదంతా మేము ఇక్కడ విన్నాము.  వాటికి సంబంధించినది ఏదైతే వుందో .......

( అంతరాయం )

మేడం డిప్యూటీ స్పీకర్ :  రామకృష్ణుడు గారు ఇవ్వచ్చని చెప్పారు అన్నింటి మీదా. ఎనీ టైం ఓరల్ పర్మిషన్ గానీ, లేకపోతే రిటన్ పర్మిషన్ ఇవ్వచ్చని రామకృష్ణుడు గారు చెప్పారు.  మీరు సలహాలు చెబుతామని అన్నారు. నా సలహాలు తీసుకోండి అని అన్నారు. సలహాలు అడుగుతున్నాను చెప్పండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి : ఈ ఫ్లడ్స్ మీద, వీటన్నింటి మీద కూడా ఇప్పుడు చర్చ వుంది.  మేము మీకు సలహాలు ఇచ్చేంత పెద్ద అవసరం వుందని మేము భావించడం లేదని చెబుతూ దానిలో క్లారిటీ అడుగుతున్నాను. మా అభిప్రాయం చెబుతా వున్నాము.

మేడం డిప్యూటీ స్పీకర్ : మీరు సలహాలు ఇవ్వండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి :  మా అభిప్రాయం ఏమంటే ప్రధానంగా ఇప్పుడు ఇదొక సాంప్రదాయం అయిపోయేటటువంటి పరిస్థితి వుంది.  ఒక ఓరల్ స్టేట్‌మెంట్ పేరుతో మిమ్ములను ఛాంబర్‌లో కలిశాము, మేము చెప్పాము, అందువల్ల ఈ స్టేట్‌మెంట్ ఇవ్వడానికి అవకాశం వుందని వారు చెప్పారు. సరే, వారు అధికారంలో వున్నా కూడా ఇదొక సాంప్రదాయం అయ్యేటటువంటి అవకాశం వుంది.  అందువల్ల దాని గురించి మీరు వాస్తవికంగా ఆలోచించండి.  ఇప్పుడు ఫ్లడ్స్ మీద, ఎలక్ట్రిసిటీ మీద కంటిన్యూయస్ చర్చ వుంది.  దానికి సంబంధించి ఏ రకమైన పద్ధతిలో మాట్లాడితే, దానికి ఆన్సర్స్ ఇస్తే బాగుంటుంది.  అందువల్ల సాంప్రదాయాలు, రూల్స్ అన్నిటినీ మనం తిరగతోడదామంటే దానివల్ల సింప్టమ్స్ ప్రజలకు మంచిగా పోవని చెప్పి తమరిని మేము రిక్వెస్ట్ చేస్తున్నాము.

డా.కె. నగేష్ :  అధ్యక్షా, సభా సాంప్రదాయాలను సరిగా పాటించాలని కోరుకుంటున్నాము. ముఖ్యమంత్రి గారు గానీ, ముఖ్యమంత్రి గారి తరపున గానీ ఏదైనా వచ్చినప్పుడు మీరు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్‌కు  గానీ లేక పార్టీ రిప్రజెంటేటివ్స్‌కు గానీ తెలియజేసినట్లయితే ఈ కాంట్రావర్సీ వచ్చేది కాదు. తెలియక పోవడంతోనే ఇక్కడ గొడవ జరుగుతుంది.  ఎక్కడ సబ్జెక్ట్ డీవియేట్ అవుతుందో,  మా అవసరం ఇక్కడ వుంటుందనే భావనతోనే రావడం జరిగింది.  అది రెక్టిఫై చేసి వుంటే ఈ భావన రాదని భావిస్తున్నాను.  మేము ఎందుకు వచ్చామనే మాట వచ్చింది కాబట్టి చెబుతున్నాము. వాకౌట్ చేసిన తరువాత రావచ్చా, రాకూడదా? అని చెప్పడానికి మా దగ్గర రూల్స్, రెగ్యులేషన్స్ వున్నాయని చెబుతున్నారు. ఆ ఇన్‌ఫర్‌మేషన్ గ్యాప్ వల్లనే ఇంత

సభా సమయం వృథా అయినదని భావిస్తున్నాము. ఈ ప్రత్యారోపణలు, ప్రొవొకేషన్స్ వదిలేసి నిజంగా ప్రజల కోసం పని చేయవలసిన అవసరం వుందని, ఆ పద్ధతిలో సభను నడిపించమని కోరుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI : Madam Deputy Speaker, my learned Friend Sri Kirankumar Reddy is asking me the question as to why I have raised an objection when the Major Opposition Party had walked out from the House and again came back. Madam, I am not that learned. He is more learned than me. Books are there. In the books, nowhere it is stated that when a Member walks out, he cannot come inside. In the absence of which, we cannot question them. But it is the practice for years and years together that when a political party protests and walks out, it enters the House immediately after the issue on which it staged a walk out is over. Madam, two wrongs cannot make one right. If they are wrong, we are also wrong here. They came inside following the usual practice. When an issue is closed, you can't again start. Fine. With the brilliance of Mr. Rosaiah and other learned Members, they twisted it and said that it is a new policy statement.

Now, I would like to come on record and say that when a new policy statement is spelt out by the Leader of the House, the entire Opposition should also get a chance and it is also the usual practice. With their convenience, they are putting the Chair into a complicated situation. When we talk about a practice, we should not deviate from the same. When oral or written submission has been made to the Chair about a statement, it is the practice of the Speaker to call all political parties and inform that the Government wants to make a statement.

I would say that when the Government is right and has done so much in power sector, they should not really concentrate so much on allegations. The Hon'ble Minister was telling the real achievements of the Government where they have succeeded, how much they have succeeded and how many power plants have come.

جناب اکبرالدین اویسی: اسپیکر صاحب! آپ اپنے ضمیر سے سوال کرکے بولئے کہ یہ صحیح ہے یا نہیں۔

What has been followed here? If it is right, 'Fine. Go ahead." If it is wrong, please answer with your conscience. If it is not right, what we are doing. People are watching that. Everybody knows that using your intelligence or brilliance, quoting law, issued is closed. Again on the same issue of clarification, if it is given in the name of policy statement - 'fine'. We understand. Everybody understand. But all should be given an opportunity. One issue has been closed. Political Parties have walked out. They have lodged a protest and again the same issued has been opened up and when it is opened up, we should all be given a chance.

మ. 1.00

శ్రీ కె. రోశయ్య: మేడమ్, నేను మీ పర్మిషన్ తీసుకున్నాము. కశ్చన్ అవర్‌లో లేక ఏదైనా చర్చ జరుగుతున్నప్పుడు ......

శ్రీ కె. అచ్చన్నాయుడు: సభలో ఈ వాతావరణం రావడానికి కారణం ఎవరో చెప్పండి.

శ్రీ కె. రోశయ్య: నువ్వే! ఇంకెవరు? సభలో ఈ వాతావరణం రావడానికి కారణం ఎవరో నీకు తెలుసు. కూర్చో!

ఒకటమ్మా! వారు సాంప్రదాయం గురించి చెప్పారు. అది నూటికి నూరు పాళ్లూ కరెక్ట్. ఒక ఇష్యూ మీద ప్రొటెస్ట్ చేసి బయటకి వెళ్తే, ఆ ఇష్యూ క్లోజ్ అయిన తరువాత మళ్లీ లోపలకి రావడం సాంప్రదాయం. ఈ మధ్య సాంప్రాదాయాలకు విరుద్ధంగా బయటకెళ్లి లోపలకి వస్తున్నారు. అలాగే వచ్చారు. దానికి అభ్యంతరం తెలపడం లేదు. లోపలకి రానటువంటి వారికి, మిగతా వాళ్లు లోపలకి వస్తుంటే రావద్దని మేము అభ్యంతరం చెప్పడం లేదు. ఊరికే ఇన్సిడెన్స్ చెప్పారు అంతే. ముఖ్యమంత్రి గారు స్టేట్మెంట్ చేస్తే మా అందరికీ మాట్లాడడానికి ఛాన్స్ ఇవ్వాలని చెప్పారు. సేమ్ కౌల్ అండ్ షెక్ధర్, పేజ్ నెం. 208 లో as a rule ..... చదవండి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ పి. కేశవ్‌చే అంతరాయం)

కేశవ్ గారు! మనందరం ప్రజల నుండి ఎన్నుకోబడ్డాము. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి. ఒక మాట అని బయటకి వెళ్లిపోవడం కాదు. మామూలుగా సందర్భానుసారంగా మనం మాట్లాడుకోవడం కాదు. మీ వాదనను మీరు వినిపించారు, అయిపోయింది. నిబంధనావళిని అనసరించి నేను లేపోలకి వెళ్లి అమ్మా! ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్మెంట్ చేస్తారని డిప్యూటి స్పీకర్ గారికి చెప్పి వచ్చాను. రాష్ట్రం మొత్తం మీద విద్యుత్ కొరత ఉందని చర్చిస్తున్నాము. అలాగే ఎరువుల కొరత ఉందని చర్చిస్తున్నామా లేదా? అదే రకంగా, ముఖ్యమంత్రి గారు స్టేట్మెంట్ చేస్తారు మీ అనుమతి కావాలి అని అడిగితే సభ మరలా మీట్ అయిన తరువాత చెయ్యవచ్చని మీరు చెప్పారు. ఇప్పటికే ముఖ్యమంత్రి గారి స్టేట్మెంట్ అయిపోయేది. ఆ విషయం మీద వారికి సందేహాలుంటే మీ పర్మిషన్‌తో అడగొచ్చు. లేదంటే, మరొక అంశానికి వెళ్లే వాళ్లం. సభా సమయాన్ని వాద ప్రతివాదాలతో ముగించడం కరెక్ట్ కాదు. మా వాదన కరెక్ట్ అని మేము, మీ వాదన కరెక్ట్ అని మీరు వాదించుకుంటూనే సమయాన్ని వృధా చేసుకుంటున్నాము. సభా నాయకుడు చేసే స్టేట్మెంట్‌ని విని మీరు తగు సందర్భంలో స్పీకర్ గారి అనుమతి తీసుకొని దాని గురించి కూడా ప్రస్తావించొచ్చు. మీ ఆలోచనలు చెప్పవచ్చు. ఈ స్టేట్మెంట్ పై ప్రతి ఒక్కరినీ మాట్లాడించాలి అని అనడం సాంప్రదాయం కాదు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: మేడమ్, ఈరోజు టీ బ్రేక్ తరువాత నేను సభలోకి వచ్చాను. సభలోకి వచ్చిన తరువాత నాకు ఒక ధర్మ సందేహం కలిగింది. మా కమ్యూనిస్ట్ మిత్రులు, టి.ఆర్.ఎస్ మిత్రులు సభలోకి రాలేదు.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

ప్రతిపక్ష పార్టీ సభ్యులందరూ మిత్రుల కిందే లెక్క! జ్ఞాపకం పెట్టుకోండి.

మేడమ్! నేను వాకవుట్ చేసాను కదా, మళ్లీ ఏ విధంగా లోపలకి వచ్చాను, నేను సభలోకి వచ్చి తప్పు చేసానని ఫీల్ అవుతున్నాను. నేను ఏ రకంగా వచ్చాను అని నాకు ధర్మ సందేహం కలిగింది. అసలు సబ్జెక్ట్ పూర్తి కాలేదు, నువ్వు ఎందుకు వచ్చావు అని షబ్బీర్ అలీ గారు నాతో అన్నారు. All the questions are deemed to have been answered, all the papers are deemed to have been laid on the table of the House అని మీరు అన్న తరువాత, ముఖ్యమంత్రి గారు ఆ ఇష్యూ పైన మాట్లాడతున్నప్పుడు నేను ప్రశ్నించాను. కమ్యూనిస్ట్ మిత్రులు బయట ఉన్నారు. నేను కూడా బయటకు వెళ్లవలసి ఉంటుందేమో అని అనుకున్నాను. ఎందుకంటే, నేను సభా సాంప్రదాయాలను పాటించే వ్యక్తిని. కొంత మంది సభాసాప్రదాయాలు

పాటించరు. వాళ్లు వాకౌట్ చేసిన తరువాత కూడా లోపలకి వచ్చారు. సభాసాంప్రదాయాలను పాటించాలనే ఉద్దేశ్యంతో, నేను సభ నుండి వెళ్లిపోవాలని మిమ్మల్ని మైక్ అడిగాను. మీరు నాకు మైక్ ఇవ్వలేదు. ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత క్వశ్చన్స్ ఉండవు కాని క్లారిఫికేషన్స్ ఉంటాయి. ఒక్క ప్రశ్న మీద సభ ఈ విధంగా జరుగుతుందంటే దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. ప్రధానంగా రోశయ్య గారు తీసుకోవాలి. వారికి అవసరం వచ్చినప్పుడు సభ్యులను సస్పెండ్ చేసి బయటకి పంపిస్తారు, సభను సవ్యంగా జరిపించుకుంటారు. సభను సవ్యంగా నడిపించకపోవడంలో సభా వ్యవహారాల మంత్రి గారైన రోశయ్య గారు వైఫల్యం చెందారు కాబట్టే ఈ రోజు సభ ఈ విధంగా జరుగుతుంది. తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ ముందుకు వెళ్లడానికి సహకరించకపోతే వారిని బయటకి పంపించి, సభను ముందుకు నడిపించాలి. నిన్న చీఫ్ విప్ గారికి ఒక ఎస్.ఎం.ఎస్ వచ్చింది. ఇది సభనా లేక చేపల మార్కెట్టా అని ఎస్.ఎం.ఎస్ వచ్చిందంట. అది కరెక్టే! ఇది సభనా? ప్రజా సమస్యల గురించి చర్చిస్తున్నామా? అన్ని రాజకీయ పార్టీలు ఆత్మవిమర్శ చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ సభ గౌరవాన్ని కాపాడాలి.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

ఆగవయ్యా బాబు! నోరుమూసుకోండి. అయిన దానికి, కాని దానికి ఏమి మాట్లాడతారు? ముఖ్యమంత్రి గారికి, సభా వ్యవహారాల మంత్రి గారికి, ఫ్లోర్ లీడర్స్‌కి నా విజ్ఞప్తి ఏమిటంటే, ఈ సభా గౌరవాన్ని కాపాడే విధంగా మన వ్యవహారం ఉండాలి. పట్టుదలకు, రాజకీయాలకు వెళ్లి, దాడికి, ఎదురుదాడికి వెళ్లి, ఎలిగేషన్స్, కౌంటర్ ఎలిగేషన్స్‌తో ఈ సభా గౌరవాన్ని ఏ మాత్రం ఇనుమడింపచెయ్యడం లేదు. ఇది సిగ్గుపడవలసిన విషయం. బాధ పడవలసిన విషయం. ప్రజలు టీవీలు వచ్చిన తరువాత మన వ్యవహారం గురించి, ప్రవర్తన గురించి చూస్తున్నారు. ఎవరి గుండె మీద వాళ్లు చెయ్యి వేసుకోని ఒక సారి ఆలోచించండి. సభా గౌరవాన్ని కాపాడండి. కిరణ్‌కుమార్ రెడ్డి గారికి ఎస్.ఎం.ఎస్ వచ్చినట్లుగా ఈ సభ చేపల మార్కెట్ కాకూడదని తెలుపుతున్నాను.

## ప్రకటన

## శాసనసభ కమిటీ హాలు నెం.1లో హెల్త్ ఇన్సూరెన్స్‌పై ఎవేర్‌నెస్ క్యాంపు ఏర్పాటు చేయుట గురించి

MADAM DEPUTY SPEAKER: I am to announce to the House that an Awareness Workshop on Health Insurance scheme in the State will be organized by Arogyasri Health Care Trust at 3.00 PM today ie., on 5th September, 2008 in the Committee Hall No.1 of the New Assembly Buildings for the Members of the Legislature.

All the Members are requested to attend and participate in the programme.

# సభా కార్యక్రమము

## (ప్రశ్న నెం.71, రాష్ట్రంలో విద్యుత్ కొరత గురించి )

(కొనసాగింపు)

శ్రీ కె. రోశయ్య ః అమ్మా, కిషన్‌రెడ్డిగారు నామీద చాలా కోపంగా ఉన్నట్లుంది. ఎందుకంటే ఆయనను ఇంతవరకు హౌస్ నుండి సస్పెండ్ చేయలేదు కాబట్టి . బయట చాలా మంది నన్ను అడుగుతున్నారు, ఏమండీ మీరు కిషన్‌రెడ్డిగారి పట్ల చాలా పక్షపాతంగా వున్నారు, పది మంది వున్నటువంటి వారికి ఎంత టైము ఇస్తున్నారో ఒక్కడికే , రెండో వాడు కూడా లేదు, ఆ రెండో వాడు కూడా వెళ్లిపోయాడు, ఆ ఒక్కడికే అంత టైము ఇస్తున్నారు, ఇది సభా సాంప్రదాయమా అని. రామ, రామా, నేను కాదు సభను నడుపుతోంది, స్పీకర్‌గారు నడుపుతున్నారు. ప్రజాభిప్రాయాన్ని స్పీకర్‌గారికి విన్నవిస్తానని చెప్పాను. కనుక కిషన్‌రెడ్డిగారూ, లిమిటెడ్‌గా మీ టైము పరిధిలో మీరుంటే ఫర్వాలేదు, మీరొక్కరే మొత్తం శాసించే ప్రయత్నం కుదరదు. మన మిద్దరమూ కూడా చూడబోతున్నాం . మీకు డబుల్ డిజిట్ ఆంధ్రదేశంలో ఎప్పుడైనా వస్తుందా? రాదు, రాదు, రాదు. ఎందుకంత కోపం ? మిమ్ములను చాలా గౌరవంగా ఉంచితే, నన్ను కూడా సస్పెండ్ చేయలేదని నీకు బాధ ఎందుకు?

(బిజెపి సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి నుంచి అంతరాయం)

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి ః అధ్యక్షా, Policy of the Government is ...... ఎన్ని రకాలైన ఇబ్బందులున్నా, రాష్ట్రంలో రైతాంగానికి పూర్తిగా ఉచితంగా కరెంటు ఇవ్వాలన్నదే policy of the Government. దయచేసి గమనించండి . 1999 వ సంవత్సరంలో ఎన్నికలు జరిగినపుడు, ఆ ఎన్నికలలో మేము గెలవలేదనుకోండి, ఆరోజు కూడా మేము మా ఎన్నికల ప్రణాళికలో – కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఉచితంగా కరెంటు ఇస్తామనే మాట చెబితే, ఆరోజు అధికారంలో వున్న ముఖ్యమంత్రిగారు అన్నారు –ఉచిత విద్యుత్‌ను ఇస్తామని ప్రతిపక్షాలు చెబుతున్నాయి, కాంగ్రెస్ పార్టీ చెబుతోంది, ఉచిత విద్యుత్ అంటూ ఇస్తే, కరెంటు తీగల్లో కరెంటు ఉండదు, కేవలం బట్టలు ఆరేసుకోవడానికి మాత్రమే పనికి వస్తాయని . ఆరోజు రాష్ట్ర ప్రజలు మేము చెప్పిన మాటలు కాదని ఆయన చెప్పిన మాటలే నమ్మారు. 1999 వ సంవత్సరంలో మేము అధికారంలోకి వస్తే, ఉచితంగా కరెంటు ఇస్తామని మేమంటే – ఆయన అప్పుడు ముఖ్యమంత్రిగా వుండి, ఉచితంగా కరెంటు ఇస్తే కరెంటు తీగల్లో కరెంటు ఉండదు, బట్టలు ఆరేసుకోవడానికి మాత్రమే పనికి వస్తాయని ఆయనంటే, ముఖ్యమంత్రిగారు కదా, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు ఆయన, , ఆయనకు తెలిసినంత ఎకనామిక్స్ ప్రతిపక్షాలకు ఏమి తెలుసు? కాబట్టి ఆయన మాటలే నమ్ముదామనే ఉద్దేశ్యంతో ......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

ఆయన చెప్పిన మాటలు నమ్మారు రాష్ట్ర ప్రజలు, వారినే గెలిపించారు. 2004 వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో మేము మళ్లీ అదే వాగ్దానం చేశాం . 2004 లో ఎన్నికలు జరిగి మేము అధికారంలోకి వచ్చిన తర్వాత, వచ్చిన మొట్టమొదటి రోజునే ఈ రాష్ట్ర రైతాంగానికి ఉచితంగా కరెంటు ఇచ్చాం . మేము ఉచితంగా కరెంటు ఇచ్చిన తర్వాత , ఆరోజు ప్రతిపక్షపార్టీకి సంబంధించిన నాయకుడు అనుకున్నాడు – ఉచితంగా ఇస్తే ఎన్ని రోజులు ఇస్తారు, ఒక సంవత్సరం, ఆరు నెలలు, తర్వాత వీళ్లు అయిపోతారని అనుకున్నాడు. ఆరు నెలలు కాదు, సంవత్సరం కాదు, రెండు సంవత్సరాలు కంటిన్యూగా ఇస్తున్నా, తర్వాత

కూడా ఆయన అంటాడు, అసలు మేము(తెలుగుదేశం) సంస్కరణలు ప్రవేశపెట్టబట్టే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా కరెంటును ఇచ్చే ఏర్పాటు చేస్తోందనే మాట మాట్లాడుతున్నాడు. ఆయనగారు చేసిన పనులవల్లే, ఆయనగారు చేసిన సంస్కరణల వల్లే మేము ఉచితంగా కరెంటు ఇచ్చే పరిస్థితే వుంటే, ఆపని ఆయనే ఎందుకు చేయలేదని అడుగుతున్నాను. ఈరోజు కూడా అంటాడు ..

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఇది పద్ధతేనా? అధ్యక్షా, మీ పర్మిషన్‌తోనే నేను మాట్లాడుతున్నాను. బాగా అనుభవం వున్న ప్రతిపక్షం అది. చాలా రోజులు అధికారంలో కూడా వున్న వాళ్లు, ఈ విధంగా గొడవ సృష్టించి హౌస్‌ను డిజార్డర్‌లోకి నెట్టేయడం న్యాయమా ఇది?

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, I request you to kindly bring the House into order. హౌస్ ను ఆర్డర్‌లోకి తీసుకొచ్చిన తర్వాత పిలవండి, అప్పుడు మాట్లాడతాను.

శ్రీ వై. రామకృష్ణుడు ః అధ్యక్షా, ప్రొసీజర్ మాత్రం చాలా వింతగా నడుస్తోంది. చూడడానికి చాలా వింతగా కనిపిస్తోంది పరిస్థితి. ఓ.కె. మీరు రూలింగ్ ఇచ్చారు, ముఖ్యమంత్రిగారు స్టేటుమెంట చేస్తారని. ముందు మేమందరమూ ఆబ్జెక్షన్ తెలిపాం . అదే విధంగా లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గారు చాలా క్లారిఫికేషన్స్ ఇచ్చారు. కౌల్ అండ్ షక్థర్ బుక్‌లో 408 వ పేజీని చాలా క్లియర్‌గా చదివారు. పాలసీ స్టేటుమెంటు ఇవ్వొచ్చని చెప్పారు. పాలసీ స్టేటుమెంట్ అంటే అర్థం ఏమిటి? గవర్నమెంటు కొత్తగా ఏదైనా పాలసీని తీసుకొస్తుంటే, అది హౌస్‌కు ఇన్‌ఫార్మ్ చేయాలి. దాని మీద క్లారిఫికేషన్స్ అడిగే హక్కు మాకుంది. పాలసీ స్టేటుమెంటు అనే పేరుతో ప్రతిపక్ష పార్టీలను, ప్రతిపక్ష నాయకులను తిట్టాలనే స్టేటుమెంటు బహుశా ప్రజాస్వామ్య చరిత్రలో ఏనాడు జరగలేదు. ఇది ఫస్ట్ టైము, ఈ ముఖ్యమంత్రిగారు సృష్టించిన కొత్త సాంప్రదాయం . గవర్నమెంటు పాలసీ వుంటే చెప్పమనండి. మేము వింటాం, దాని మీద మేము క్లారిఫికేషన్స్ అడుగుతాం . అంతేగాని ప్రతిపక్షాలను తిట్టే పాలసీ స్టేటుమెంటు ఎక్కడా వుండదు. రోశయ్యగారు చెప్పాలి ఇదేమి పాలసీ స్టేటుమెంటో . ఆయన నాకంటే చాలా సీనియర్, ఆయన చదివి వినిపించారు. ఈ విధంగా పాలసీ స్టేటుమెంటు పేరుతో ప్రతిపక్షాలను తిట్టేది కౌల్ అండ్ షక్థర్ బుక్‌లో వుంది, లేకపోతే మన రూల్స్ బుక్‌లో వుందా? రోశయ్యగారు చెప్పాలి. ముఖ్యమంత్రిగారు ఇలా మాట్లాడుకుంటూ పోతుంటే మేము ఏమీ మాట్లాడకుండా కూర్చోవాల? అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పేది పాలసీ స్టేటుమెంటా కాదా అన్నది తమరు రూలింగ్ ఇవ్వండి. ప్రతిపక్షాలను తిట్టడమే పాలసీ స్టేటుమెంటని మీరు రూలింగ్ ఇవ్వండి.

మ.1.20

అధ్యక్షా, ప్రతిపక్షాలను తిట్టడమే పాలసీ స్టేట్‌మెంటు అని మీరు రూలింగ్ ఇవ్వండి. అదయినా చరిత్రలో ఉంటుంది. ఏదీ లేకుండా మీరు వినండి, ముఖ్యమంత్రి గారు తిడతారు, మీరు వినండని అంటే ఇది సందర్భం కాదు. ఇది సరియైనటువంటి పంధా కాదు. మన శాసన సభ భారతదేశ చరిత్రలోనే ఇది మొట్టమొదటిది. పాలసీ స్టేట్‌మెంటు అంటే తిట్టుడు స్టేట్‌మెంట్ అని అర్థమొచ్చేట్టుగా ఉంది. పాలసీ స్టేట్‌మెంట్ ఇదేనా? రోశయ్య గారిని ఆర్గ్యూ చేయమనండి, లేకపోతే ముఖ్యమంత్రి గారిని ఆర్గ్యూ చేయమనండి. చాలా చట్ట సభలు, చాలా శాసన సభలు చూశాను గానీ ఇటువంటి తిట్టుడు స్టేట్‌మెంట్లు

ఎక్కడా చూడలేదు. దీనికి ఛైర్ పర్మిషన్ ఇవ్వడమనేది ఎక్కడా చూడలేదు. అందుచేత తమరు రూలింగ్ ఇవ్వండి. పాలసీ స్టేట్‌మెంటు అంటే గవర్నమెంటు పాలసీ ఇవ్వాలి తప్ప, తిట్టుడు పురాణం అయినటువంటి పాలసీ స్టేట్‌మెంటు కాదని చెబుతున్నాను.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మీరు కూర్చోండి, సబ్జెక్టుకు సంబంధించే మాట్లాడతారు.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, నేను చెప్పిన తరువాత మీరు కన్‌క్లూజన్‌కి రండి. నేను చెప్పింది పాలసీ అవునా, కాదా అని మీరు కన్‌క్లూజన్‌కి రావచ్చు. రూల్ బుక్ ప్రకారం స్టేట్‌మెంటు కూడా ఇవ్వవచ్చు. కానీ నేను ఇవాళ పాలసీ స్టేట్‌మెంటు ఇస్తున్నాను. అధ్యక్షా, నేను ఇంతకు ముందు మనవి చేసినట్లు, the prophets of doom అంటారు. మేము ఉచితంగా కరెంటు ఇస్తే అసలు సిస్టమే ఉండదు, కరెంటు తీగల్లో కరెంటే ఉండదు అని రకరకాలుగా చెప్పినవాళ్లు, నిజానికి ఏ ఒక్కరూ ఊహించలేదు, ఏ ఒక్కరూ కూడా అనుకోలేదు. మేము ఈ నాలుగు సంవత్సరాలకు పైగా ఇంత చక్కగా కరెంటు ఇవ్వగలుగుతామని.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : వినండి, మీరు మాట్లాడేటప్పుడు వింటున్నారు కదా.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : నాలుగు సంవత్సరాలు చాలా విజయవంతంగా మేము ఉచితంగా కరెంటు ఇచ్చాం కాబట్టి ఆ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఇవాళ మరొక విధానపరమైన ప్రకటన చేస్తున్నాం. మరొక్క 5 సంవత్సరాలైనా కనీసం ఈ రాష్ట్రంలో ఉచితంగా కరెంటుని రైతాంగానికి ఇచ్చే ఏర్పాటు కొనసాగిస్తామనే విషయాన్ని సవినయంగా మనవి చేస్తున్నాను. అంతే కాదు , ఇంతకు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విచక్షణా రహితంగా, ఆలోచనా రహితంగా గ్యాస్ ధరలు ఏ విధంగా ఉంటాయి, గ్యాస్ అందుబాటులో ఉందా? లేదా? నాఫ్తా ధరలు ఏ విధంగా ఉంటాయి? నాఫ్తా అందుబాటులో ఉందా, లేదా అనే ఆలోచన లేకుండా అత్యంత విచక్షణా రహితంగా కేవలం వారి స్వార్థపూరిత ప్రయోజనాలను ఆశించి 2000 మెగావాట్లకు పైగా ప్రైవేట్ పవర్ ఉత్పత్తిదారులకు పవర్ జనరేషన్ కెపాసిటీస్ ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ జెన్‌కోను పూర్తిగా నిర్వీర్యం చేసిన పరిస్థితి నుంచి మళ్లీ ఈ రాష్ట్రంలో జెన్‌కోను పూర్తిగా బలోపేతం చేసి జెన్‌కో ద్వారా మరలా పవర్ ఉత్పత్తి చేసే కార్యక్రమం యుద్ధ ప్రాతిపదికగా తీసుకొని ఇప్పటికే గడచిన నాలుగు సంవత్సరాల్లో మేము అధికారంలోకి వచ్చిన తరువాత conceive చేసి, అధ్యక్షా మనవి చేస్తున్నాను, ఒక ప్రాజెక్టుని conceive చేసి ఎగ్జిక్యూట్ చేయడం అంత సులభంగా అయిపోదు. రాత్రికి రాత్రే అయిపోదు. సంవత్సరం, రెండు సంవత్సరాల్లో, లేదా మూడు సంవత్సరాల్లో అయిపోదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత conceive చేసి మొదలు పెట్టిన ప్రాజెక్టులలో ఇప్పటికే దాదాపు 2000 మెగావాట్ల పవర్ ఉత్పత్తి చేసే ఏర్పాట్లు చేయగా మరో 9000 మెగావాట్ల పవర్ ఉత్పత్తి చేసే దానికి పలు కార్యక్రమాలు చేశాము కాబట్టి ఇప్పటి నుంచి వచ్చే నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పెద్ద ఎత్తిపోతల కార్యక్రమాలు దేవాదుల కానివ్వండి, గుత్ప, అలీసాగర్‌లు కానివ్వండి, హంద్రీనీవాలు కానివ్వండి, ప్రాణహిత, చేవేళ్లలు కానివ్వండి, దుమ్ముగూడెం, టేల్‌పాన్‌లు కానివ్వండి .....

(పోతిరెడ్డిపాడు కానివ్వండి అని శ్రీ డి.నరేంద్రకుమార్ అన్నారు)

మీకు ఏది ఎత్తిపోతల పథకమో, ఏది గ్రావిటీ పథకమో తెలిసి ఉంటే కదా. ఇరిగేషన్ అంటే ఏమిటో అవగాహన మీకుందా? రన్నింగ్ కామెంటరీ చేశావు కాబట్టి నేను చెప్పాను, లేకపోతే నేను చెప్పిఉండేవాణ్ణి కాదు. ఇరిగేషన్ అంటే మీకు తెలుసా? వ్యవసాయం దండుగ అన్న మనుషులు మీరు, మీకు వ్యవసాయాన్ని గురించి ఏమి

తెలుసు? నువ్వు రైతువా అసలు. మీ చంద్రబాబు నాయుడు గారిని అడుగు, ఆయన ఎప్పుడన్నా రైతు పని చేశారా? ఏందయ్యా నువ్వు చెప్పేది ఊరికే. వ్యవసాయం దండుగ అనేవాళ్లు మీరు. నోటికొచ్చినట్లు రన్నింగ్ కామెంటరీ ఆపితే మంచిది కదా. We will hear very good policies of the Government.

(శ్రీ డి.నరేంద్రకుమార్‌చే సభకు అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : నరేంద్రకుమార్ గారూ, కూర్చోండి.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, ఈ ఎత్తిపోతల పథకాలకు అన్నిటికీ కూడా 3000 మెగావాట్లకు పైగా కరెంటు అవసరం అవుతుంది. ఈ 3000 మెగావాట్ల కరెంటు కాక రెగ్యులర్‌గా AP Irrigation Development Corporation కి సంబంధించిన పథకాలకు కూడా కరెంటు అవసరం అవుతుంది. దీనికి అవసరమైన దాదాపు 3500 మెగావాట్లు కూడా ఎప్పుడెప్పుడు ఏయే ఇరిగేషన్ పథకం పూర్తవుతుందో ఆ ఇరిగేషన్ పథకం పూర్తయ్యే నాటికి ఏ మాత్రం తక్కువ లేకుండా కూడా AP ZENCO ఉత్పత్తి చేసే ఏర్పాటు చేస్తున్నాం. ఈ ఎత్తిపోతల పథకాలకు అన్నిటికీ అవసరమయ్యే కరెంటు పూర్తిగా ఉచితంగా ఇచ్చే ఏర్పాటు ప్రభుత్వం చేస్తుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. 3500 మెగావాట్లు ఎప్పుడు ఏ ఎత్తిపోతల పథకానికి అవసరమో ఆ అవసరానికి సరిపడా ఉత్పత్తి చేయడమే కాకుండా ఆ ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన పూర్తి స్థాయి కరెంటు కూడా పూర్తిగా ఉచితంగానే ఇచ్చే ఏర్పాటు ప్రభుత్వం చేస్తుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇవన్నీ చేయడం కోసమై ఏ మేరకు అవసరముందో ఆ మేరకు జెన్‌కో 9000 మెగావాట్లకు పైగా కరెంటు ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని పొందే ప్రయత్నం చేస్తోంది. దీనికి సంబంధించిన ప్రాజెక్టులు అన్నీ కూడా శరవేగంగా సాగుతున్నాయి. ఈ మధ్య ఒకటిన్నర నెల క్రితం యుపిఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారు క్రిష్ణపట్నంలో జెన్‌కోకు సంబంధించిన 1600 మెగావాట్ల పవర్ ప్రాజెక్టుకు పూనాది రాయి వేయడం జరిగింది. అక్కడే ప్రైవేట్ రంగంలో అనిల్ అంబానీకి సంబంధించిన రిలయన్స్ పవర్‌కి సంబంధించిన అల్ట్రా మెగా పవర్ ప్రాజెక్ట్ వస్తుంది. వారి 4000 మెగావాట్లలో కూడా 1600 మెగావాట్లు మనకొస్తుంది. అది కాక వాళ్లు మరలా expansion కూడా అడుగుతున్నారు. ఆ విస్తరణలో కూడా మన అవసరానికి సరిపడా పూర్తి స్థాయి కరెంటు వీలున్నంత తక్కువ ధరకే ఇచ్చే ఏర్పాటు చేస్తామని వారంటున్నారు.

మ. 1.30

రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి రాష్ట్ర ప్రజలకు ఏ ఒక్క చోట కూడా ఏ విధమైన ఇబ్బంది పడకుండా విద్యుత్తును ఉత్పత్తి చేసే కార్యక్రమం జరుగుతోంది. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా సాధ్యాసాధ్యాలు చూసుకోకుండా గ్యాస్‌కు సంబంధించి గెయిల్ తో ఒప్పందాన్ని చేసుకున్నారు. అది పూర్తిగా వన్‌సైడెడ్‌గా ఉన్నది. గెయిల్ గానీ, ఓఎన్‌జీసీ గానీ ఒక్క యూనిట్ గ్యాస్ సరఫరా చెయ్యలేకపోయినా కూడా ఫిక్స్‌డ్ కాస్ట్ ప్రకారం వాళ్లకు డబ్బులు చెల్లించే ఏర్పాటు చేసుకున్నారు. వాటి ప్రకారం రు.1200కోట్లు వాళ్లు పనిచెయ్యకపోయినా ఉచితంగా ఇవ్వవలసి వచ్చేది. కానీ, ఏదో విధంగా వాళ్లను ఒప్పించి గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ను ఏర్పాటు చేసి, ఆ సంస్థవాళ్లను ఒప్పించి అగ్రిమెంటు మార్పించడం జరిగింది. అదే చంద్రబాబునాయుడుగారే గనక ముఖ్యమంత్రిగా ఈ మూడు సంవత్సరాలలో ఉండినట్లైతే మూడు వందల కోట్ల రూపాయల అప్పుల ఊబిలోకి ఈ రాష్ట్రాన్ని నెట్టడం జరిగేది. అలా కాకుండా చేసిన ఘనత మా ప్రభుత్వానిదేనని నేను మనవి చేస్తున్నాను.

(అధికార పక్షం వైపు నుండి హర్షధ్వానాలు )

ప్రస్తుతం మనకున్న పరిస్థితులలో రిలయన్స్ గ్యాస్ డిసెంబర్ మాసానికల్లా వస్తుందని కంపెనీ వారు చెప్పడం జరిగింది. కేంద్రప్రభుత్వం కూడా ఆ మేరకు గ్యాస్ సరఫరా అవుతుందని చెబుతున్నారు. ఒక వేళ అదిగనక మనకు అందితే ఇవాళ మనకు లేని రెండువేల మెగావాట్ల పవర్ మనకు చేతికి వస్తుంది. ఈ రోజు ఉన్న షార్టేజిని మనం అధిగమించగలము. ఇది ఇండస్ట్రియల్ అవసరాలకు, గృహావసరాలకు, హైదరాబాద్ నగరానికి ప్రతి దానికి కావలసినంత దొరుకుతుంది. దీనిని మూడు మాసాలలో, 6 మాసాలలో లేదా సంవత్సరం లో చెయ్యగలమని చెప్పలేముగానీ ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఈ రాష్ట్రంలో రైతుకు అందిస్తున్న 7 గంటల కరెంటును 9 గంటలకు పెంచే పాలసీ విషయాన్ని సభ ద్వారా మనవి చేస్తున్నాను.

(అధికార పక్షం నుండి హర్షధ్వానాలు )

అధ్యక్షా, మేము అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం 23 లక్షల పంపుసెట్లకు ఉచితంగా కరెంటు ఇవ్వవలసిన అవసరం వచ్చింది. నేడు, 27 లక్షలపంపుసెట్లకు ఉచితంగా కరెంటు ఇస్తున్నాము. గడచిన నాలుగు సంవత్సరాల మా పాలనలో ఎంత కష్టమైనా భరించి ఒక్క ఎకరం పొలం కూడా ఎండిపోకుండా చూడవలసిన బాధ్యత మా ప్రభుత్వానిది అనుకుని కష్టపడి పనిచేశాము, ఆ కార్యక్రమాన్ని సాధించాము. ఆ ఘనత మాదేనని సవినయంగా మనవి చేస్తున్నాము. ఎంత ఖర్చు పెట్టైనా సరే ఆసేతు హిమాచలపర్యంతం ఎక్కడ దొరికితే అక్కడనుండి విద్యుత్తును కొన్నాము. ఈ సంవత్సరం కూడా మొన్న ఈ మధ్య కాలంలో విద్యుత్తు కొరత సంభవించినప్పుడు సగటున రు.7.50లకు కరెంటు కొనాల్సి వస్తే అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రు. 1800కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఇందుకోసం మొత్తం సంవత్సరంలో రు.3,800కోట్లు సబ్సిడీ ఇవ్వవలసి వస్తోంది. అయినా కూడా మేము భయపడడంలేదు. రైతాంగానికి సంబంధించిన ప్రతి ప్రయోజనము కాపాడాలనేదే మా తాపత్రయము. ఎంత కష్టమైనా రైతుకు సంబంధించిన ప్రతి విషయంలోనూ మా ప్రభుత్వం పనిచేస్తుందని, మనవిచేస్తున్నాను. అలాగే, ఒక్క రైతు విషయమే కాదు, పరిశ్రమల విషయంలోనూ, గృహావసరాలకు మరియు కమర్షియల్ అవసరాలకు సరిపడా విద్యుత్తును దాదాపు రెండు కోట్లకు పైగా ఉన్న కరెంటు కనెక్షన్లకు సంబంధించి వచ్చే అయిదు సంవత్సరాలలో కరెంటు చార్జీలు పెంచము అనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

(అధికార పక్షం నుండి హర్షధ్వానాలు )

నిజానికి మేము అధికారంలోకి వచ్చిన తరువాత మేము ఇండస్ట్రియల్ కరెంట్ చార్జెస్‌ను దాదాపు 13 శాతానికి తగ్గించాము. ఈ మధ్యనే పక్క రాష్ట్రాలనుండి విద్యుత్‌కు సంబంధించి కొన్ని పర్టిక్యులర్స్‌ను తెప్పించడం జరిగింది. I don't have the particulars right now. మహారాష్ట్రలో గానివ్వండి, కర్నాటకలో గాని, పశ్చిమ బెంగాల్, హర్యానా, కేరళ, తమిళనాడు, మధ్యప్రదేశ్ వంటి అన్ని పెద్ద రాష్ట్రాలలో గత అయిదు సంవత్సరాలలో కనీసం కరెంటు ఛార్జీలు పెరిగాయి. కానీ, అధ్యక్షా, గడచిన నాలుగున్నర సంవత్సరాలకాలంలో ఒక్క పైసా కూడా కరెంటు ఛార్జీని పెంచలేదు. గృహ అవసరాలకు సంబంధించి నెలకు మినిమమ్ 15 యూనిట్లు వాడితే రు.40 వచ్చేది. మా ఎన్నికల మానిఫెస్టోలో ఒక్క బల్బు వాడే వాళ్లకు కరెంటును ఉచితంగా ఇస్తామని చెప్పడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకుని ఒక్క బల్బు వాడుకుంటే నెలకు పది రూపాయలు ఖర్చు వస్తుంది. ఆ పదిరూపాయల కరెంటును ఉచితంగా ఇవ్వాలనే ఉద్దేశ్యంతో అంతకు ముందు మినిమమ్

బిల్లు రు. 40 రూపాయలను రు.30 లు చేశాము. రాష్ట్రంలో 14 లక్షల కనెక్షన్లకు ఈ విధంగా ఉపయోగపడడం జరిగింది.

మ.1.40

ఇవాళ మనవిచేస్తున్నాను, అంతకుముందు ఎస్.సి., ఎస్.టి. కాలనీలకు సంబంధించి కరెంటు బకాయిలు వుంటే అవి అన్ని కూడా రద్దు చేయడం జరిగింది. ఏ ఒక్క విషయంలో కరెంటుకు సంబంధించి ప్రతి విషయంలోను ప్రతిమేలు చేయించే విషయంలో ఏ మాత్రం వెనుకాడమని, అల్టిమేట్‌గా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రియమైన లక్ష్యం , అత్యంత ముఖ్యమైన లక్ష్యం, ఈ రాష్ట్రంలో సామాన్య ప్రజలకు పూర్తిగా ఉపయోగపడాలి. మీకు తెలుసు అధ్యక్షా, కరెంటు గురించి ఎంత కష్టపడ్డామో, కరెంటును గురించి అధికమైన ధరలు కట్టలేమని ఆ రోజున రాష్ట్రంలో మొత్తం కాంగ్రేస్ పార్టీకి సంబంధించి అందరం శాసన సభ్యులం, మాతోబాటు కమ్యునిష్టు పార్టీకి సంబంధించిన శాసనసభ్యులు కూడా, మేము అందరం కూడా 11 రోజులు నిరాహారదీక్ష చేశాము. ఆ 11వ రోజున ఆ రోజు వున్న ముఖ్యమంత్రిగారిని నేరుగా కరెంటు ధరలు తగ్గించండని చెప్పి అడగడం కోసమై కమ్యునిష్టు పార్టీ, కాంగ్రేస్ పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు కరెంటు ధరలు పెరిగితే భరించలేని ప్రజలు సెక్రటేరియట్ దగ్గర లేకపోతే అసెంబ్లీ దగ్గరకు వచ్చి ముఖ్యమంత్రిగారిని అడగాలని ప్రయత్నం చేస్తే ఆ రోజున వున్న ప్రభుత్వం పిట్టల్ని కాల్చినట్లు కాల్చిన విషయాన్ని మేము ఎవరము మర్చిపోలేము. కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకొని మా ఆలోచన ప్రతిది కూడా.................

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఏమి రోల్ బ్యాక్, ఎవరు అన్నారు? మా ఎన్నికల ప్రణాళికలో వుందని అన్నారా,కూర్చోండి చెబుతా, జనార్దనరెడ్డిగారు దయచేసి మీరు చెక్ చేసుకోండి, మా ఎన్నికల ప్రణాళికలో ఏమి రాశామో, ఏ ఒక్క చోట అయినా కూడా మా ఎన్నికల ప్రణాళిక అనేది , ఒకటి దయచేసి గమనించాలి. ఎక్కడైనా కూడా ఎన్నికల కంటే ముందు ప్రతి రాజకీయ పార్టీ కూడా ఒక ఎన్నికలు ప్రణాళిక ప్రజల ముందు ఉంచుతుంది, దానిని మ్యానిఫెస్టో అని ఇంగ్లీషులోఅంటారు. ఆ ఎన్నికల మ్యానిఫెస్టో ఎంత పవిత్రమైనది అంటే ఒక మతాన్ని ఆచరించే వాళ్లకు ఆ మతపరమైన గ్రంథం ఎంత పవిత్రమైనదో అంత పవిత్రమైనది ఎన్నికల ప్రణాళిక కూడా. గీతా, ఖురాన్, బైబుల్ ఎంత పవిత్రమో కాంగ్రేస్ పార్టీకి అంత పవిత్రమైనది ఎన్నికల ప్రణాళిక అనుకుంటాము. మీకు కాకపోతే మేము చెప్పలేము. మాటలు చెప్పి మోసగించే తత్వం మరొక పార్టీకి వుంటే దాని గురించి మేము మాట్లాడడం లేదు. కాని మా పార్టీ ఎన్నికలకంటే ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానం అత్యంత పవిత్రం . నిజానికి మా పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీగారు అంటారు, ఎప్పుడైన కూడా ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని ఎంత వ్యయప్రయాసలకైన ఓర్చి ఆచరించాలని లేకపోతే మన క్రెడిబిలిటీ ప్రజల్లో వుండదని అని క్రెడిబిలిటీ గురించి ప్రత్యేకంగా ప్రయత్నం చేసే పార్టీ మాది. మాట చెబితే మాట మీద నిలబడాలని అనుకొనే పార్టీ మాది. మరొక్కరికి మరో విధమైన ఆలోచన వుంటే దానికి మేము చేయగల్గింది ఏమి లేదు. గడచిన 4 సంవత్సరాల 4 మాసాలు మా పరిపాలన చూసిన తరువాత నిజంగానే ఇది విశ్వసనీయతకు మారు పేరు కాంగ్రేస్ పార్టీ అని మమ్ములను గురించి అనుకుంటున్నారు. అంతకుముందు 8 సంవత్సరాల 8 మాసాల 13 రోజులు మీ పరిపాలన చూసిన తరువాత ఏదైనా మాట చెబితే ఆ మాట కేవలం అవసరానికి మాట చెబుతారు తప్ప ఆచరణలో వాళ్లకు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని మిమ్ములను గురించి అనుకుంటున్నారు.

ఉచిత విద్యుత్‌పై మీ పార్టీ నాయకుడు మనసులో మాట అనే పుస్తకంలో రాసిన విషయాల్లో కొంత నేను చదవాలి అధ్యక్షా, ఉచిత విద్యుత్‌పై ఆయన అన్నాడు '' మనసులోమాట పేజి 31, 120, 189 '' గత ఎన్నికల్లో నా ప్రత్యర్థులు ఉచిత విద్యుత్ ఇస్తామని వాగ్దానం చేసినప్పుడు అంటే 1999 సంవత్సరంలో మేము వాగ్దానం చేసినాము. ఉచిత విద్యుత్ కావాలో నిరంతర విద్యుత్ కావాలో ఎంచుకోమని ఓటర్లకు చెప్పాను. ఎన్నికలు రాజకీయాల్లో భాగంగా ఉచిత సరఫరా కాలం దాటిపోయింది. దేశ ఆర్థిక స్థితి కొన్ని దశాబ్దాలపాటు ఇటువంటి రాజకీయాలు చూశాము. ప్రభుత్వ లోటును తగ్గించడానికి ఆదాయాన్ని పెంచుకోవాలంటే కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం తప్పదు. ఓటర్లు మొత్తంగా తిరస్కరించకుండా అంగీకరించే టట్లు చేయడమే రాజకీయ కల. ఉచిత సేవల కాలం పోయింది. ప్రజల నుంచి డబ్బులు సేకరించాలి . ఉచిత విద్యుత్ ఎన్నికల్లో లాభాలు తేవడంలేదు. పైగా నష్టదాయకం అవుతుంధని ఆయన గారు మనస్సులో మాట పుస్తకంలో, ఈ ఉచిత విద్యుత్ గురించి చెప్పారు. ఇది ఆ మాట మనస్సులో మాట అని చెప్పి చెప్పుకున్నవాడు, నిన్న రోడ్ల మీదకు వెళ్లి మీ కోసం అని ఏమి చెప్పాడు? 7 గంటలు కాదు 9 గంటలు కాదు 12 గంటలు ఇచ్చివేస్తా అది కూడా రాత్రి పూట కాదు పగలు పూట 12 గంటలు ఇచ్చివేస్తాడట.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అందుకే ఉచితంగా కరెంటు పగటి పూట 12 గంటలు ఇస్తానంటున్నాడు. 2 రూపాయలకు కిలో బియ్యాన్ని రూ.5.25 చేసి ఆ రోజు డబ్బులు దండుకున్నవాడు ఇప్పుడు మళ్లీ ఎన్నికల్లో ఓట్ల కోసమని చెప్పి రూ.5.25 కూడా అవసరం లేదు కాంగ్రెస్ పార్టీ ఇస్తున్నట్టు 2 రూపాయలకు కిలో బియ్యం కూడా అవసరం లేదు ఫ్రీగా ఇచ్చివేస్తాను అంటాడు. అందుకే అండీ ప్రజలు మిమ్ములను నమ్మడంలేదు. మిమ్ములను చూసి అనుకుంటున్నారు. చంద్రబాబునాయుడుగారికి అధికారంలోకి రావడం కోసమని ఎటువంటి సత్యదూరమైన మాటలైనా మాట్లాడడానికి ఏ మాత్రం సందేహించడు ఇతను, ఏమాత్రం వెనుకాడడు అని అనుకుంటున్నారు ఇవాళ. అధికారం కోసమై ఎటువంటి గడ్డికరవడానికి కూడా ఇబ్బంది పడడు. అధికారం రావాలని ఒక్కటే తప్ప మరొక ఆలోచన లేదు ఈ పెద్ద మనిషికి అని చెప్పి అనుకుంటున్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఇవాళ రాష్ట్రంలో ఎంత వ్యయప్రయాసలకైనా ఓర్చి రాష్ట్ర ప్రజలకు అందరి కన్జ్యూమర్లకు, రైతాంగానికి, ప్రతిఒక్కరికి కావలసిన విధంగా ప్రతి మేలు చేయించే విషయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం వెనుకాడదు. దీని గురించి ఎంత వ్యయప్రయాసకైన ఇబ్బంది లేకుండా ప్రతి దానిని భరించే దానికి సిద్ధంగా వుందని విషయాన్ని మటుకు మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM DEPUTY SPEAKER: Now, the House is adjourned to meet again at 8.30 A.M. tomorrow, i.e., on 6th September, 2008.

(The House then adjourned at 1.47 P.M. to meet again at 8.30 AM on 6-09-08)